1
నవతెలంగాణ
నమ్మిక తెలుగు దినపత్రిక
వరంగల్
శుక్రవారం | ఫిబ్రవరి 02, 2024 | www.navatelangana.com

మేడారం భక్తులకు అటవీ శాఖ రుసుము మినహాయింపు
మంత్రి కొండా సురేఖ



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మేడారం జాతరకు వచ్చే భక్తులకు ఏటూర్‌నాగారం అభయారణ్యం అటవీ శాఖ రుసుము నుండి మినహాయింపు ఇస్తున్నట్లు రాష్ట్ర అటవీ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలో మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర జరుగనుండడంతో జాతకు వచ్చే భక్తుల నుండి అటవీ శాఖ పర్యావరణ రుసుము వసూలు చేస్తుండడం పట్ల మంత్రి కొండా సురేఖ వెంటనే స్పందించారు. తక్షణం ఈ నిర్ణయం అమలులోకి వస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఫిబ్రవరి 2వ తేదీ నుండి 29 వ తేదీ వరకు పర్యావరణ రుసుము వసూలు నిలిపివేస్తున్నట్లు ఉత్తర్వు ల్లో స్పష్టంగా తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు ఛీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశా రు. వివిధవర్గాల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు జాతర ముగిసే వరకు ఈ ఫీజు వసూలు నిలిపివేస్తు న్నట్లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులు అటవీ ప్రాంతాన్ని వీలైనంత మేరకు పరిశుభ్రంగా వుంచాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు.

గ్రామీణాభివృద్ధిలో సర్పంచ్‌ల సేవలు విలువైనవి



నవతెలంగాణ -సర్పంపేట

గ్రామీణాభివద్ధిలో సర్పంచ్‌ల సేవలు ఎంతో విలువైనవని ఎంపీపీ మోతె కలమ్మ అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్పంచ్ ల వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. మండలంలోని 27 గ్రామాల సర్పంచులను శాలువా తో సత్కరించారు.ఈ సందర్భంగా ఎంపీపీ కలమ్మ, జెడ్పీటీసీ జయమ్మ, ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ ఐదేండ్ల పదవీకాలంలో సర్పంచ్ లు అందించిన సేవలు అభినందనీయమన్నారు. పదవీకాలం లో అధికారులు సహకారం అందించినందుకు సర్పంచ్ లు కతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో సునిల్ కుమార్, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు కొడారి రవి, గురిజాల సర్పంచ్ గొడిశాల సదానందం, రాజుపేట సర్పంచ్ భానోతు దుస్రు నాయక్, లక్నెపల్లి సర్పంచ్ గొడిశాల రాంబాబు, ముత్తోజిపేట సర్పంచ్ గోలి శ్రీనివాస్ రెడ్డి, ఇటుకాలపెల్లి సర్పంచ్ మండల రవీందర్, మాధన్నపేట సర్పంచ్ మొలుగూరి చంద్రమౌళి , ఎంపీటీసీ లు పాల్గొన్నారు.



దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి
● ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకుల డిమాండ్

నవతెలంగాణ-వరంగల్

ఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో మహా నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ అన్సూర్‌రసిద్‌కి సమ్మె నోటీసు అందజేశారు. కార్మికుల సమస్యలపై ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకులు ఐఎన్ టీ యూ సీ వరంగల్ జిల్లా అధ్యక్షులు పుల్ల రమేష్, ఐ ఫ్ టీ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి దయాకర్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కర రామస్వామి, సిగారపు బాబు సమ్మె నోటీస్ అందజే శారు.కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నప్పటి నుంచి కార్మి క వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను తొలగించి నాలుగు కార్మిక లేబర్ కోడ్స్ కార్పొరేటుశక్తులకు యాజమాన్లకు అనుకూలంగా గా తెచ్చిందన్నారు. 8 గంటల పని దినం మార్చి 12 గంటల పని దినాన్ని ఖరారు చేయాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని కొన్ని ఏండ్ల దీర్ఘ కాలిక పోరాటాలు చేసిన కార్మిక సంఘాలను తుడిచి పెట్టాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి లేబర్ కోడ్లను సాధించాలని దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలి వరంగల్ మున్సిపల్ పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఫిబ్రవరి 16 జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలన్నారు.మహానగర పాలక సంస్థలో పనిచే యుచున్నటువంటి ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, లేదా కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలని ఈఎస్ఐ,పీఎఫ్ సకాలంలో చెల్లించక పోయే సరికి ఈఎస్ఐ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ జరగడం లేదన్నారు. గత ఆగస్టు నెల నుండి ఈ నెల వరకు ఈఎస్ఐ లో అమౌంట్ కట్టడంలేదని ఆ మొత్తాన్ని వెంటనే చెల్లించాలన్నారు. విధిగా కార్మికులకు ప్రతినెల మెడికల్ క్యాంపులు నిర్వహించడం లేదు ఈఎస్ఐ తో కార్మికులకు ఎంత లాభం ఉందని కార్మికులకు అవగాహన సదస్సులు పెట్టాలన్నారు. వారిని అవుట్సోర్సింగ్ కార్మికులుగా గుర్తింపు ఇవ్వాలని, పారి శుద్ధ కార్మికులతో స్వేచ్ఛ ఆటో, ట్రాక్టర్లు, దంపర్ బెన్స్, తదితర వాహనాలు నడుపుతున్నటువంటి కార్మికులను డ్రైవర్లుగా గుర్తించాలి. డ్రైవర్ జీతాలు ఇవ్వాలి. మహానగర పాలక సంస్థలో రిప్లేస్మెంట్ కమిటీని రద్దు పరచాలి. ఎందుకంటే చనిపోయిన వారికి, ఏజ్ బార్ అయి నటువంటి కార్మికుల పిల్లలు కు ఉద్యోగం వచ్చే సరికి 8 నెలల నుంచి 12 నెలలు పడుతుంది కనుక అవి జెన్యూన్ అయ్యేటువంటి ఉద్యోగాలు గనుక వారు చేసు కుంటే బతికేటోళ్ల ఇన్ని నెలలు పడితే బ్రతకడం కష్టం కావున అధికారులు పునరాలోచన చేసి ఆ యొక్క కమిటి ని రద్దు పరచాలి.కార్మికుల కు ప్రమాద బీమా ఇన్సూరెన్స్ సౌక ర్యము తదితర సౌకర్యాలు కార్మికులకు వర్తింప చేయాలి. చనిపో యిన కార్మికులకు మట్టి ఖర్చుల కింద రూ. 20 వేలు వెంటనే చెల్లిం చాలి. కేంద్ర ప్రభుత్వ విధానా లకు వ్యతి రేకంగా ఫిబ్రవరి 16 జరుగు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కార్మికులం దరూ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని ఆల్ ట్రేడ్ యూని యన్ కోరుచున్నారు. ఈ కార్యక మంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్, ఉద్యోగుల సంఘం అధ్య క్షులు పాశం రవి, ఏకు సుధాకర్, కుమ్మరి గౌతం, సత్య నారాయణ పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవు : డీఆర్‌డీవో

నవతెలంగాణ-నల్లబెల్లి



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 15వ విడత సామాజిక తనిఖీలో అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తప్పవని డిఆర్డిఏ సంపత్ రావు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 2022-23లో జరిగిన పనులపై 15వ సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం గురువారం ఎంపీపీ ఓడుగుల సునీత ప్రవీణ్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రామీణ అభివద్ధి అధికారి ఎం సంపత్రావు పాల్గొని గ్రామాలలో జరిగిన పనులు వాటి రికార్డులను తనిఖీ బందాల ద్వారా అడిగి తెలుసుకుని సూచనలు చేశారు. అవినీతికి పాల్పడిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత విద్యార్థుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, అంబేద్కర్ విద్యార్థి సమైక్య జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ 2007 నుండి 2008 సంవత్సరం లో జరిగిన ప్రజా వేదికలో 90 లక్షల రూపాయల అవినీతి జరిగిందని అప్పటి ప్రాజెక్టు డైరెక్టర్ డి.ఎస్ జగన్ ప్రకటించడంతో అప్పటి ఎన్నో లో పనిచేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్లను ఉద్యోగాల నుండి తొలగించడం జరిగిందన్నారు.90 లక్షల రూపాయలు రికవరీ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కు డిఆర్డిఏ సంపత్‌రావు ద్వారా వినతిపత్రం అందజేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమగ్ర విచారణ చేపడతామని డీఆర్‌డీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ అభివద్ధి అధికారి వాసుమతి, ఉపాధి హామీ స్టేట్ రీసెర్చ్ పర్సన్ వేణు, జిల్లా విజిలెన్స్ అధికారి పద్మనాభ రెడ్డి, జూని యర్ జిల్లా విజిలెన్స్ అధికారి మాధవి, ఉపాధి హామీ జిల్లా క్వాలిటీ కంట్రోల్ అధికారి రమణ, ఎంపీడీవో విజయ్ కుమార్, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, ఉపాధి హామీ ఏపీ వెంకటరమణ, వివిధ గ్రామాల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంటు పాల్గొన్నారు.

గీసుగొండలో జిల్లాస్థాయి ఖోఖో పోటీలు

నవతెలంగాణ-గీసుగొండ



మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా స్థాయి ఖోఖో శిక్షణ నిర్వహణ, క్రీడాకారులకు జెర్సీలు, మౌలిక వసతుల కోసం కాంగ్రెస్ జిల్లా నాయకులు అల్లం బాలకిషోర్‌రెడ్డి రూ.45 వేల పితఃటి కోట రాంబాబుకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు అల్లం మర్రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మల పల్లి శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు ప్రసాద్, రాయప్ప రెడ్డి,మాదాసి రాంబాబు, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల బడ్జెట్ జిల్లా వాసుల్లో నిరాశ..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో కొత్త ప్రకటనలు, కొత్త పథకాలు లేకుండానే ప్రవేశపెట్టారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు ప్రత్యేకించి ఆశించిన హామీలపై ఎలాంటి ప్రకటన ఈ బడ్జెట్‌లో లేకపోవడం గమనార్హం. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, పిఎంమిత్రలో కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్‌కు నిధులు, గిరిజన విశ్వవిద్యాలయానికి నిధులు, మేడారం సమ్మక్క, సాలరమ్మ జాతరను జాతీయ పండుగగా ప్రకటన, కొత్త రైల్వే లైన్‌ల ఊసే లేదు. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లావాసులు తీవ్ర నిరాశ, నిస్పృహల్లోనే వున్నారు. ఆదాయపన్ను శ్లాబుల్లోనూ ఎలాంటి మార్పులు చేయలేదు. పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బడ్జెట్‌ను ప్రవేశపెట్టినట్టు వుందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించిన కీలక అంశాలు ఏమి లేకపోవడంతో జిల్లావాసులు తీవ్ర నిరాశలో వున్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జిల్లాకు చెందిన పలు కీలకమైన వాటిపై ప్రకటన చేస్తారేమోనన్న ఆశలు జిల్లావాసుల్లో వుంది. బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన అనంతరం జిల్లా వాసులు బడ్జెట్‌పై పెదవి విరిచారు. మేడారం జాతరను జాతీయ పండుగగా ప్రకటించాలన్న డిమాండ్ చాలా ఏళ్లుగా వుంది. ఈ విషయం బడ్జెట్‌లో ఎక్కడా ప్రస్తావించలేదు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే డివిజన్‌ల నినాదం కొన్ని దశాబ్దాలుగా వుంది. ఎట్టకేలకు అనేక పోరాటాల నేపథ్యంలో గత ఏడాది కాజీపేటలో వ్యాగన్ తయారీ కేంద్రం పనులు ప్రారంభమయ్యాయి. కొత్త రైల్వే లైన్‌ల ప్రస్తావన సైతం ఎక్కడా లేవు.

విభజన హామీల ఊసే లేదు..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజనలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాల్సి వుండగా, రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి బదులు కాజీపేటలో వ్యాగన్ తయారీ పరిశ్రమ పనులు ప్రారంభించారు. ములుగులో చాలా ఏళ్ల అనంతరం తాజాగా గిరిజన విశ్వవిద్యాలయం కోసం సేకరించిన భూములను కేంద్ర బృందం పరిశీలించింది. గత ఏడాది బడ్జెట్‌లో నిధులు కేటాయించినా, ఈ బడ్జెట్‌లో ఎంత కేటాయించారన్నది బహిర్గతం కాలేదు. హసన్‌పర్తి-భూపాలపల్లి, మణుగూరు-భూపాలపల్లి రైల్వే లైన్‌ల ఊసే లేదు. వరంగల్ రైల్వే డివిజన్ ఏర్పాటు సైతం కలగానే మిగిలింది.

ఏయిర్‌పోర్ట్ కలేనా..

'ఉడాన్' పథకం కింద విమానాశ్రయాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం వరంగల్ మామునూరులో నిజాం ప్రభుత్వ హయాంలో ఏర్పాటైన విమానాశ్రయాన్ని ఆధునికీకరించి వినియోగించుకోవడంలో విఫలమైంది. పలుమార్లు ఏయిర్‌పోర్ట్ అథారిటీ అధికారులు వచ్చి ఏయిర్‌పోర్ట్ కింద వున్న భూములు, ప్రస్తుతమున్న రన్‌వేను పరిశీలించి మరిన్ని భూములు కావాలని అడగడంతో రాష్ట్ర ప్రభుత్వం సైతం భూ సేకరణ జరిపింది. రైతులకు నష్టపరిహారం ఇచ్చి భూములను స్వాధీనం చేసుకోవడంలో కొంత ఆలస్యం జరిగింది. ప్రస్తుతమున్న రన్‌వేతో ఏయిర్‌బస్‌లు నడపవచ్చని కూడా సంబంధిత శాఖాధికారులు అంచనాకు వచ్చారు. అయినా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తొమ్మిదిన్నరేండ్లలో మామునూరు ఏయిర్‌పోర్ట్‌ను వినియోగంలోకి



తీసుకురావడంలో విఫలమైంది.

పిఎం మిత్ర నిధులేవీ..?

గత ఏడాది వరంగల్‌లోకి కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్‌ను పిఎం మిత్ర పథకానికి ఎంపిక చేశారు. దీంతో పార్క్‌కు పెద్ద ఎత్తున నిధులు వస్తాయని, ఈ నిధులతో మౌళిక వసతుల కల్పన సులభతరమవుతుందని భావించగా, ఈ పథకానికి సంబంధించి బడ్జెట్‌లో ఎలాంటి ప్రతిపాదనలు లేకపోమవడం గమనార్హం. దీంతో కేంద్ర బడ్జెట్‌పై జిల్లావాసులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

'తూర్పు' ప్రజాభవన్ తెరిచేదెన్నడో..

'కొండా' కోసం సామాన్యుల ఎదురుచూపులు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజాభవన్ వెలవెలబోతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుతీరి 2 నెలలు గడుస్తుండగా, నేటికీ స్థానిక శాసనసభ్యురాలు, రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ 'ప్రజాభవన్'లో అడుగు పెట్టకపోవడం చర్చనీయాంశంగా మారింది. నియోజకవర్గ ప్రజలు సమస్యల పరిష్కారానికి మంత్రిని కలవాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజలే కాకుండా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సైతం హన్మకొండ రాంనగర్‌లోని మంత్రి ఇంటికి వెళ్లినా దర్శన భాగ్యం కరువైందని వాపోతున్నారు. మంత్రి హన్మకొండ, రాజధానిలో బిజీగా గడుపుతుండడంతో సమస్యలు చెప్పుకోవాలని వెళ్లాలనుకుంటున్న బాధితులు, ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా మంత్రి సురేఖక్క 'ప్రజాభవన్'కు వస్తే మా గోడు చెప్పుకుంటామని నగరవాసులు వాపోతున్నారు. ఫోన్ చేసినా మంత్రి బిజీగా వుండడంతో సమాధానమే కరువవుతుందని సగటు కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా నియోజకవర్గంలోని 'ప్రజాభవన్'లో కొంత సమయం గడిపితే పార్టీ కార్యకర్తలకే కాకుండా ప్రజల సమస్యల పరిష్కారానికి దోహదపడుతుందని భావిస్తున్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఒకప్పుడు 'కొండా' దంపతులు రాజకీయాల్లో అత్యంత చురుగ్గా వుండేవారు. అనేక రాజకీయ సమీకరణాలు మారి ఎట్టకేలకు మళ్లీ కొండా సురేఖ వరంగల్‌తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయ్యారు. మంత్రి అయ్యాక రాజధానిలో ఎక్కువ సమయం గడుపుతుండడంతో నియోజకవర్గ ప్రజలకు 'కొండా' అండగా వుండలేకపోతున్నారన్న చర్చ జరుగుతుంది. గతంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు అన్నీ తానై వ్యవహారాలు చక్కపెట్టేవారు. అనారోగ్య సమస్యల నేపథ్యంలో ఇటీవల ఎక్కువ సమయం ప్రజా సమస్యల పరిష్కారానికి కేటాయించలేకపోతున్నారని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ సాగుతుంది. రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించాక కొండా సురేఖ నియోజకవర్గంలో పలు అధికారిక కార్యక్రమాలకు హాజరయ్యారే తప్పా, నేరుగా ప్రజలను కలుసుకోవడానికి అవకాశం ఇవ్వలేదని చర్చ జరుగుతుంది.

ఇకనైనా తూర్పు నియోజకవర్గంలోని 'ప్రజాభవన్'లో నేరుగా ప్రజలు కలిసే అవకాశమిస్తే అటు పార్టీకి, ఇటు ప్రజలకు ఉపయోగకరంగా వుంటుందని సీనియర్ కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలందరూ గత ప్రభుత్వం నిర్మించిన ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాల్లోనే వుంటున్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలకు ప్రజాభవన్‌గా నామకరణం చేసి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో వుంటూ అధికారిక, అనధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజల మధ్యనే వుండడం గమనార్హం.



కాంగ్రెస్‌లో అసంతృప్తి

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొండా సురేఖ ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయ్యాక నియోజకవర్గ పార్టీ శ్రేణులు హర్షాతిరేకంలో మునిగిపోయాయి. తీరా రెండు నెలలు గడుస్తున్నా, పార్టీ నేతలు నేరుగా కలిసే అవకాశం లేకపోవడం, ప్రజలు సైతం కలవాలంటే కష్టతరంగా మారింది. మును పటి కొండా సురేఖలా వ్యవహరించడం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 'కొండా'కు అత్యంత సమీప సన్నిహితులిద్దరూ వ్యవహారాలు చక్కపెడుతున్నా, ప్రజలతో, పార్టీ శ్రేణులతో వారి కష్టసుఖాలు తెలుసుకునే అవకాశం వారి వద్ద లేకపోవడం గమనార్హం. దీంతో పార్టీ శ్రేణుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతుంది.

'కొండా' అండ ఏదీ..?

ఒకప్పుడు ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో 'కొండా' దంపతులు అత్యంత చురుగ్గా వ్యవహరించే వారు. సమస్యల్లో వున్న పార్టీ నేతలను కావచ్చు.. ప్రజలను కావచ్చు.. నేరుగా కలుసుకొని వారిని ఓదార్చి ఆర్థిక సాయం చేస్తూ దూసుకుపోయేవారు. తాజాగా ఆ పరిస్థితి కనిపించడం లేదు. ఒకప్పుడు వారి చొరవ, దూకుడు చూసిన పార్టీ శ్రేణులు ఇప్పుడు పరిస్థితిని పోల్చి చూడలేకపో తున్నారు. నియోజకవర్గంలోని కార్పొరేటర్లతో సమావేశాలు గాని, పార్టీ కీలక నేతలతో, డివిజన్‌ల వారీగా సమావేశాలు నిర్వహించడం చేయడం లేదు. ఎమ్మెల్యేగా గెలిచాక గెలుపుకు సహకరించిన అన్ని వర్గాలను సైతం సురేఖ కలవలేకపోయారు. ఇప్పటికీ ఆయా వర్గాల్లో ఈ విషయంలో అసంతృప్తి వుంది. పలువురు నేతలు విజయోత్సవ సభలు నిర్వహించాలని భావిస్తున్నా, వారి అభిప్రాయాలు చెప్పడానికి సైతం మంత్రి వద్ద అప్పాయింట్‌మెంట్ దొరకకపోవడం గమనార్హం. ఏదేమైనా ఈ విషయంలో మంత్రి సురేఖ పెద్ద మనసు చేసుకొని నియోజకవర్గానికి సమయాన్ని కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్పొరేటర్లు, శ్రేయోభిలాషులు, ముఖ్యంగా నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా

నవతెలంగాణ-వరంగల్

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని బల్ది యా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను హెచ్చరించారు.గురువారం నీటి సరఫరా, శానిటే షన్ తీరు పై కమీషనర్ క్షేత్రస్థాయి లో పరిశీలించి సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా బల్దియా పరిధి 37 వ డివిజన్ తూర్పు కోట లోని పెరుక వాడ,కొత్త గడ్డ ప్రాంతాల్లో నీటి సరఫరా విధానాన్ని స్థానికులను అడిగి తెలుసుకున్నారు.పెరుకవాడ లో పర్యటించే క్రమం లో నీటి వృధాను గమనించిన కమీషనర్ అరికట్టాలని అధికారులను ఆదేశించారు. కొత్త గడ్డ ప్రాంతం మిషన్ భగీరథ కాంట్రాక్టర్ ఎత్తు పెంచడం వల్ల తమకు నీరు రావడం లేదని స్థానికులు ఫిర్యాదు చేసిన క్రమం లో చరవాణి ద్వారా మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిసానని హామీ ఇచ్చారు.అనంతరం హన్మకొండ పరిధి ఉజిలి బేస్ రాళ్ల చెట్టు వద్ద శానిటేషన్ తనిఖీలు నిర్వహించిన కమీషనర్ పారిశుధ్య సిబ్బంది అటెండెన్స్ ను పరిశీలించారు. ఈ నేపద్యం లో ఔట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికుడు విధులకు రావడం లేదని అధికారులు కమీషనర్ కు తెలియజేయగా విధుల నుండి వెంటనే తొలగించాలని సీఎంహెచ్ఓ ను ఆదేశించారు.ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ విధులకు హాజరు కాని సిబ్బందిని ఉపేక్షించేది లేదని, విధులకు గైర్హాజరైతే విధుల నుంచి తొలగించాలని, తర్వాత వస్తే విధుల్లోకి తీసుకోకూడదని, ఉదయం



5 గంటలకే విధుల్లో ఉండాలని, సమయ పాలన పాటించాలని సూచిం చారు. హాజరు పట్టి పరిశీలన క్రమం లో విధులకు గైర్హాజరైన పారిశుధ్య కార్మికురాలిని మందలించారు. పారిశుధ్య సిబ్బంది యూనిఫాం ధరించి విధులకు హాజరు కావాలని,లేకుంటే ఆ రోజు గైర్హాజరు గా వేయాలని సూచించారు. పెగడపల్లి ఎక్స్ రోడ్ వద్ద పారిశుధ్య సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ ను కమీ షనర్ పరిశీలించి, పారిశుధ్య రెగ్యులర్ సిబ్బంది బయో మెట్రిక్ ద్వారా అటెండెన్స్ నమోదు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీఎంహెచ్ఓ డాక్ట ర్ రాజేష్, ఈఈ శ్రీనివాస్,డీఈ రవికిరణ్,శాని టరీ సూపర్ వైజర్ లు భాస్కర్,నరేందర్, ఏ ఈ లు మోజామిల్,హబీబ్,శానిటరీ ఇన్స్పెక్టర్‌లు నిరం జన్,ఉపేందర్,అనిల్ పాల్గొన్నారు.

పదవతరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

మండల నోడల్ అధికారి రాపాక సదానందం

నవతెలంగాణ-వర్ధన్నపేట

పదవ తరగతిలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని వర్ధన్నపేట కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, మండల నోడల్ అధికారి రాపాక సదానందం అన్నారు. వర్ధన్నపేట కాంప్లెక్స్ పరిధిలో గల వర్ధన్నపేట, రామవరం, ల్యాబర్తి, దమ్మన్నపేట ఉన్నత పాఠశాలల పదవతరగతి విద్యార్థులకు జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం ఆధ్వర్యములో ఓరియెంటేషన్ కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భముగా మండల నోడల్ అధికారి రాపాక సదానందం మాట్లాడుతూ నూటికి నూరుశాతం ఫలితాలు సాధించుటకు నిపుణులైన ఉపాధ్యాయు లతో శిక్షణ కల్పిస్తున్నామని, కాస్త చురుకైన పిల్లలు 10 జిపిఏ సాధించుటకు సంసిద్ధులను చేస్తున్నామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో వివిధ విషయాలకు సంబంధించిన రిసోర్స్ పర్సన్‌లు శ్రీమతి ప్రభ(తెలుగు), ఎం.రాజు (హిందీ), ఎల్ వంశీమోహన్ (ఇంగ్లీష్), షేక్ హాసన్ అలీ(గణితం), ఎన్.మనుజేందర్ రెడ్డి(భౌతిక రసాయన శాస్త్రాలు), ఆర్.రాజేశ్వర్ రావు (జీవ శాస్త్రం), ఏ.రాజు (సాంఘిక శాస్త్రము), ఉపాధ్యాయులు రమణరావు, తదితరులు పాల్గొన్నారు.



లోకోస్ యాప్ వివరాల నమోదు వేగవంతం చేయాలి
అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు.
డిఆర్డిఏ-సెర్ప్ ఏపిడి గొట్టే శ్రీనివాస్



నవతెలంగాణ - వర్ధన్నపేట

యావత్ భారత దేశంలో మహిళా స్వయం సహాయక సంఘాల పనితీరును ఒకే పద్ధతులను అమలు చేయాలని లక్ష్యంతో జాతీయ గ్రామీణ జీవనోపాదుల మిషన్ ద్వారా ప్రవేశపెట్టిన లోకోస్ యాప్ లో సభ్యుల వివరాలను వివో ఏలు వేగవంతంగా నమోదు చేయాలని డిఆర్డిఏ-సెర్ప్ జిల్లా అదనపు గ్రామీణ అభివద్ధి అధికారి గొట్టే శ్రీనివాస్ సూచించారు. గురువారం మండలంలోని ఇల్లంద, వర్ధన్నపేట గ్రామాల్లో వివోఏ లకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి లూకోస్ యాప్ లో సభ్యుల వివరాలను నమోదు చేసే విధివిధానాలను అడిగి తెలుసుకున్నారు. ఆలస్యంగా నమోదు చేయుటకు ఏర్పడే సాంకేతిక ఇబ్బందులను స్వయంగా వివో ఏ లతో మమేకమై పరిశీలించారు. క్షేత్రస్థాయిలో ఆధార్ డేటా ఎంట్రీ లో తలెత్తిన సాంకేతిక ఇబ్బందులను పై అధికారుల దష్టికి తీసుకొని వెళ్లి పూర్తిస్థాయిలో ఎలాంటి సమస్యలు లేకుండా సులభతరంగా సభ్యుల వివరాలను నమోదు అయ్యేందుకు కషి చేస్తానని అన్నారు ఈ సమావేశంలో ఏపీఎంలు ఎర్రబెల్లి, వీర్ల వేణులు సీసీలు గోలి కొమురయ్య స్వామి రమేష్ సిబిఓ ఆడిటర్ సంపత్ వివో ఏ లు తక్కలపల్లి పద్మ, శోభ, స్రవంతి, రమ్య, రమ, సుజాత, జ్యోతి, ఆకారపు అనిత సరిత మంజుల తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి నిర్మాణంపై నిర్లక్ష్యం వహిస్తున్న గుత్తేదారు
అధికారుల పర్యవేక్షణ కరువు - ఇబ్బందులు పడుతున్న మేడారం భక్తులు

నవతెలంగాణ-ఆత్మకూరు




మేడారం జాతర సమీపిస్తున్న వేళ జాతీయ రహదారి 163 వ నిర్మాణం చేసే వద్ధి ఇన్ఫ్రాస్ట్రక్చర్ గుత్తేదారు నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుంది. మేడారం జాతరకు హైదరాబాద్, కరీంనగర్ ,వరంగల్, జిల్లా నుండి వచ్చే భక్తులు ఈ రాహదారి గుండా వెళ్ళాల్సి ఉంటుంది. హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని కటాక్షపూర్ చెరువు పై ఉన్న లోలెవెల్ కాటేజ్ పై రోడ్డు ధ్వంసమై గుంతలు పడ్డాయి. ఇప్పటికే మేడారం జాతరకు భక్తులు వందలాది వాహనాలు రాకపోకలు కొనసాగు తున్నాయి. అయినా రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాక గుత్తేదారు నిర్లక్ష్యంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు భక్తులు ఆరోపించారు. జాతీయ రోడ్డు వేశాక సైడ్ భరంలో మట్టి పోసి లెవెల్ చేయడం కాంట్రాక్టర్ మర్చిపోవడం విడ్డూరంగా ఉందని భక్తులు అన్నారు. కటాక్షపూర్ చెరువు మత్తడి లో లెవెల్ బ్రిడ్జిపై బ్రిడ్జికి ఇరువైపులా సిమెంట్ దిమ్మలు పూర్తిగా ధ్వంసమై ప్రమాదాలకు నిలయంగా మారింది. ఇంత జరుగు తున్న సంభందిత అధికారులు పరివేక్షణ మరిచారని, రోడ్డు నిర్మాణం పనులలో వాహనదారులకు భద్రత నియమాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పర్యవేక్షణ చేసి లో లెవెల్ బ్రిడ్జిపై ఇరువైపులా సిమెంట్ దిమ్మెలనూ నిర్మించి, ప్రమాద సూచికలు పెట్టించాలని జాతరకు వెళ్లి భక్తులు వాహనదారులు కోరుతున్నారు.

గ్రామపంచాయతీ పాలక వర్గానికి సన్మానం

నవతెలంగాణ-ఆత్మకూరు



ఆత్మకూర్ మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని గురువారం మండల అధికారులు ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు సర్పంచ్ గా పర్వతగిరి రాజు గ్రామానికి చేసిన సేవలను స్వేచ్ఛా పర్యవేక్షణ్ లో వచ్చిన రాష్ట్ర, జిల్లా పలు అవార్డులను అవార్డులను దక్కించుకున్న పర్వతగిరి రాజును ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీఓ చేతన్ కుమార్ రెడ్డి, గ్రామ కార్యదర్శి మేడ యాదగిరిలు రాజు చేసిన సేవలను ప్రశంసల జల్లులు కురిపించారు. అనంతరం సర్పంచ్ పర్వతగిరి రాజుతోపాటు వార్డు సభ్యులు రేవూరి జయశ్రీ, బై గాని రాజేందర్, రవి, రేవూరి ప్రవీణ్ రెడ్డి, వెల్దె జమున పొదిల సదయాలను గ్రామపంచాయతీ ఆవరణలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బంది వడ్డేపల్లి రాంబాబు ఆధ్వర్యంలో పర్వతగిరి రాజును సన్మానించి ,అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రేవూరి జైపాల్ రెడ్డి, తనుగుల సందీప్, కరోబార్ రాంబాబు , ఉస్మాన్ పాల్గొన్నారు.



పర్వతగిరి : మండలంలోని దౌలత్ నగర్ గ్రామ పరిధిలోని చెరువుకొమ్ము తండా, ఇస్లా వత్‌తండా గ్రామాల సర్పంచ్‌ల పదవీకాలం పూర్తి అయిన సందర్భంగా గురు వారం జిల్లా పరిషత్ కో ఆప్టెడ్ సభ్యులు మహ్మద్ సర్వర్ ఆధ్వర్యంలో దేశీరాం నాయక్, రమేశ్ నాయక్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్య దర్శులు క్రిష్ణంరాజు, రమాదేవి, ఉపసర్పంచ్‌లు బాలాజీ, పీర్యానాయక్ వార్డుసభ్యులు, తండాపెద్దలు, మల్టీవర్కర్ లు, అంగన్వాడీ వర్కర్ లు హెల్పర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇస్లావత్ తండాలో సర్పంచ్ కార్యదర్శి మల్టీ వర్కర్‌లను, వార్డుసభ్యులను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్యదర్శులను సర్పంచ్ లను జిల్లా కోఆప్టెడ్ సభ్యులు సర్వర్ సన్మానించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
శుక్రవారం | ఫిబ్రవరి 02, 2024 | www.navatelangana.com

విజ్ఞానాన్ని పంచేందుకు గ్రంథాలయాలు : ఎంపీపీ

నవతెలంగాణ-ఆత్మకూరు



విజ్ఞానాన్ని పంచేందుకు గ్రంథాలయాలు దోహద పడతాయని ఆత్మకూరు ఎంపీపీ మార్క సుమలత రజనీకర్‌గౌడ్ అన్నారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలోని నూతన భవనంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ యువత పుస్తక పఠనం ఆ లవర్చుకోవాలన్నారు. పుస్తకాలు చదివినట్లయితే విజ్ఞానాన్ని అపారంగా పొందవచ్చున్నన్నారు. యువత సెల్ ఫోన్ మోజువీడి పుస్తకాలు చదివేలా సమయం కేటాయించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సర్పంచ్ పర్వతగిరి రాజు, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ ఓ చేతన్ కుమార్ రెడ్డి, వార్డు సభ్యులు ప్రవీణ్ రెడ్డి, జయపాల్ రెడ్డి, లైబ్రేరియన్ అనిత తదితరులు పాల్గొన్నారు.

రెడ్డికాలనీలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

నవతెలంగాణ-హన్మకొండ



ఎట్టకేలకు నగరంలో అక్రమ నిర్మాణాలపై గ్రేటర్ మున్సిపల్ అధికారులు దృష్టి పెట్టారు. గురువారం హనుమకొండ రెడ్డి కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన పలు ఇళ్లను జెసిబిలతో నేలమట్టం చేశారు. నగరంలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన అన్ని ప్రాంతాల్లో వరుసగా కూల్చివేతల కార్యక్రమం కొనసాగుతుందని మున్సిపల్ అధికారులు తెలిపారు. గ్రేటర్ మున్సిపల్ ఏసిపి ఖలీలోద్దీన్ నేతృత్వంలో మున్సిపల్ అధికారులు శ్రీనివాస్ రెడ్డి, టిపిఎస్ సంధ్య, సుమన, నరేందర్ రమణ రాజు నాయక్, చైన్‌మెన్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



నగరంలోని 4 వ డివిజన్ జ్యోతిరావ్ పూలె కాలనీ లోటస్ ప్రాంతంలో గురువారం సిరి స్వచ్ఛంద సంస్థ ఆధ్వ ర్యంలో మహిళా సాధికారత సాధనలో భాగంగా మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సంస్థ అధ్యక్షులు డాక్టర్ పరికి సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద మహిళలకు 3 నెలలు శిక్షణ అనంతరం వారికి బ్యాంక్ లింకేజ్ కల్పించడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాల ద్వారా మహిళా సాధికార కోసం సేవలు అందిస్తామన్నారు. గత సంవత్సరం కాలం నుండి ఏడు విడతలుగా మహిళలకు కుట్టు శిక్షణ అందించి ఇప్పటి వరకు 15 కుట్టుమిషన్లు ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్‌వెల్ఫేర్ కమిటీ సభ్యులు పరికి.సుధాకర్, రిటైర్ ప్రొఫెసరు కుమార స్వామి, వన్ స్టాప్ సఖి సెంటర్ వినీలా,శ్రీదేవి,టీచర్ పద్మ, మహిళలు , వర్డ్‌పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వేతన జీవులను నిరాశ పరిచిన బడ్జెట్

నవతెలంగాణ-హన్మకొండ



కేంద్రబడ్జెట్‌లో విద్య, వైద్యం నిర్లక్ష్యం చేసిందని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర అన్నారు. గత సంవత్సరం మొత్తం బడ్జెట్‌లో 2.51 శాతం కేటాయించి ఈ సారి 2.61 శాతం కేటాయించడమంటే ఒక్క శాతం పెంచడం విద్యాభివృద్ధికి ఏ విధంగానూ దోహదం చేయదని అన్నారు. బడ్జెట్‌లో నిధులు 10శాతం కేటాయించాలని జిడిపిలో 6శాతం కేటాయించాలని 1964 లో కొఠారి కమిషన్, 1980లో జాతీయ విద్యా విధానం కూడా ప్రతిపాదించిన,2020 లో నూతన జాతీయ విద్యావిధానం స్పష్టం చేసిన అవి ఏమి పట్టిచ్చు కోకుండాఇంత తక్కువగా కేటాయించడం వలన విద్యార్థుల నై పుణ్యాలు ప్రమాణాలతో కూడిన విద్య అందించలేమని, నిధుల కొరతతో కొత్త విద్యాసంస్థలను స్థాపించి మరిన్ని విద్యా అవకాశాలను కల్పించడం సాధ్యం కాదన్నారు. వైద్యానికి గతంలో 2.20 శాతం ఉండగా ఇప్పుడు 90 వేల కోట్లు కే పరిమితం చేయడంతో ఉచిత విద్య, వైద్యం అటకెక్కి పేదలకు అందుబాటులో లేకుండా పోతుందని గత ఏడాది ప్రతిపాదించిన కొత్త పన్ను విధానాన్నే ఈసారి కొనసాగించారని సగటు వేతన జీవులకు ఆదాయపు పన్ను పరిమితులు పెంచకపోవడం నిరాశ కలిగిస్తుందని భోగేశ్వర్ అన్నారు.

ఓటు హక్కుతో రాజ్యాంగాన్ని రక్షించండి

- **కేయూ ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ సమ్మయ్య**

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



నల్గొండ, వరంగల్, ఖమ్మం, జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పట్టబద్రులు అందరు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల డీన్ ఆచార్య సమ్మయ్య కోరారు. పట్టబద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలకు, కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఓటర్ నమోదు కోసం ఇచ్చిన నేపథ్యంలో, పట్టభద్రులైన విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, మేధావు లు, ఉద్యోగులు, తప్పనిసరిగా తమ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఓటరు నమోదుకు ఫిబ్రవరి 6వ తేదీ చివరి గడువుఉన్నందున త్వరితగతిన చేసుకోవాలని, ఓటు వజ్రాయుధంలాంటిదన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



నేషనల్ హెల్త్ మిషన్ ఆల్‌క్యాడర్స్ ఉద్యోగు లందరనీ రెగ్యులర్ చేయాలని హనుమకొండ జిల్లా డీఎంహెచ్ ఓ కార్యాల యంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చంద్రకళకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. నేషనల్ హెల్త్ మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో నడుస్తున్న ఎన్ హెచ్ ఎం స్కీం ఉద్యోగులు కేంద్రం రెగ్యులర్ చేయాలని 16న ఒకరోజు సమ్మె పాల్గొంటున్నామని దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులందరి రెగ్యులర్ చేయాలని, అప్పటి వరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని ఎన్ హెచ్ ఎం అల్‌క్యాడేర్స్ ఉద్యోగులు అందరూ తప్పనిసరిగా సమ్మె లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓ.సందీప్‌కుమార్, మురళి, సుదర్శన్, పృథ్వీ, నూర సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం పట్టివేత

నవతెలంగాణ-వేలేరు

మండలంలోని చింతలతండా గ్రామంలో అక్రమ మద్యం వ్యాపారం చేస్తున్న వ్యక్తిని అందులోకి తీసుకొని రూపాయలు రూ.4200లు విలువగల మద్యంను పోలీసులు బుధవారం సాయంత్రం స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై డి.హరిత వివరాలు తెలుపుతూ ఏఎస్సై భీమారెడ్డి, వి.వెంకటయ్య, కుమరస్వామితో కూడిన పోలీసు బృందం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మాలోతు మేగ్య అక్రమ మద్యం వ్యాపారం నిర్వహిస్తున్నట్లు గుర్తించి సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అక్రమ మద్యం వ్యాపారం చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

రైతు రక్షణ సమితి మండల అధ్యక్షునిగా రాజు

నవతెలంగాణ-నడికూడ

తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీధర్ రావు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు ఆదేశాల మేరకు గురువారం మండల అధ్యక్షునిగా అదే గ్రామానికి చెందిన వంకే రాజు ను, పులిగిల్ల గ్రామానికి చెందిన టేంకురాల రాజును మండల ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ జిల్లా అధ్యక్షులు భాస్కర్ నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరె సంఘం మండల అధ్యక్షులు లోకే టి నగేష్, రైతు నాయకులు చౌళ్ళ రామారావు, అట్టెం బాబు తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు

నవతెలంగాణ-శాయంపేట

పకతిలో స్వేచ్ఛగా తిరిగే వన్యప్రాణులను వేటాడి వధించినటయితే అటవీ శాఖ అధికారులు క్రిమినల్ కేసులు నమోదు చేస్తారని ఓరుగల్లు వైల్డ్‌లైఫ్ సొసైటీ సభ్యుడు మారపల్లి సునీల్‌అన్నారు. మండలంలోని పత్తిపాక మొగుళ్లచెరువు కట్టపై గురువారం ఆంధ్ర ప్రాంతానికి చెందిన గణేష్ కొంగలను వేటాడుతుండగా సునీల్ అడ్డుకొని అతనికి కౌన్సిలింగ్ ఇచ్చారు. మరొకసారి వన్య ప్రాణులను వేటాడితే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించి పంపించారు.

అభివృద్ధి పనులను సకాలంలో పూర్తిచేయాలి : నాయిని



నవతెలంగాణ-హనుమకొండ

పలు పథకాల కింద కొనసాగుతున్నఅభివద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయ సమావేశ మందిరంలో జిడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషాతో కలిసి వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కుడా జిడబ్ల్యుఎంసి ఆధ్వర్యంలో స్మార్ట్ సిటీ, తదితర పథకాల కింద కొనసాగుతున్న చేపట్టబోయే అభివృద్ధిపనులు, వచ్చే వర్షాకాలంలో ముంపు నివారణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. వచ్చే వర్షాకాలంలో నగరాన్ని ముంపు నుండి నివారించేందుకు అవసరమైన అన్ని ముందస్తూ జాగ్రత్తలు తీసుకుంటే అత్యవసర పనులను తక్షణమే ప్రతిపాదించాలన్నారు. నగర సుందరికరణలో భాగంగా కొత్తగా ప్రతిపాదించి టెండర్ పూర్తయిన కాజీపేట, పబ్లిక్ గార్డెన్, లేబర్ అడ్డ, టీటీడీ, శాయంపేట్ జంక్షన్ పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆయనఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనుల పురోగతి, భద్రకాళి మాడవీధుల ప్రగతి గురించి అధికారులను అడిగి తెలుసుకొని ప్రణాళిక బద్ధంగా వేగంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతిపాదించిన పనులకు టెండర్ ప్రక్రియ త్వరలో పూర్తి చేసి పనులు చేపట్టాలని అన్నారు.

ఈ సమావేశంలో కుడా ప్రాజెక్టు అధికారి అజిత్ రెడ్డి, భీమ్రావు సెక్రటరీ మురళీ, జిడబ్ల్యూఎంసీ ఈఈలు రాజయ్య, సంజయ్ కుమార్, డీఈ లు రవి కుమార్, సంతోష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

భూ తగాద హత్యకేసులో నిందితుడి అరెస్టు : పరకాల ఏసీపీ



నవతెలంగాణ-పరకాల

భూ తగాదా విషయంలో వ్యక్తిని హత్య చేసిన నిందితుడిని అరెస్ట్ చేసినట్లు పరకాల ఏసీపీ కిశోర్ కుమార్ తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అరెస్టుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఏసీపీ కథనం మేరకు నడికుడ మండలంలోని కౌకొండ గ్రామంలో జనవరి 30న తెల్లవారు జామున భూతగాదా విషయంలో మేకల యుగంధర్ అనే వ్యక్తిని మేకల సిద్దు గొడ్డలితో హత్యచేసి పారిపోయాడు. గురువారం విధి నిర్వహణలో భాగంగా వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులకు ద్విచక్ర వాహనంపై అనుమానాస్పదంగా తిరుగుతున్న సిద్దు తారసపడడంతో అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించగా తానే హత్యకు పాల్పడినట్లు అంగీకరించి అందుకు ఉపయోగించిన గొడ్డలి, రక్తం మరకలతో ఉన్న డ్రెస్‌ను వెల్లంపల్లి కెనాల్ ఏరియా ముళ్ల పొదల్లో దాచిపెట్టినట్లు వెల్లడించారు.

అనంతరం కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్లు ఏసిపి తెలిపారు. హత్య చేసిన నిందితున్ని రెండు రోజుల్లో అదుపులోకి అరెస్టు చేసిన పోలీసులను అభినందించారు. ఈ సమావేశంలో పరకాల రూరల్ సీఐ మల్లేష్, దామెర ఎస్ఐ అశోక్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కామన్ స్కూల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాలి : టీపీటీఎఫ్

నవతెలంగాణ-వేలేరు



ఫిబ్రవరి 11, 12 తేదీల్లో ఖమ్మంలో జరుగు టీపీటీఎఫ్ రాష్ట్ర ద్వితీయ వి ద్యా వైజ్ఞానిక మహాసభలకు ఉపాధ్యాయులు, మేధావులు, విద్యా అభిమానులు ఎక్కువ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పిహెచెస్, ఎంపిపిఎస్ వేలేరు, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంల ముందు టిపిటిఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ద్వితీయ విద్య వైజ్ఞానిక మహాసభల గోడపత్రికలను అవిష్కరించారు. ఈ సందర్భంగా నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ అంతరాలు లేని విద్య ప్రజల హక్కు ప్రభుత్వ బాధ్యత ప్రధాన అంశంగా , కామన్ స్కూల్ విద్యా విధానాన్ని ప్రభుత్వం వెంటనే ప్రవేశపెట్టాలనే డిమాండుతో ఈ మహాసభలను నిర్వహిస్తున్నామన్నారు. నూతన జాతీయ విద్యావిధానం-రాజ్యాంగ విలువలు, ఫాసిజమ్ బుద్ధి జీవుల పాత్ర , మహిళల స్థితిగతులు కర్తవ్యాలు, ప్రభుత్వ విధానాలు, ఆర్థికసంక్షోభం అను అంశాలపై ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ చింతకింది కాశీం, బుర్ర రమేష్, ఎ.నరసింహారెడ్డి, చందన చక్రవర్తి, వేణు గోపాల్ తదితరులు ప్రసంగించనున్నారన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ధనసరి సీతక్క, తుమ్మల నాగేశ్వర రావు హాజరుకానున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వేలేరు మండల టీపీటీఎఫ్ అధ్యక్షులు గంటె సదయ్య, నాయకులు భూక్య హరిలాల్, ఉపాధ్యాయులు వీరయ్య లీలాబాయి, బొ ల్లం కుమారస్వామి, ప్రేమచంద్, ఉమాదేవి, తబిత, రాధిక, వసంతరాణి, లీలా రా ణీ, విజయ, సుజాత, మాదవి, సిఆర్పి మొగిలిచెర్ల శ్రీనివాస్, కెజిబివి ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీపీలకు ప్రత్యేక అధికారుల నియామకం

నవతెలంగాణ-శాయంపేట

మండల పరిధిలోని 24 గ్రామపంచాయతీ కార్యాలయాలలో జనవరి 31న సర్పంచుల పదవీకాలం ముగియడంతో పంచాయతీరాజ్ శాఖ అధికారుల ఆదేశాల మేరకు గెజిటెడ్ స్పెషల్ ఆఫీసర్లను నియమించారు. అప్పయ్య పల్లి, గట్లకానిపర్తి, నరసింహులపల్లి, నేరేడుపల్లి, పత్తిపాక గ్రామాలకు ఎంపీఓ బి. రంజిత్ కుమార్‌ను స్పెషల్ ఆఫీసర్ గా నియమించారు. ఆరేపల్లి, మైలారం, శాయంపేట గ్రామాలకు తహశీల్దార్ సుభాషిని, గంగిరేణిగూడెం, కొప్పుల, సాధోనిపల్లి, సూర్యనాయక్ తండ గ్రామాలకు నీటిపారుదల శాఖ ఏఈ నిశాంత్, హుస్సేన్ పల్లి, ప్రగతిసింగారం, వసంతపూర్ గ్రామాలకు డిప్యూటీ తహసిల్దార్ ప్రభావతి, గోవిందాపూర్ గ్రామానికి పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ సాయికష్ణ, జోగంపల్లి, పెద్దకొడపాక గ్రామాలకు ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ అమత్, కాట్రపల్లి, నూర్జహాన్ పల్లి, రాజుపల్లి గ్రామాలకు పశు వైద్యాధికారి డాక్టర్ సునీల్, కొత్తగట్టుసింగారం, సూరంపేట, తహరాపూర్ గ్రామాలకు మండల వ్యవసాయ అధికారి గంగాజమున స్పెషల్ ఆఫీసర్లుగా నేటి నుండి పరిపాలన కొనసాగించనున్నారు.

కేఎన్ఆర్‌యుహెచ్‌ఎస్ ఉద్యోగుల సంఘం కమిటీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాళోజి నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉద్యోగులు సమావేశమై నూతన కమిటీని ఎన్నుకున్నట్లు కమిటీ ప్రతినిధులు గురువారం తెలిపారు. ఉద్యోగుల సంఘం నూతన అధ్యక్షుడిగా కె.దిలీప్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా బి.ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా డి.నేహాల్ సుమంత్, సంయుక్త కార్యదర్శిగా ఎన్.విజేత, కోశాధికారిగా ఎం. కుమారస్వామి ఎన్నికయ్యారు. కాళోజీ నారాయణ రావు ఆరోగ్య విశ్వవిద్యాలయం వరంగల్ రెగ్యులర్ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు.

కేయూ నూతన రిజిస్ట్రార్‌ను కలిసిన రాజు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కేయూ నూతనంగా రిజిస్ట్రార్‌గా నియమితులైన ఆచార్య పి.మల్లారెడ్డి ని టీజీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ చిర్ర రాజుగౌడ్ గురువారం పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేయూ ఎస్సీ, ఎస్టీ డైరెక్టర్ డాక్టర్ కర్రె సదాశివ్, కాంపిటీషన్ సెల్ డైరెక్టర్ డాక్టర్ తండానాగయ్య, డాక్టర్ ఆగపాటి రాజకుమార్,డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ బిక్షపతి, జితేంద్ర, మదన్ బోస్ తదితరులు పాల్గొన్నారు.

ఆగ్రంపహాడ్ జాతర పనుల పరిశీలన

నవతెలంగాణ-ఆత్మకూరు



మండలంలోని అగ్రంపహడ్ సమ్మక్క సారలమ్మ జాతర వద్ద జరుగుతున్న పనులను దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ సునితా పరిశీలించారు. ఇఓ శేషగిరి ఇతర అధికారులను పలు సూచనలు చేశారు. ఆమె వెంట ఈఓ శేషగిరి తదితరులు ఉన్నారు.

సర్పంచ్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-పరకాల



మండలంలోని నాగారం గ్రామంలో గ్రామ సర్పంచ్ కటుకూరి స్రవంతి దేవేందర్ రెడ్డి పదవి కాలం గురువారంతో ముగియడంతో గ్రామస్తులు సర్పంచ్ కటుకూరి స్రవంతి దేవేందర్‌రెడ్డి దంపతులను గ్రామంలో అంగరంగ వైభవంగా ,డప్పు వాయిద్యాలతో, కళాబృందాలతో గ్రామంలోని పలు వీధుల్లో ఊరేగించి జీపీ సభలో సర్పంచ్ కటుకూరి స్రవంతి దేవేందర్‌రెడ్డి, వార్డుసభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పటుకూరి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచి ఎన్నికై నేటికి ఐదు సంవత్సరాలు పూర్తి కావడంతో నిరంతరం ప్రజల అభివద్ధి కోసం పాటుపడ్డారన్నారు.

అనంతరం సర్పంచ్ కట్టుకూరి స్రవంతి మాట్లాడుతూ ఐదేళ్ల పదవీకాలంలో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, రాష్ట్రంలో, మండలంలో టిఆర్ఎస్ పాలనలో అధికారం ఉన్న కాంగ్రెస్ సర్పంచ్‌గా ఎన్నికై ఎన్ని అష్టకష్టాలను ఎదుర్కొని గ్రామ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందించడం జరిగిందని అందుకు ప్రజల సహకారం చిరకాలం మరువలేమని అదేవిధంగా గ్రామ అధికారులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

నేటి నుండి స్పెషల్ ఆఫీసర్ల పాలనలో గ్రామాలు

సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం నేటినుండి స్పెషల్ ఆఫీసర్ల పాలనలో అధికారాన్ని చేపట్టేలా చర్యలు తీసుకొని అధికారులను నియమించారు .దీంతో సర్పంచి ,వార్డు సభ్యుల ఎన్నికలు జరిగేంతవరకు గ్రామ పాలన అంతా స్పెషల్ ఆఫీసర్లు ఆధీనంలోనే నిర్వహింపబడును.

ఘనంగా ప్రధాని మోడీకి పాలాభిషేకం

నవతెలంగాణ-పరకాల

బీహార్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ కు భారతరత్న అవార్డు ప్రకటించడంతో గురువారం స్థానిక బస్టాండ్ కూడలిలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రధాని మోడీ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు రఘువీర్, రాజు ,నరహరి, లింగయ్య, ప్రకాష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సేవ చేసేందుకు పదవి అవసరం లేదు

- **జెడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్**

నవతెలంగాణ-ఎల్కతుర్తి



ప్రజలకు సేవ చేయడానికి పదవులు అవసరం లేదని జెడ్పీ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ అన్నారు. గురువారం జరిగిన సర్పంచుల ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలంటే పదవీ అవసరం లేదని, పదవులు లేకున్నా ప్రజలకు సేవ చేయవచ్చును అన్నారు. ఐదేళ్లలో సర్పంచ్‌లు తమ సొంత పనులను వదిలిపెట్టి ప్రజల కోసం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. బిల్లులు వచ్చినా రాకున్నా, వైకుంఠధామం, నర్సరీ, గ్రామాల అభివృద్ధి కోసం పాటుపడారని కొనియాడారు. అనంతరం 19 గ్రామాల సర్పంచులకు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ తంగడ నాగేష్, ఎంపీడీవో తూర్పాటి సునీత, సర్పంచుల పురం అధ్యక్షులు బూర్గుల రామారావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, సర్పంచ్ కొమ్మిడి నిరంజన్‌రెడ్డి, సర్పంచ్‌లు,ఎంపీటీసీలు, అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వేతన జీవుల్ని నిరాశపరిచిన బడ్జెట్

- **టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు**

నవతెలంగాణ-హన్మకొండ



కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ వరుసగా ఆరోసారి ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ ఉద్యోగ, ఉపాధ్యాయులను నిరాశపరిచిందని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు విమర్శించారు. పదేళ్లుగా ఆదాయపన్ను స్లాబులను ప్రభుత్వం మార్చలేదు. ఉద్యోగుల నుంచి వసూలు చేస్తున్న ఆదాయ పన్నును ప్రభుత్వాలకు మంచి ఆదాయం చేకూర్చేవనరుగా మారడంతో ఉద్యోగులను ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. ఫలితంగా ఉద్యోగులు ఆశించినట్టుగా సెక్షన్ 80సీ, 80డి తదితర మినహాయింపులేవి పెంచలేదన్నారు. ఎన్నికల ముందు ఉద్యోగులకు అనుకూలమైన నిర్ణయం తీసుకుంటుందని ఆశించిన తరుణంలో బడ్జెట్ తీవ్ర నిరాశ కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు మేలు కలిగించే నిర్ణయాలు తీసుకుంటూ వారి టాక్స్‌ను 30శాతం నుంచి 22 శాతానికి తగ్గించి కీలకమైన ప్రాథమిక విద్యారంగానికి ప్రస్తుత మధ్యంతర బడ్జెట్లో ఎటువంటి కేటాయింపులు జరపలేకపోవడం నిరాశ కలిగించిందని అన్నారు.

పంచాయతీలకు ప్రత్యేక అధికారులు

నవతెలంగాణ-ఆత్మకూరు

గురువారంతో సర్పంచ్‌ల పదవీకాలం ముగించడం తో ప్రభుత్వం గ్రామాలకు ప్రత్యేక అధికారులుగా నియమించింది. పంచాయతీ ఎన్నికలు జరిగే వరకూ స్పెషల్‌అధికారులే పాలన కొనసాగిస్తారని ప్రభుత్వ ఆదేశించింది. మండలంలోని 16 గ్రామాల్లో పిఆర్ ఏఈ లత అగ్రంపహడ్, చౌళ్ళపల్లి, ఐబీ ఎఇఇ జ్యోతి రాణి అక్కంపేట నాగయ్య పల్లి, ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి ఆత్మకూర్, తిరుమలగిరి, రెవెన్యూ డిటీ సంగీత గుడెప్పాడ్, కామారం, పశువైద్య అధికారి ధర్మ నాయక్ హౌజుబుజుర్గు ,కటాక్షపూర్, ఎఒ అగ్రికల్చర్ యాదగిరి కోత్తగట్టు, మల్కాపేట, ఎంపిఓ చేతన్ కుమార్ రెడ్డి లింగ మడుగుపల్లి, పెద్దాపూర్, తహశీల్దార్ జగన్మోహన్‌రెడ్డి నీరుకుల్ల, పెంచికలపేట గ్రామాలకుగాను ప్రత్యేక అధికారులుగా కొనసాగనున్నారు.

నేడు పట్టణంలో ఎమ్మెల్యే పర్యటన

నవతెలంగాణ-పరకాల

నేడు పట్టణంలోని వెల్లంపల్లి రోడ్డు కోర్టు నుండి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పర్యటించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ గురువారం తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పట్టణ అభివద్ధిలో భాగంగా ఎన్నికైన మొదటిసారిగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పట్టణంలోని ప్రధాన కూడలిలో నెలకొన్న మౌలిక సదుపాయాలు, స్థానిక ప్రజల సమస్యల పరిష్కారానికిగాను వెలంపల్లి రోడ్డు లోని కోర్టు నుండి ఉదయం 9గంటల నుండి ఎమ్మెల్యే పట్టణంలోని అన్నివీధుల గుండా పర్యటించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలన్నారు.

ఉత్తమ ఫలితాలతో ఆదర్శంగా నిలవాలి


నవతెలంగాణ-కమలాపూర్



రాబోయే పోటీ పరీక్షలు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంఈఓ రాంకిషన్ రాజ్ విద్యార్థులను కోరారు. గురువారం మండలంలోని కమలాపూర్ బాలికల ఉన్నత పాఠశాల జడ్పీహెచ్ఎస్ గర్ల్స్‌లో ఎంఈవో అధ్యక్షతన హెల్పింగ్ హార్ట్ ఫౌం డేషన్ హైదరాబాద్ పదవ తరగతి విద్యార్థులకు విజిఎస్ స్టడీ మెటీరియ ల్స్, పెన్స్,బిస్కెట్స్ అందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రాంకిషన్‌రాజ్ మాట్లాడుతూ ఇచ్చిన స్టడీ మెటీరియల్స్ ని ప్రతిరోజు చదివి ఉపాధ్యాయుల పర్యవేక్షణలో నిరంతరం కృషిచేసి రాబోయే పోటీపరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. విద్యార్థులకు చేయూతనందించేందుకు ముందుకు వచ్చిన హెల్పింగ్ హార్ట్ ఫౌండేషన్, సిన్సినాటి ఫ్రెండ్స్ గ్రూప్ ఫౌండర్ రా మకృష్ణ ద్వారా వీటిని అందించినందుకు వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ఓ శ్రీధర్, హెచ్ఎం ఎస్సీ రంగనాథ్, ఎండి అబ్దు ల్లా, హెచ్ఎంలు ఎం.రాజమల్లయ్య, పిడబ్ల్యుసి పవన్‌కుమార్, కే.దయాక ర్‌రెడ్డి, సీఆర్పీలు, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్, విద్యార్థులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ని సన్మానించిన ఎంపీడీవో

నవతెలంగాణ-నడికూడ



మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో నేటితో ఐదేళు గ్రామ ప్రజలకు సేవలు అందించి విజయవంతంగా పూర్తి చేసుకున్న పులిగిల్ల సర్పంచ్ పాలకుర్తి సదానందను ఎంపీడిఓ రాజేంద్రప్రసాద్, ఎంపీవో అఫ్జల్, పులిగిల్ల గ్రామ కా ర్యదర్శి నర్సింగం శాలువాతో సన్మానించి మెమెంటో ఇచ్చి ఘనంగా సన్మా నించి ఆత్మీయవీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు, ఎంపీడిఓ కార్యాలయం సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

నవతెలంగాణ-సుబేదారి



హన్మకొండ జిల్లా కేంద్రం బాలసముద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పదో తరగతి విద్యార్థి మతి చెందాడు. స్కూల్ బస్ ఢీకొని బాలసముద్రంకు చెందిన బొక్క నిఖిత్ (15) అక్కడికక్క డే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. బాలుడు హన్మకొండలోని ఓ ప్రైవేట్ స్కూల్లో టెన్త్ క్లాస్ చదువుతున్నాడు. పోలీసులు కేసు నమోదు: చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

'ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి'



నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్

విద్యార్థులు ఆధార్ కార్డుల్లో బయోమెట్రిక్ వివరాలను అప్‌డేట్ చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని ఆధార్ జిల్లా కోఆర్డినేటర్ తేజావత్ మోహన్ పిలుపునిచ్చారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశం మేరకు చిల్పూరు మండలంలోని జెడ్పీఎస్ఎస్ చిన్నపెండ్యాలలో ఆధార్ నిర్వాహకులు శ్రీపతి మహేష్ గౌడ్‌తో కలిసి ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించారు. ఆధార్ నమోదు కేంద్రాన్ని చిల్పూర్ మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు బయోమెట్రిక్ అప్డేట్ చేయడం కొరకు నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం. గుడిమల్లం సంపత్ రెడ్డి, పీఈటీ వంశీ, కృష్ణ, రాజు, లక్ష్మీనారాయణ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అడ్వైజర్ కమిటీ మెంబర్‌గా పెద్దగౌని రాజు

నవతెలంగాణ-దేవరుప్పుల



ప్రపంచంలోనే అతిపెద్ద యువజన సంస్థలలో ఒకటైన నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ వరంగల్ జిల్లా అడ్వైజర్ కమిటీ సభ్యులుగా బీజేపీ జనగామ జిల్లా నాయకుడు పెద్దగౌని రాజుని కేంద్ర ప్రభుత్వ యూత్, స్పోర్ట్స్ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ గురువారం నియమించారు. ఈ సందర్భంగా పెద్దగౌని రాజు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు అరుట్ల దశమంత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాంమోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బ రాజశేఖర్ గౌడ్,దొంగరి మహేందర్, నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ , సుంకరనేని కోటేశ్వర రావు, తదితర రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు వెన్నంటే ఉండి ప్రోత్సహిస్తున్న కార్యకర్త మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పత్తి కొనుగోలులో చేతులెత్తేసిన సీసీఐ !

మధ్యలో ఆపివేసిన పత్తి కొనుగోళ్లు
అయోమయంలో రైతులు
ఇంకా చేళ్లపైనే తెల్లబంగారం
దోచుకునేందుకు సిద్ధమైన
ప్రైవేటు వ్యాపారులు
సీసీఐ కొనుగోళ్లు చేయాలని
రైతుల డిమాండ్



నవతెలంగాణ-జనామ

సీసీఐ పత్తి కొనుగోళ్లు నిలిచేపోయాయి. ఇప్పటికే సరిపోయిందని సీసీఐ అధికారులు పత్తి కొనుగోళ్ల విషయంలో చేతులెత్తేశారు. పక్క జిల్లా లోనుంచి రైతుల పేరిట వ్యాపారులు తెచ్చిన పత్తి కొనుగోళ్లతో జిల్లాలో పత్తి మిల్లులన్నీ నిండాయి. ఈ సాకుతో మిల్లులలో పత్తి కొనుగోళ్లు ఆపేశారు. జిల్లాలోని అనేక ప్రాంతాలలో చేళ్లలోనే తెల్ల బంగారం మెరిసిపోతుంది. చేళ్లనుంచి పత్తి తీసే కూలీలు సరిపడ అందుబాటులో లేక రైతులకు ఆలస్యం అయింది. సీసీఐ కొనుగోళ్లు నిలిపివేయడంలో ప్రైవేటు వ్యాపారులు రంగంలోకి దిగి ధరలు తెగ్గొసి పత్తి కొనుగోలు చేసేందుకు వ్యాపారులు సిండికేట్ మారేందుకు యత్నిస్తున్నట్టు తెలిసింది. ఇప్పటికే పత్తి మిల్లర్లతో చిల్లర కాంటా వ్యాపారులు ఇష్టారాజ్యంగా పత్తి రైతులను దోచుకుంటున్న పరిస్థితి.

జనగామ జిల్లాలో 1లక్షా27 వేల ఎకరాలలో రైతుల పత్తి సాగు చేశారు. ఇందులో ఎకరాకు సరాసరి 8 క్వింటాళ్ల పత్తి దిగుమతి అవుతుందని వ్యవసాయ అధికారులు అంచన. దీని ప్రకారం 10 లక్షల 16 వేల క్వింటాళ్ల పత్తి దిగుమతి అవుతంది. గత సంవత్సరం ఈ సీజన్‌లో రైతులు 1లక్షా 40వేల ఎకరాలలో పత్తి సాగుచేశారు. అంటే ఈ సారి వర్షాలు అధికంగా కురుస్తాయనే అంచనాలతో రైతులు వరి సాగు ఎక్కు చేయగా 13వేల ఎకరాలలో పత్తి సాగు తగ్గింది. జిల్లాలో జనగామ మార్కెట్ పరిదిలో 10 పత్తి ముల్లులు, స్టేషన్‌ఘపురర్ మార్కెట్ పరిదిలో 2, కొడకండ్ల మార్కెట్ పరిదిలో 3 పత్తి మిల్లులో సీసీఆ పత్తి కొనుగోళ్లు చేసింది. ఇప్పటి వరకు ఈ 15 పత్తి మిల్లుల ద్వారా 31 జనవరి 2024 బుదవారం వరకు జిల్లాలో 29వేల 952 మంది రైతుల వద్ద 7 లక్షల 925 క్వింటాళ్ల పత్తిని సీసీఐ కొనుగోళు చేసింది. ఇందులో 2లక్షల క్వింటాళ్ల పత్తి పక్క జిల్లాకు చేంది వ్యాపారులు తెచ్చిన రైతుల పత్తి ఉంటుందని రైతుసంఘాల ఆరోపనలు ఉన్నాయి. సీసీఐ పత్తి కొనుగోళ్లు నిలిచేపోయాయి. గత సంవత్సరం నవంబర్ 7వ తేదిన పత్తి మిల్లుల ద్వారా పత్తి కొనుగోళ్లు ప్రారంభించిన సీసీఐ అధికారులు జనవరి 31వ తేదిన నిలిపి వేశారు. జిల్లాలో ఇప్పటికే అధికంగా పత్తి కొనుగోల్లు చేశామని ఇక కనుగోళ్లు చేయమని సీసీఐ అధికారులు చేతులెత్తినట్లు సమాచారం. మిల్లులల్లో కాటన్, గింజల నిల్వలు అధికంగా ఉన్నాయి, అందుకే కొనుగోళ్లు చేయడం లేదని కుంటి సాకుల చెపుతున్నాట్లు గా రైతుల సంఘాల నాయకుల విమర్శిస్తున్నారు. జిల్లాలోని అనేక ప్రాంతాలలో రొడ్ల పక్కనే ఉన్న చేళ్లలో ఇంకా తెల్ల బంగారం కనిపిస్తునే ఉంది. జిల్లాలో వ్యవసాయ అధికారుల అంచనా ప్రకారం 1లక్షా 27 వేల ఎకరాలలో పత్తి పంట వేస్తే సుమారు 35వేల ఎకరాలలో రెండవ, మూడవ, చివరి సారి పరిగే పత్తి ఎరని రైతులు ఇన్నారని అంచనా. సీసీఐ కొనుగోళ్లు చేయక పోతే రైతుల పెద్దఎత్తున నష్టపోయే ప్రమాదం ఉంటుంది. ఒక పక్క చేళ్లలో పత్తి ఉన్నరైతులతో పాటు నిండ్లలో నిల్వఉంచుకున్న రైతులు ఆందోళనకు గురవుతున్నారు. జిల్లాలోని అనేక గ్రామాలలో రైతులు పూర్తి స్థాయిలో వేరిన పత్తిని అమ్మలేదని చెప్పవచ్చు. 40 శాతంకు పైగా రైతులు ఇండ్లలోనే పత్తి నిల్వలు పెట్టుకున్నారు. మెత్తం చేనునుంచి తీశాక ఒకే శారి అమ్ముకుందామనే అలోచనో ఉన్నారు. ఇంతలో సీసీఐ రైతుల గుండేల్లో పిడులాంటి వార్తను ప్రకటించారు. దీంతో రైతులు ఆలోమయంలో పడిపోయినట్లయింది. దిక్కుతోచని స్థితిలో రైతులు ఇబ్బందులు పడుతన్నారు. ఇటు తక్కువ ధరకు పత్తిని అముకోలేక, సీసీఐ కొనుగోళ్లు లేక ఎటు తోచని స్థితిలో పడిపోయారు.

పత్తి కొనుళ్లు ప్రారంభించాలి



జిల్లాలో రైతుల వద్ద నుంచి సీసీఐ అధికారులు పత్తి కొనుగోళ్లు ప్రారంభించాలని రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చందు నాయక్ డిమాండ్ చేశారు. ఆరుగాలం కష్టపడి పడించిన పంటలకు గిట్టుబాడు ధర లభించక రైతుల ఇంబ్బందులు ఎదుర్కోంటున్నారన్నారు. ఈ క్రమంలో సనీస మద్దతు ధరతో రైతుల వద్ద మత్తి కొనుగోళ్లు చేసే సీసీఐ కొనుగోళ్లు నిలిపివేయడం సరియైనది కాదన్నారు. వేంటనే జిల్లాలోని అన్ని పత్తి మిల్లులలో సీసీఐ కొనుగోళ్లుతిరిగి ప్రారంభించాలని, లేకుండే రైసు సంఘం ఆద్వర్యంలో పెద్దఎత్తున ఆందోళ చేపడుతామని హెచ్చరించారు.

- చందునాయక్,
రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

రూ.116 కోట్ల బకాయిలు...

ఇప్పటి వరకు జిల్లాలో 29952 మంది రైతుల వద్ద 7 లక్షల 925 క్వింటాళ్ల మత్తిని కొనుగోళ్లు చేశారు. అందుకు గాను సీసీఐ ఆధికారులు రూ. 487కోట్ల 75 లక్షల రూపాయలు చెల్లించాల్సి ఉంది. వీటిలో ఇప్పటి వరకు 370 కోట్ల 97 లక్షలు మాత్రమే రైతులకు చెల్లింపులు చేశారు. కాగా 116 కోట్ల 78 లక్షల రూపాయలు చెల్లించాల్సి ఉంది. ఈ విషయంపై సంబందిత అధికారులను అడుగగా త్వరకో రైతుల ఖాతాల్లో మిగిలిన డబ్బులు అందుతాయని తెపుతున్నారు.



ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలు ప్రారంభం

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు జిల్లా వ్యాప్తంగా గురువారం ప్రారంభమైనట్లు ఇంటర్మీడియట్ జిల్లా అధికారి బైరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం పరీక్షలకు 266 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 256 మంది హాజరయ్యారని, 10 మంది విద్యార్థులు గైరాజరైనట్లు, ఒకేషనల్ పరీక్షలకు 516 మంది హాజరు కావాల్సి ఉండగా 450 మంది హాజరై 61 మంది విద్యార్థులకు గైరాజరైనట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం పరీక్షలకు 212 మంది హాజరు కావలసి ఉండగా ఏడుగురు గైరాజర్ కాగా 204 మంది హాజరైనట్లు, కేషనల్ పరీక్షలకు 52 మందికి గాను 474 మంది హాజరైనట్లు డిఐఈఓ తెలిపారు.



ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ ప్రారంభం

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్మిక శాఖ ఆధ్వర్యంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ (ఎన్ ఏసీ) జాతీయ నిర్మాణ రంగ సంస్థ ఆధ్వర్యంలో భవన నిర్మాణ రంగంలో పని చేయనున్న 18నుంచి45 వయస్సు కల్గిన వారికి డ్రెస్సులు, హెల్మెట్స్ బ్యాగ్స్, పెన్నులు నోటు బుక్స్ వస్తువులను ఉచితంగా అందించి, 15 రోజుల వృత్తిపరమైన నైపుణ్య అబివద్ధి శిక్షణను గురువారం మండలంలోని చాగల్ గ్రామంలో రైతు వేదిక నందు శిక్షణ ప్రారంభించారు. కార్మికులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు, జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పోగుల సారంగపాణి కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్లు గోపాల్, స్నేహలత, భాస్కుల విక్రమ్, మాదిరెడ్డి రాఘవరెడ్డి. భాస్కుల సమ్మయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు పొన్న రాజేష్, అన్నెపు అనిల్, భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి యాట యాదగిరి, పొన్న వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

పదవులు శాశ్వతం కాదు ప్రజాసేవే ముఖ్యం

జిల్లా సర్పంచుల పారం అధ్యక్షులు పోకల శివకుమార్ గుప్తా

నవతెలంగాణ-రఘునాథపల్లి



పదవులు శాశ్వతం కాదని ప్రజా సేవ ముఖ్యమని రఘునాథపల్లి గ్రామ అభివద్ధి కోసం రాజకీయాలకు పనిచేశానని తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటాను అని రఘునాథ పెల్లి గ్రామ సర్పంచ్ జిల్లా సర్పంచుల పారం అధ్యక్షులు పోకల శివకుమార్ గుప్తా అన్నారు. గురువారం స్థానిక కమిటీ హాల్ వద్ద సర్పంచ్ తో పాటు ఉపసర్పంచి, మెంబర్లను మెమెంటో అందజేసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి కవిత అధ్యక్షత వహించగా శివకుమార్ మాట్లాడుతూ పదవి లేకున్నా ప్రజా సేవ చేయడం అదష్టంగా భావించి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. జనగామ జిల్లాలోని రఘునాథపల్లి గ్రామాన్ని అభివద్ధి పథంలో మొదటిస్థానంలో ఉండే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. తన ఐదేళ్ల పాలల్లో తనకు సహకరించిన అధికారులకు పాలకవర్గానికి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఉషా రవి, ఉప సర్పంచి యాదరాములు, వార్డు సభ్యులు నరేష్ నాగేషు కడారి నాగేషు, అనసూర్య, పట్టణ వైశ్య సంఘం అధ్యక్షులు కూరెళ్ల పెద్ద ఉపేందర్ గుప్తా చిరంజీవి, నాగన్న, గందే శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

10/10 జీపీఏ విద్యార్థికి అవార్డు : తహసీల్దార్

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలం పరిధిలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి యందు 10/10 ప్రతిభ కనబరిచిన ఒక విద్యార్థికి పదివేల రూపాయల క్యాష్ అవార్డును ఇస్తానని తహశీల్దార్ వినయలత ప్రకటించారు.గురువారం మం డల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఫోరం లింగాల గణపురం మండలం ఆధ్వర్యంలో సాంఘిక శాస్త్ర టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. మండలంలోని అన్ని పాఠశాలల నుండి పాఠశాల స్థాయిలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన పదవ తరగతి విద్యార్థుల నుండి ముగ్గురు విద్యార్థులు మండల స్థాయి పోటీలలో పాల్గొన్నారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు మారోజు మల్లికార్జున్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సమా వేశంలో తహసిల్దార్ పి వినయలత మాట్లాడుతూ సాంఘిక శాస్త్రంలో టాలెం ట్ టెస్ట్ నిర్వహించడం మంచి సంప్రదాయమన్నారు. అనంతరం మండల నోడల్ అధికారి పి విష్ణుమూర్తి మాట్లాడుతూ సాంఘిక శాస్త్రం వ్యక్తి సంపూర్ణ వికాసానికి తోడ్పడుతుందని అన్నారు. అనంతరం బహుమతులు ప్రదానం చేశారు. వారికి 3వ తేదీన జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ లో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో ఎం పద్మ, కొండబోయిన రాములు, నాగరాజు, శ్రీనివాస చారి నరేంద్ర యాదవ్, సుజాత రమణ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి టాలెంట్ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-బచ్చన్నపేట



సాంఘిక శాస్త్రం మండల స్థాయి పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు టాలెంట్ టెస్టు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల బచ్చన్నపేటలో మండల కన్వీనర్ గట్టు రామచంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల నోడల్ ఆఫీసర్ డివిఎల్ఎస్ మూర్తి హాజరయ్యారు. ఇంగ్లీష్ మీడియంలో ఎం వరుణ్ తెలంగాణ ఆదర్శ పాఠశాల, డి వరుణ్ జెడ్పిహెచ్ఎస్ ఇటుకలపల్లి,జి సమీరా తెలంగాణ ఆదర్శ పాఠశాల, తెలుగు మీడియంలో జి వినయ్ జడ్‌పి.హెచ్.ఎస్ సాల్వపూర్, బి దివ్య సాల్వపూర్,బి భవ్యశ్రీ జడ్పిహెచ్ఎస్ పడమటి కేశవాపూర్, అలాగే ప్రైవేటు స్కూళ్లకు సంబంధించిన ఇంగ్లీష్ మీడియంలో కే భబిత వాణి హై స్కూల్, జి రాజేశ్వరి శ్రీ రామకష్ణ హై స్కూల్,వి సుశాంత్ బిషప్ తుమ్మ బాల హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారనీ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను డీవీఎల్ఎస్ మూర్తి అభినందించారు. మండలంలోని వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నియామకాలు చేపట్టాలని కలెక్టరేట్ ఎదుట వీఆర్ఏల వారసుల ధర్నా

నవతెలంగాణ-జనగామ



జీఓ 81, 85 ప్రకారం 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏ వారసులకు త్వరితగతిన నియమాక ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక కలెక్టరేట్ ఎదుట వారు ఆందోళన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా 61 ఏళ్లు నిండిన వీఆర్ఏల వారసులు చింత శివ, చెప్యాల మహేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వీఆర్ఏలను రెగ్యులర్ చేస్తూ కారుణ్య నియామకాల కోసం జీవో ఎంఎస్ 81, 85 తీసుకోవచ్చిందన్నారు. దీని ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 3797 మంది 61 సంవత్సరాలు పైబడిన వారు ఉన్నారన్నారు. వీరికి వారి వారసుల నియామకం కోసం జీవో జారీ చేశారన్నారు. ఆ జీయో ప్రకారం 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల వారసులకు నియామక పత్రాలు అందజేయాలని కోరారు. ఐదు నెలలుగా తమకు జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వీఆర్ఏల వారసులందరికీ నియామకం చేపట్టాలని కోరారు. అంతకుముందు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ సూపరింటెండెంట్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల వారసులు రవి, అశోక్, బాలరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలకు ప్రహరీ నిర్మించాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-పాలకుర్తి

మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రహరీ గోడ కూలి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఎవరు పట్టించుకోవడం లేదని, ప్రహరీ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరుతూ గురువారం తహసీల్దార్ తీరందాస్ వెంకటేశంకు కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యువజన సంఘం నాయకులు కామారపు సునీల్, ఆకుల నాగరాజు, గాంధారి శ్రీనివాసులు మాట్లాడుతూ బాలికల గురుకుల పాఠశాలకు భద్రత కోసం ప్రహరీ గోడ ను ఏర్పాటు చేసినప్పటికీ ప్రహరీ గోడ కూలిపోవడంతో గురుకుల పాఠశాలలోకి పందులు, కుక్కలు, విషపురుగులు ప్రవేశిస్తున్నాయని తెలిపారు. పాఠశాల ఆవరణలో పరిసరాల పరిశుభ్రత కొరవడిందని తెలిపారు. ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు చేపట్టి విద్యార్థులకు రక్షణ కల్పించే విధంగా దష్టి పెట్టాలని సూచించారు.



కాంగ్రెస్ పాలనలో ప్రజలకు మేలు : శ్రీరాములు

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్

కాంగ్రెస్ పాలనలో ప్రజలకు మేలు జరుగుతుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగరబోయిన శ్రీరాములు అన్నారు. గురువారం మండలంలోని చాగల్ గ్రామానికి బస్ షెల్టర్ మంజూరీ సందర్భంగా గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇన్‌చార్జీ సింగపురం ఇందిర చిత్రపటాలకు జిల్లా నాయకులు కుందూరు వెంకట్ రెడ్డితో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు నెలలు కాకముందే కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు హాస్యాస్పదం అన్నారు. ప్రజాపాలనలో ప్రజల సమస్యలు త్వరిత గతిన పరిష్కారవుతాయని అన్నారు. కేసీఆర్ పాలనలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిన తీరు వాస్తవం కాదా అని ప్రశ్నించారు. దళిత బంధు, డబల్ బెడ్ రూం ఇండ్లు, మూడెకరాల భూమి ఇలా చెబుతూ పోతే ప్రజల్ని మోసం చేసినది బీఆర్ఎస్ పార్టీయేనని అన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు కాసాని బొందయ్య, లీగల్ సెల్ నియో జక వర్గ నాయకులు గద్దె అనిల్ కుమార్, మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, కిసాన్ సెల్ నాయకులు సింగపురం వెంకటయ్య, ఐలపాక శ్రీనివాస్, మారపాక వసంత్, చేపూరి రాజశేఖర్, మల్లికార్జున్, గ్రామ శాఖ అధ్యక్షుడు చేపూరి కుమార్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



'జీవితాంతం ప్రజల సేవ కోసమే...'

నవతెలంగాణ-బచ్చన్నపేట

పది సంవత్సరాలు గ్రామ అభివృద్ధికి కృషి చేశానని సర్పంచులు శివరాత్రి కవిత రాజనర్సు, మీస ఆయిలు మల్లు అన్నారు. బచ్చన్నపేట మండలం బండ నాగరం పాలకవర్గానికి సర్పంచ్ శివరాత్రి కవిత రాజనర్సయ్య,ఉప సర్పంచ్ బత్తిని రాజలింగం గౌడ్, వార్డు సభ్యులకు, సెక్రెటరీ భరత్ కిషోర్ విద్యుత్,లైన్మెన్, నరసింహారెడ్డి, ప్రధానోపాధ్యాయులు,లక్ష్మయ్య,అంగన్వాడి రజిత, ఏఎన్ఎం ప్రణీత, ఆశ వర్కర్ అనిత వీవో బాల లక్ష్మి, సీఏలు ప్రసన్న సుష్మను గురువారం సన్మానించారు. ఎమ్మెల్యే స్పెషల్ గ్రాంట్స్ రూ.5లక్షలు, ఎంపీపీ నిధుల కింద రూ.5 లక్షలు అండర్ డ్రైనేజ్ పనుల అభివృద్ధికి మంజూరు అయ్యాయి అని తెలిపారు. తమకు రాజకీయంగా అవకాశం కల్పించినందుకు గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజాసేవలో ప్రజలకు సేవలు అందిస్తానని అన్నారు. అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. బోన కొల్లూరు గ్రామ సర్పంచ్, పాలకవర్గాన్ని సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణంరాజు, కొప్పురపు శ్రీనివాస్ రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్, పల్లపు రామకష్ణ, ఎల్లా చంద్రారెడ్డి, మానేపల్లి బలరాం, రాపెల్లి చక్రపాణి,జంగిలి స్వామి మనే పల్లి రమేష్, గూడెంలో ప్రభాకర్, తదితరులుపాల్గొన్నారు.

పాలకుర్తిలో పాలకవర్గం పదవీ విరమణ

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి గ్రామ పంచాయతీ పాలక వర్గానికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఐదేళ్ల పంచాయతీ పాలకవర్గం పదవీకాలం విజయవంతంగా ముగియడంతో గురువారం పాలకుర్తి గ్రామపంచాయతీలో సర్పంచ్ వీరమనేని యాకాంతరావు తో పాటు ఉపసర్పంచ్ తరాల చంద్రబాబు, వార్డు సభ్యులను, కో ఆప్షన్ సభ్యులను ఘనంగా సన్మానించి మెమొంటోలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచు, ఉపసర్పంచు, పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో చేసిన అభివద్ధి తృప్తినిచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటాచారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామ పాలకవర్గంకు సన్మానం

నవతెలంగాణ-దేవరుప్పుల



పదవీ విరమణ మహోత్సవ సందర్భంగా దర్మపురం సర్పంచ్ బజ్జూరి అశోక్, గ్రామపాలక వర్గ సభ్యుల వారి అనుభవాలను పంచుకోగా, గ్రామస్థులు వారిని అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బందెల లక్ష్మణ్, వార్డు సభ్యులు నర్ర నర్సమ్మ యాదగిరి,తాళ్ళపల్లి నవీన్, సంగి రేణుకా కుమార్,వంగాల యాకయ్య, దౌపాటి మైసమ్మఅయిలయ్య ,చిత్తలూరి నాగరాజు,కన్నెబోయిన అనితమహేశ్, పంచాయతీ కార్యదర్శి అమరేందర్ పిఎసిఎస్ డైరెక్టర్ సతీష్,గ్రామ కమిటీ అధ్యక్షుడు దేవరాజు మరియు గ్రామస్థులు వెంకన్న, యాకయ్య, కొమురయ్య సైదులు, శేఖర్,యాదయ్య,మల్లయ్య,ఎల్లయ్య సురేష్, మోహన్ లాల్,సిబ్బంది సోమన్న,సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలి

తెలంగాణ సోషల్ ఫోరం మండల కన్వీనర్ ఉప్పలయ్య

నవతెలంగాణ-పాలకుర్తి



విద్యార్థిని, విద్యార్థులకు చదువుతోపాటు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ సోషల్ ఫోరం మండల కన్వీనర్ బల్గుల ఉప్పలయ్య సూచించారు. గురువారం మండల కేంద్రంలో గల ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సాంఘిక శాస్త్ర టాలెంట్ పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకుర్తి ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఓరుగంటి రమేష్ తో కలిసి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమాజం పట్ల అవగాహన పెంచుకొని పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. సాంఘిక శాస్త్రం టాలెంట్ టెస్టులు విద్యార్థులకు దోహదపడతాయని అన్నారు. చరిత్రలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థిని, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే టాలెంట్ టెస్టులను నిర్వహిస్తున్నామని అన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం : కొన్నే సర్పంచ్

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని కొన్నే గ్రామంలో వైకుంఠ ధామం, ఓఎచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంక్, అంతర్గత సీసీ రోడ్‌లను గురువారం సర్పంచ్ వేముల వెంకట్ గౌడ్ ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ వెంకట్, ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి, వార్డ్ సభ్యులు కుందారపు దశరథ,వసుల ఎల్లమ్మ,జవ్వాజి నరసింహులు. తాతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్స్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులను సర్పంచ్ శాలువాలతో సత్కరించారు. 5సంవత్సరాల కాలంలో గ్రామ అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని, సహకరించిన ప్రతిఒక్కరికి సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. ఎప్పుడు ప్రజల కోసమే గ్రామ అభివద్ధి కోసమే గ్రామ సర్పంచిగా సేవలు అందించడంతో సర్పంచును పలువురు అభినందించారు.

గ్రామపంచాయతీ పాలకవర్గాలకు వీడ్కోలు

నవతెలంగాణ-పాలకుర్తి



గ్రామపంచాయతీ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యుల పదవీకాలం ముగియడంతో గురువారం గ్రామ పంచాయతీ కార్యదర్శులతో పాటు గ్రామస్తులు గ్రామపంచాయతీ పాలకవర్గాలకు వీడ్కోలు పలికారు. మండలం లోని దుబ్బ తండా ఎస్సీ, టి ఎస్ కే తండా సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పం చులు ధారావత్ బాలు నాయక్, భూక్య యాకూబ్ నాయక్, ఉప సర్పంచులు బానోతు కిషన్ నాయక్, గుగులోతు దేవా నాయక్ లు మాట్లాడుతూ గత ప్రభుత్వం తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలు గా గుర్తించడంతో ప్రజాసేవ చేసేందుకు ప్రజలు ఈ అవకాశాన్ని కల్పించారని తెలిపారు. ఎన్నో ఒడిదుడుకుల మధ్య ప్రజలకు సేవలందించడం తృప్తిగా ఉందని అన్నారు. పదవులు ముగిశాయనే బాధ ఉన్నప్పటికీ ప్రజల మధ్య ఉంటామని తెలిపారు. పదవులు శాశ్వతం కాదని, ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలని దర్దేపల్లి ఎంపీటీసీ మంద వీరలక్ష్మి సోమయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు గూడ రమ్య, సాంబరాజు, ఆయా గ్రామస్తులు ధారావత్ రమేష్, బానోతు రమేష్, వాసు తదితరులు పాల్గొన్నారు.



రెయిన్ బో యూత్ చేయూత

నవతెలంగాణ-తరిగొప్పుల

మండల పరిధిలోని అక్క రాజు పల్లి గ్రామానికి చెందిన చింతల పోశయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబాన్ని గ్రామానికి చెందిన రైన్బో యూత్ అసోసియేషన్స్ అధ్యక్షుడు అంకం. రాజు ఆధ్వర్యంలో గురువారం మూర్తిని కుటుంబాన్ని యూత్ సభ్యులు పరామర్శించారు. 25 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను మృతుడి భార్య కుమారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రవి గౌడ్,అనూప్, రాజు గౌడ్,తరుణ్,అక్తర్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
శుక్రవారం | ఫిబ్రవరి 02, 2024 | www.navatelangana.com

ఉత్తమ ఫలితాలుసాధించాలి : అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్ టొప్పో



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్ టొప్పో అన్నారు. గురువారం మండలంలోని కలవలమోడల్ స్కూలును ఎమ్మెల్యే మురళీనాయక్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని దిశగా మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు.విద్యార్థులకు కావలసిన సౌకర్యాలను పూర్తిస్థాయిలో కల్పించేందుకు కృషి చేస్తామన్నారు ఈ సందర్భంగా ఏడవ, పదవ తరగతుల విద్యార్థుల ప్రతిభ సామర్థ్యాలను గుర్తించేందుకు పాఠ్య పుస్తకాలలోని పాఠ్యాంశాలపై పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. తల్లిదండ్రులతో మాట్లాడి వసతులు కల్పనపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామన్నారు. విద్యాశాఖ అధికారి రామారావు, పాఠశాలల పర్యవేక్షణ అధికారి విజయ కుమారి మండల నోడల్ అధికారి జగన్మోహన్ రెడ్డి ఎంపీటీసీ అశోక్ రెడ్డి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగాఎదగాలి : ఏపీఎం



నవతెలంగాణ-మరిపెడ

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకా లతో మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థిక అభివద్ధికి ఎదగాలని మండల సమైక్య సంక్షేమ అధికారి బాలోతు రాము లు గురువారం ఎఫ్ఎంఎం, ఎస్ఎస్ సోషల్ సర్వీస్ సొసైటీ మండల ఫీల్డ్ కో-ఆర్డినేటర్ నిరుడు శిరీష అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఏపిఎం రాములు పాల్గొన్నారు. మహిళా సంక్షే మానికి గ్రామ సంఘాల ద్వారా రుణాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఫీల్డ్ కోఆర్డినేటర్ శిరీష మాట్లాడుతూ బాలికలకు బాల్య వివాహాలు చేయకూడదని చట్టరీత్యా నేరమని మహిళలకు సూచించారు. అపరిచిత వ్యక్తుల ప్రవర్తన పట్ల ఏమాత్రం అనుమానం ఉన్న ఫిర్యాదు చేయాల న్నారు. టోల్ ఫ్రీ నెంబర్ 100,1098,1930, మహిళా రక్షణ కోసం సమాచారంఅందించాలన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గాబాయి మండల సమైక్య సంఘం సీసీలు మంగమ్మ, రుక్మిణి, నాగిరెడ్డి, ఆడిటర్ దామోదర్, ఎంసీపీ రజిత ఉన్నారు.

విజిలెన్స్ అధికారుల దాడితో మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం



నవతెలంగాణ-గార్ల

విజిలెన్స్ అధికారుల దాడులతో మనస్తాపం చెంది ఓ వ్యక్తి పురుగుల మందు తాగిన సంఘటన మండలంలో గురువారం చోటు చేసుకుంది. బాధితుడి భార్య శారదా తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మర్రిగూడెం పంచాయతీ చిన్న సరిహద్దు తండాకు చెందిన తన భర్త బానోత్ వీరన్న వాటర్ ప్లాంటు నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు.ప్లాంట్ కు పెట్టిన మీటర్ రిడింగ్ ప్రకారం జనవరి 27న రూ.10 వేల బిల్లు చెల్లించగ, మరలా గురువారం ఉదయం 11 గంటల సమయంలో అక్రమంగా విద్యుత్ చౌర్యంకు పాల్పడుతున్నాడని వీరన్న ఇంటికి వచ్చిన విజిలెన్స్, విద్యుత్ అధికారులు బిల్లు కట్టాలని ఒత్తిడి చేయడంతో మనస్తాపంతో పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. పురుగుల మందు వీరన్నను కుటుంబ సభ్యులు హుటాహుటిన స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించగా ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రయివేట్ ఆస్పత్రికి తరలించిట్లు తెలిపారు.తన భర్త బకాయిల ఒత్తిడి తెచ్చి పురుగుల మందు త్రాగడానికి కారణమైన సంబంధిత అధికారుల పై చర్యలు తీసుకోవాలని పోలీసు స్టేషను లో పిర్యాదు చేసినట్లు వీరన్న భార్య శారద చెప్పారు. ఈ విషయమై విజిలెన్స్ ఎడి నాగరాజు ను వివరణ కోరగా వీరన్న ఆక్రమంగా విద్యుత్ చౌర్యం చేస్తున్నాడని వరంగల్ కార్యాలయం లో గ్రామస్తులు కొందరు ఫిర్యాదు చేయగా ఉదయం పరిశీలన కు వెళ్ళి న క్రమంలో బాధితుడు పురుగుల మందు త్రాగడానికి యత్నం చేస్తుండగా అడ్డుకుని హాస్పిటల్ కు తరలించామని చెప్పారు.బాధితుడు వీరన్న రూ.56 వేలు విద్యుత్ బకాయిలు ఉన్నట్లు విద్యుత్ ఎఈ మహేందర్ బాబు చెప్పారు.

అంజనేయ స్వామి ఆలయంలో హుండీ చోరి



నవతెలంగాణ-గార్ల

మండల పరిధిలోని రాజు తండ పంచాయతీ పరిధిలోని వడ్ల అమత తండాలో అంజనేయస్వామి ఆలయం లో హుండి చోరికి గురైనట్లు ఎస్సై జీనత్ కుమార్ గురువారం పేర్కొన్నారు. ఎస్సై జీనత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వడ్లమత తండాలో గ్రామ సమీపంలో ని అంజనేయ స్వామి ఆలయం లో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు హుండిని చోరి చేసి హుండిలో ఉన్న రూ.10వేలను అపహరించుకుని పోయారని చెప్పారు. చోరి చేసిన హుండిని దుండగులు రోడ్డు ప్రక్కన పడి వేయడంతో గమనించిన స్థానికులు ఎస్సైకి సమాచారం ఇవ్వగా గురువారం చోరి జరిగిన దేవాలయాన్ని పరిశీలించారు. గ్రామ పెద్ద బానోత్ గోవింద్ పిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తూముకు మరమ్మత్తులు చేపట్టాలి

నవతెలంగాణ-గార్ల

మండలంలోని గోపాలపురం రెవిన్యూ పరిధిలో ఉన్న ముత్తి కుంట చెరువు తూముకు తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని రైతులు రూనవల్ వీరన్న, సైదులు కోరారు. ముత్తికుంట చెరువు కు ఉన్న తూము మరమ్మత్తు లకు గురికాగా ఆయకట్టు రైతులు వినతి మేరకు గురువారం ఐబి ఎఈ వంశీ తూము ను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ చెరువు నిర్మాణం చేసి కొన్ని వందల సంవత్సరాలు గడుస్తుందని చెరువు తూము పూర్తిగా పగిలిపోగ మిషన్ కాకతీయ పనుల క్రింద పాత తూముని తీసివేసి కొత్తగా నాశరకంగా నిర్మాణం చేయడం వల్ల అది పూర్తిగా పాడవడం వల్ల చెరువులో ఉన్న నీళ్ల వధాగా కిందికి వెళ్ళిపోతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. సాగు నీరు వధాగా పోవడం తో చెరువు కింద ఉన్న పొలాలు కు నీళ్ల సరిపోక పోవడం, వ్యవసాయ బాయి బోరు లో జలలు తగ్గడంతో రైతులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని అందోళన వ్యక్తం చేశారు. తూము పగిలి పోయి నాలుగు సంవత్సరాలు అవుతుందని తూము ని పరిశీలించి నిర్మాణం చేపట్టాలని కోరగా పరిశీలనకు వచ్చిన ఇరిగేషన్ ఏఈ వంశీ రైతులు వినతి పత్రం అందించారు.వినతి పత్రం అందించిన వారిలో రాజేష్, మోహన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

గెజిటెడ్ అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షులుగా చంద్రబాను



నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ (బంగ్లా) ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు అధ్యాపకులుగా పని చేస్తున్న దారావత్ చంద్రభాను మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు ఎస్సీ ,ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బరిగెల నారాయణ ప్రకటించా రు. ఈ సందర్భంగా దారావత్ చంద్రభాను విలేకరులతో మాట్లాడు తూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశ యాలకు అనుగుణంగా ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమం కోసం, వారి స మస్యల కొరకు,వారి అభివద్ధి కొరకు,ఎస్సీ ఎస్టీ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తన వంతు కషి చేస్తానని తెలిపారు. అంబేద్కర్ ఆనాడే ఆలోచించి , సమాజం లో గౌరవంగా, ఉన్నత స్థానంలో నిలవాలని ఆ శించిన ఆయన ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ ,ఎస్టీల ఎదుగుదలకు నా వంతు తోడ్పటును అందిస్తానని పేర్కొన్నారు. నా పట్ల విశ్వాసం ఉంచి మాకు జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులుగా నియమించిన రాష్ట్ర అధ్య క్షులు, రాష్ట్ర కార్యదర్శి గొంటి రవి, ఉపాధ్యక్షులు కర్నాకర్, ఉమ్మడి జిల్లా కార్యదర్శి రాజేశ్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పంచాయతీలకు ప్రత్యేక అధికారులు

నవతెలంగాణ-పెద్దవంగర

సర్పంచుల పదవి కాలం ముగియడంతో గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులు నియమించింది. చిన్నవంగర, వడ్డెకొత్తపల్లి గ్రామాలకు ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, అవుతాపురం, ఉప్పెరగూడెం గ్రామాలకు తహశీల్దార్ వీరంగటి మహేందర్, పెద్దవంగర, రెడ్డికుంట తండా, ఎల్బీ తండాలకు ఎంపీఓ సత్యనారాయణ, చిట్యాల, బావోజీ తండా, బీసీ తండాలకు మిషన్ భగీరథ ఏఈఈ యాకూబ్ పాషా, పోచంపల్లి, పడమటి తండాలకు పీఆర్,ఆర్డీ ఏఈఈ దయాకర్, కొరిపల్లి, మోత్య తండాలకు నీటిపారుదల ఏఈఈ స్వాతి, గంట్లకుంట, కాన్వాయిగూడెం గ్రామాలకు నీటిపారుదల ఏఈఈ లక్ష్మీ, రామచంద్రు తండాకు గెజిటెడ్ హెచ్ఎం బుధారపు శ్రీనివాస్, బొమ్మకల్ గ్రామానికి గెజిటెడ్ హెచ్ఎం విజయ్ కుమార్, రాజామాన్ సింగ్ తండాకు గెజిటెడ్ హెచ్ఎం కళాధర్, పోచారం గ్రామానికి గెజిటెడ్ హెచ్ఎం శేషావల్లి నియామకం అయినట్లు గురువారం ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.

ఫిబ్రవరి 16 సమ్మెను జయప్రదం చేయండి : సీఐటీయూ



నవతెలంగాణ-మహబూబాబాద్

కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తుందని వాటికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగాసీఐటీయూ, జాతీయ కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, జాతీయ బ్యాంకుల యూనియన్లు ఆధ్వర్యంలో జరుగు ఫిబ్రవరి 16 దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మె జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు పిలుపునిచ్చారు. గురువారం సిఐటియు అనుబంధం పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ విస్తృత సమావేశం వజ్రం రవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాజు మాట్లాడుతూ 2014 జూన్ నుండి అధికారులకు వచ్చినటువంటి ఎన్డీఏ కూటమి బిజెపి పాలక పక్షం ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని కనీస వేతనాలు ఇవ్వడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పినటువంటి వాగ్దానం తుంగలో తొక్కిందని ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలను ఊడబెరికినదని ఈ కాలంలో కొన్ని లక్షల ఉద్యోగాలను తీసివేసినదని విమర్శించారు. నిత్యవసర వస్తువుల ధరలు పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడంతో కార్మికులు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఫిబ్రవరి 16 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయటంలో యావత్ ప్రజలు మొత్తం పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కుంటా ఉపేందర్, యూనియన్ కార్యదర్శి నూనె శ్రీనివాస్, పులిపాక నాగరాజు, కందుకూరి రాంబాబు, అంబాల శ్రీనివాస్, రాయకంటి సాంబమూర్తి లు పాల్గొన్నారు.

ఆల్ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో...

దేశవ్యాప్తంగా ఈనెల 16న నిర్వహించే కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని మహబూబాబాద్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న కోరారు. గురువారం వ్యవసాయ మార్కెట్లో హమాలి కూలి మేస్త్రీల సమావేశం గుట్టయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాగన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ 16 న జరిగే దేశ వ్యాప్తసమ్మెను జయప్రదం చేయాలని ఆయన కోరారు. హమాలీ కార్మికులు కనీస వేతన 26 వేలు ఇవ్వాలని 50 సంవత్సరలు దాటినా వారికి నెలకు 10000 వేలు పింఛన్ సౌకర్యం కల్పించాలని అదేవిధంగా బీమా సౌకర్యం కల్పించాలని వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు అనంతరం మెమోరానడం వావ్యసాయ మార్కెట్ సెక్రెటరీ వినతి పత్రం కి ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమం లో గుట్టయ్య, వెంకన్న, రవి, కాంతి, సేవ్య లక్ష్మణ్, నవీన్, ఐలయ్య, నాగమ్మ, బాలు, లచ్చు, హరి, మాన్ని తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలపై సంతకాల సేకరణ : కుంట ఉపేందర్

బయ్యారం : కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు, వైఫల్యాల పై విస్తతంగా ప్రచారం నిర్వహించి సంతకాలు సేకరించనున్నట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని వేజెళ్ళ సైదులురావు భవనంలో వెన్ను మోహన్ అధ్యక్షతన జరిగిన సిఐటియు మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ..బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయిన కార్మిక, రైతాంగ, వ్యవసాయ కూలీల, సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించలేదని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లు తెచ్చి కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికిందని తెలిపారు.

కనీస వేతనం 26 వేలు నిర్ణయించడానికి అంగీకరించడం లేదని, సమ్మె హక్కు కాలరాస్తూ, పిఫ్, ఇఎస్ఐ, వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేయడమే గాక పెట్టుబడిదారుల లాభాల కోసం 12 గంటల పని విధానాన్ని అమలులోకి తెస్తూ శ్రమ దోపిడికి పాల్పడుతుందని విమర్శించారు. వ్యవసాయ కూలీలకు జీవనాధారంగా ఉన్న గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ తగ్గించారని, కేంద్ర ప్రభుత్వ స్కీంలకు ప్రభుత్వం నిధుల కోత పెడుతున్నదని వివరించారు. రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర చెల్లిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని, పేదరికం, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి ప్రధాన సమస్యలను బిజెపి ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు.

బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఫిబ్రవరి 16 న జరిగే కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ లో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, గుగులోత్ ఝాన్సీ, రాము, రవి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్‌ను నియంత్రించాలి : మున్సిపల్ కమిషనర్



నవతెలంగాణ-తొర్రూరు

సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ ను నియంత్రించాలని మున్సిపల్ కమిషనర్ పి సరస్వతి అన్నారు. గురువారం మున్సిపల్ అధికారులు తొర్రూర్ పరిధిలోని పలు షాపులో తనిఖీలు నిర్వహించి ప్లాస్టిక్‌ను జప్తు చేసి జరిమానాలు విధించామ న్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భావితరాలకు నివాసయోగ్యమైన పరిసరాలను అందించేందుకు కృషి చేయాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని వీలైనంత తగ్గించాలని ప్లాస్టిక్ వ్యర్థాలతో పరిసరాలు, గాలి, నీరు కలుషితమవుతాయని వ్యక్తం చేశారు. పట్టణ ప్రజలందరూ ప్లాస్టిక్ వినియోగాన్ని విధిగా తగ్గించాలని అన్నారు. గురువారం సిబ్బందిచే కమర్షియల్ కాంప్లెక్స్, ఎల్ వై ఆర్ రోడ్ లోని పలు షాపులపై రైడింగ్ నిర్వహించి 10కేజీల ప్లాస్టిక్కు జప్తు చేసి 1000 రూపాయలు జరిమానా విధించామన్నారు. మెయిన్ రోడ్డు పైన ఇష్టాను రీతిగా చెత్త వేస్తున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్ యజమానికి 500 రూపాయలు జరిమానా విధించామన్నారు. ప్రాపర్టీ టాక్స్, ట్రేడ్ లైసెన్స్ ను ఆన్లైన్ ద్వారా చెల్లించి మున్సిపాలిటీ అభివద్ధికి సహకరించగలరని అన్నారు. ఎవరైతే ప్రాపర్టీ టాక్స్, ట్రేడ్ లైసెన్స్ పట్ల నిర్లక్ష్యం వహిస్తారో వారిపై మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రతి ఒక్కరు తడి, పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ బండికి అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాజు, వార్డ్ ఆఫీసర్స్ పట్టాభి, రాంబాయి, బెత్తం వెంకన్న, కిరణ్, ప్రభాకర్, సుధాకర్, రాము, నవీన్, లావణ్య, ఉపేంద్ర, రేణుక, బిల్ కలెక్టర్లు వెంకట్రాం నరసయ్య, శంకరు, వెంకన్న, ప్రశాంత్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

మోడల్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలం కాల్వల గ్రామంలోని ప్రభుత్వ టీస్ మోడల్ స్కూ ల్, కాలేజ్ హాస్టల్ ఆకస్మిక తనకి మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ మురళి నాయక్ నిర్వహించారు. తరగతి గదులను, విద్యార్థులను వారి సమస్యలని తెలుసుకున్నారు. స్కూల్లో అన్ని వసతులు కల్పిస్తామన్నారు. స్నేహ పూర్వకంగా స్నేహ భావంతో కలిగి విద్యా ర్థులతో ఉండాలని వారికి అర్థమయ్యేరీతిలో పాఠాల ను చెప్పాలని విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తప్పని స్కూల్ , కాలేజీ యజమాని యానికి హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు, మాజీ పిఎసిస్ చైర్మన్ బండారు వెంకన్న,జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి,బండారు దయాకర్,ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అల్లం గణేష్,ఎంపీటీసీ అశోక్ రెడ్డి,తారల సుధాకర్,ఎండీ నవాజ్ అహ్మద్,ఎండీ తజ్జొదిన్,గండి శ్రీనివాస్, బొడ విక్కి, పెద్దగోని రవి, అనంత రాములు, దినేష్, ఆకుల సుధాకర్, కళ్లెం శ్రీను, సుధాకర్, బాలకష్ణ, రాకేష్, సమీర్, యశ్వంత్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

సెలవు మంజూరు చేయాలని కార్మికుల వినతి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలం ఏఐసిటియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్యేక హెూదా కార్యదర్శి అమరలింగేశ్వర రావు ఈ నెల 16 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో వ్యవసాయ మార్కెట్ కార్మికులైనటువంటి మేమందరం కూడా పాల్గొంటున్నందున వ్యవసాయ మార్కెట్ కుసెలవు ఇప్పించగలరనిసమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు కంచ వెంకన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము కార్మిక చట్టాలను నిర్వీర్యం చేయడంలో భాగంగానే నాలుగు లేబర్ కోడులుగా విభజించిందని కార్మిక అధికారులకు కార్మిక హక్కులను కాపాడడానికి తనిఖీలకు వెళ్లకుండా వారి అధికారాలను కట్టడి చేసిందని ఆయన అన్నారు.కార్మిక హక్కులను కాపాడుకోవడంలో భాగంగా కార్మిక చట్టాలను కాపాడుకోవడంలో భాగంగాకార్మికులందరూ సమ్మెలో పాల్గొంటున్నారని తెలియజేశారు.ఈ యొక్క సమ్మె నోటిస్ ఇవ్వడంలో పాల్గొన్నవారు దారావత్ వీరన్న, పయ్యావుల వెంకన్న, గుగులోతు లక్ష్మణ్ , వెంకన్న, మార్కెట్ అధికారులు గ్రేడ్ 3 రాజేంద్రప్రసాద్ మార్కెట్ గ్రేడర్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-గార్ల

భార్యాభర్తలు గొడవపడి మనస్పార్థంతో పురుగుల మందు సేవించి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ వ్యక్తి మతి చెందిన విషాద సంఘటన మండలంలో చోటుచేసుకుంది.ఎస్సై జీనత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అంకన్నగూడెం గ్రామానికి చెందిన ఇస్లా వత్ శ్రీను(48) అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా భార్య, భర్త ల మధ్య జరుగుతున్న గొడవల తో మనస్తాపం కు గురై ఈ నెల 29 న పురుగుల మందు సేవించగా, మహ-బాద్ లోని ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మతి చెందినట్లు తెలిపారు.

మృతుడి కుమారుడు ఇస్లావత్ వంశీ కల్యాణ్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జీనత్ కుమార్ తెలిపారు.

ఎస్ఎఫ్ఐ పోరాటానికి సీఎం స్టాలిన్ మద్దతు

నవతెలంగాణ-మరిపెడ

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా కమిటీ పిలుపుమేరకు తమిళనాడు రాష్ట్రంలో చెన్నైలో రాయపురం సెయింట్ పీటర్స్ గ్రౌండ్లో ఎస్ఎఫ్ఐ బహిరంగ సభ కు మహబూబాబాద్ జిల్లా నుంచి తరలి వెళ్లినట్లు తమిళనాడు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థుల పోరాటానికి తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మద్దతు ప్రకటించినట్లు ఎస్ఎఫ్ఐ నేత వీరబాబుతెలిపారు. ఈ సందర్భంగా వీరబాబుమాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న విద్యార్థి వ్యతి ంక విధానాలు వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్రాలకు ప్రైవేట్ యూనివర్సిటీలకు అనుమతులు ఇస్తున్నటువంటి విషయాన్ని ఎస్ఎఫ్ఐ వీరబాబు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేట్ యూనివర్సిటీలను తీసుకురావడం సరికాదని పేద విద్యార్థులకు ప్రభుత్వయూనివర్సిటీని లేకుండా పాలకులు చేయడం దురదష్టకరమన్నారు. అనంతరం చెన్నై చౌరస్తా నుండి గ్రౌండ్ వరకు ఆయన ప్రదర్శనగా బయలుదేరి బహిరంగ సభలో పాల్గొన్నారు.

'గావ్ ఛలో అభియాన్' విజయవంతం చేయాలి

నవతెలంగాణ-పెద్దవంగర

గావ్ ఛలో, బస్తీ ఛలో అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి రచ్చ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాము గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బొమ్మెరబోయిన సుధాకర్ యాదవ్ అధ్యక్షతన గావ్ ఛలో, బస్తీ ఛలో అభియాన్ కార్యక్రమంపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బీజేపీ పథకాలను గ్రామాల్లో క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు. నరేంద్ర మోడీని మూడోసారి ప్రధానిగా చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సాయిని ఝాన్సీ, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తలారి సోమయ్య, మండల నాయకులు జలగం ఆనంద్, ఉడత శ్యామ్, కట్టోజు భాస్కర్, జాటోత్ శంకర్, శ్యామ్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని బలోపేతం చేయాలి



నవతెలంగాణ-బయ్యారం

విద్యారంగాన్ని బలోపేతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి సామినేని మంగయ్య అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో జీ.వి రమణమ్మ అధ్యక్షతన టీఎస్ యుటిఎఫ్ మండల మహాసభ నిర్వహించడం జరిగింది. మండల కార్యదర్శి గంగావత్ వెంకన్న కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టగా, చర్చ అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంగయ్య ప్రసంగించారు. 10 జిల్లాలు ఉన్న రాష్ట్రాన్ని 33 జిల్లాలు చేసి ఆ మేరకు జిల్లా స్థాయి అధికారులను, పర్యవేక్షణ అధికారుల పోస్టులు మంజూరు చేయక గాలికి వదిలేస్తే విద్య బలో పేతం ఏ విధంగా అవుతుందని వారు ప్రశ్నించారు. కొఠారి కమిషన్ చెప్పినట్లు విద్యకు బడ్జెట్లో 20 శాతం నిధులు కేటాయించాలని వారు అన్నారు. 9 జిల్లాలకు మాత్రమే డీఈవోలు ఉన్నారని మిగతా జిల్లాల్లో ఇన్చార్జి వ్యవస్థ నడుస్తుందని, 612 మండలాలకు 17 మండలాలలో మాత్రమే ఎంఈఓలు ఉన్నారని, మిగతా చోట్ల గెజిటెడ్ హెడ్మాస్టర్లు 4, 5 మండలాలకు బాధ్యతలు అప్పగించి కాలం వెల్లదీస్తున్నారని వారు అన్నారు. అనంతరం టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా జీ.వి రమణమ్మ ఉపాధ్యక్షులుగా శ్రీను, బాలునాయక్, ప్రధాన కార్యదర్శిగా గంగావతి వెంకన్న, కోశాధికారిగా ఉప్పల శ్రీనివాస్, కార్యదర్శులుగా అరుణ, జ్యోతి, వెంకన్న, ఆడిటర్ గా కృష్ణమూర్తిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, లావణ్య, ధనమ్మ, సాధ్విమణి, శ్రీనివాసరావు, ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

ఐదేళ్ల పాలనకు తెర..!

- ముగిసిన సర్పంచుల పదవీకాలం
- ప్రత్యేక అధికారుల చేతికి పంచాయతీలు

నవతెలంగాణ-తొర్రూరు

గ్రామ పంచాయతీల సర్పంచ్ల పదవీకాలం గురువారంతో ముగుస్తుంది. నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఎన్నికలను ఇప్పట్లో నిర్వహించేందుకు సుముఖంగా లేకపోవడంతో ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలో 461 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గ్రామపంచాయతీలకు జనాభా, ఆదాయం ఆధారంగా జిల్లా, మండల స్థాయి గెజిటెడ్, నాను గెజిటెడ్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించారు.

ప్రత్యేక అధికారులకు పగ్గాలు.

సర్పంచులు తమ పదవీ కాలాన్ని పొడిగించాలని కొన్నాళ్లుగా కోరుతున్నారు. అయినా ప్రభుత్వం నుంచి స్పందన రాలేదు. చివరకు ప్రత్యేక అధికారులను నియమించింది. దీంతో అధికారుల ఆధ్వర్యంలో పాలన సాగనుంది. ప్రభుత్వ ఆదేశాలతో సర్పంచ్ల నుంచి రికార్డులు, డిజిటల్ కీలను అధికారులు స్వాధీనం చేసుకుంటున్నారు.

సర్పంచ్‌ల్లో ఆందోళన

పదవి కాలం ముగియడంతో సర్పంచుల్లో ఆందోళన నెలకొంది. గతంలో ప్రభుత్వ సూచనల మేరకు పలువురు సొంత నిధులు వెచ్చించి అభివద్ధి కార్యక్రమాలు చేపట్టారు. కుమ్మరి కొందరు అప్పులు చేసి మరీ పనులు నిర్వహించారు. ఈ బిల్లుల కోసం ఎదురు చూస్తుండగానే పదవీకాలం ముగిసింది. దీంతో కొత్త ప్రభుత్వం బిల్లులు ఇస్తుందా, ఏదో స్పష్టత లేక అయోమయంలో పడిపోయారు.

గ్రామాల్లో ప్రజాప్రతినిధులకు సన్మానం



నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలంలో ఐదు వసంతాలు తన పదవి కాలం పూర్తి చేసుకున్న సర్పంచులకు ఆ గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించి సత్కరించారు. గురువారం మండలంలోని బీచురాజుపల్లిలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించి సత్కరించారు. అంతేగాక వారికి జ్ఞాపకంగా మెమోటను అందించారు. ఇదే సందర్భంగా వెంకంపాడు, వాల్యా తండా, డిఎస్ఆర్ జండాల తండా, స్టేజి తండా, తదితర గ్రామాలలో సర్పంచులకు ఘనంగా వీడ్కోలు పలికి, వారిని శాలువలతో సత్కరించారు. బీచ్‌రాజుపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమానికి జిల్లాగ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, ఆ గ్రామ సర్పంచ్ నాతి కష్ణ, పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు, ఆ గ్రామ కార్యదర్శి, దొంతు లెనిన్, వెంకంపాడు లోని గ్రామ సర్పంచ్ తప్పట్ల ఉప్పలమ్మ వెంకన్న, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, తదితర గ్రామాలలో జరిగిన కార్యక్రమాలకు సర్పంచులు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు ఉపసర్పంచులు వార్డు సభ్యులు అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

ప్రజల సహకారంతోనే గ్రామాభివృద్ధి

తొర్రూరు రూరల్ : ప్రజల సహకారంతోనే గ్రామాభివద్ధి జరిగిందని అమ్మాపురం సర్పంచ్ కడెం యాకయ్య అన్నారు. ఐదు సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకోని పదవి విరమణ పొందుతున్న నేపథ్యంలో గురువారం మండలంలోని అమ్మాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి శ్రావణి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు సర్పంచ్ కడెం యాకయ్య మరియు పాలకవర్గానికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సర్పంచ్ గా ప్రజలు అధిక మెజారిటీతో తనను గెలిపించారని, ప్రజలే నా దేవుళ్లని అన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నానని గుర్తు చేశారు. మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో రూ.కోట్ల రూపాయల నిధులతో గ్రామంలో సీసీ రోడ్లు, వైకుంఠధామాలు, సీసీ కెమెరాలు, రైతు వేదిక, క్రీడా ప్రాంగణం, ప్రకతి వనాలు, అమ్మాపురం నుండి కంటాయాపాలెం వరకు బీటీ రోడ్డు, హెల్త్ సెంటర్, ఆలయాలతో పాటు గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి చేశానని తెలిపారు. అమ్మాపురం గ్రామ పంచాయతీ జిల్లా స్థాయిలో ఒకటి, మండల స్థాయిలో ఆరు అవార్డులకు ఎంపిక కావడం మన అదష్టమన్నారు. నాకు సహకరించిన మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పాలకవర్గం, గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజలకు ఈ సందర్భంగా కతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శుక్రవారం | ఫిబ్రవరి 02, 2024 | www.navatelangana.com

చదువు, జ్ఞానం తోనే సమస్యలకు పరిష్కారం

- కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-మహాదేవపూర్

విలువలు, జ్ఞానంతో కూడిన చదువు సకల సమస్యలకు పరిష్కారం అని కాటారం డీఎస్పి రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం మహాదేవపూర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. మహాదేవపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల అనేక విద్యా కార్యకలాపాలలో ముందున్నారని తెలిసి పాఠశాలను ఆయన సందర్శించారు. చదువు వివిధ రకాల సైన్స్ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. అనంతరం పోటీలల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు రూ.10వేల నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుచ్చిరెడ్డి, ఉపాధ్యాయులు అశోక్, మధు, మండల విద్యాధికారి ఎ దేవానాయక్, సర్పంచ్ శ్రీపతి బాబు, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ లకు ఘనంగా వీడ్కోలు సన్మానం

నవతెలంగాణ-మల్హర్‌రావు



సర్పంచ్‌ల పదవీకాలం నేటితో మునియనున్న నేపథ్యంలో మండలంలోని ఆన్ సాన్ పల్లి, కొండంపేట, కొయ్యుర్ సర్పంచ్ లు గుగులోత్ జగన్ నాయక్, అడ్డురి కుమార స్వామి, సిద్ది లింగమూర్తి లకు గురువారం గ్రామపంచాయతీల కార్యాలయాల్లో ఘనంగా వీడ్కోలు పలికి పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు,జెడ్పిటిసి కోమల, మాజీ ఎంపీపీ దూలం సులోచన,ఉప సర్పంచ్ స్వప్న, యాదవ సంఘం హడక్ కమిటీ నాయకులు. యాదస్త్రక్ష రామన్న యాదవ్, బోయిని రాజయ్య యాదవ్, కోడారి చిన్న మల్లయ్య యాదవ్, యాద%శీ%క్ష గట్టయ్య, రవి శంకర్ యాదవ్ పాల్గొన్నారు.

మేడారం జాతర పనుల్లో పంచాయతీరాజ్‌శాఖ పరుగులు

- యుద్ధ ప్రాతిపదికన పనుల నిర్వహణ
- ఫిబ్రవరి 10 వరకు పూర్తిస్థాయిలో పనులు పూర్తి
- మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ చొరవతో మరిన్ని అభివద్ధి నిధులు
- పంచాయతీరాజ్‌శాఖ ఈఈ అజయ్ కుమార్ వెల్లడి





నవతెలంగాణ-ములుగు

మేడారం జాతర ఆసియా ఖండంలోని అతిపెద్ద గిరిజన కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన జన జాతర. అయితే మేడారం జాతర పనుల్లో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరుగుతాయని జాతర పనులకు ముందస్తు ప్రణాళిక లేకుండానే అధికారులు ఆగ మేఘాల మీద పనులు జాతర దగ్గరికి వచ్చాక చేపడతారని అనేక విమర్శలు వినిపిస్తాయి అయితే పంచాయతీరాజ్ శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రత్యేక చొరవతో పంచాయతీరాజ్‌శాఖకు చెందిన పనులను ఇంజినీరింగ్ అధికారులు, గుత్తేదారులను పరుగులు పెట్టిస్తున్నారు.

మేడారం జాతర నిధుల్లో భాగంగా ప్రభుత్వం 75 కోట్ల రూపాయలను విడుదల చేయగా పంచాయతీరాజ్ శాఖకు 10.67కోట్ల నిధులను కేటాయించారు. వీటితోపాటు అదనంగా ఆలస్యంగా 1.12 కోట్ల నిధులను మంజూరు కి అను మతిం చారు. దీంతో అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసేందుకు రేయింబవళ్ల శ్రమిస్తు న్నారు. ఇప్పటికే 80 శాతానికి పైగా పనులు పూర్తికాగా మొదట టెండర్లు ప్రారంభించిన పనులు 4వ తేదీ వరకు పూర్తి అవుతాయని, ఆలస్యంగా గుర్తించి కేటాయించిన పనులు ఫిబ్రవరి 10 వరకు పూర్తి అయితాయని పంచాయతీరాజ్‌శాఖ ఈఈ అజయ్ కుమార్ నవతెలంగాణకు వివరించారు. పనులు పూర్తి నాణ్యతతో ఫిబ్రవరి 10 వరకు అన్ని పనులు పూర్తి చేసే విధంగా పని చేస్తున్నామని తెలిపారు.

చిన్న ఆలోచనతో శాశ్వత పరిష్కారం

మేడారం జాతరకు ఎన్నో మార్గాలు ఉన్నప్పటికీ మరిన్ని ప్రత్యామ్నాయ మార్గాలతో భక్తుల రాకపోకలకు వెసులు బాటు దొరుకుతుంది. ఇందులో భాగంగానే గతంలో రాఘ వపట్నం రోడ్డును పూర్తిస్థాయిలో ఉపయోగించుకునేవారు. అయితే గతంలో కురిసిన భారీ వర్షాల వల్ల బ్రిడ్జి కనెక్టివిటీ రెండువైపులా పూర్తిగా కొట్టుకుపోయింది. దీంతో ప్రత్యా మ్నాయ ఏర్పాట్లు చేయాలంటూ జిల్లా కలెక్టర్ పిఆర్ ఈఈ అజయ్ కుమార్‌ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. వాగులో నుండి రోడ్డు వేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అనుమతితో శాశ్వత నిర్మాణం కోసం పిఆర్ ఈఈ రూ.40 లక్షల అంచ నాలతో కొట్టుకుపోయిన రోడ్డును పూర్తిస్థాయిలో కనెక్టివిటీ కలిపేందుకు అంచనాలు సిద్ధం చేసి టెండర్‌కి వెళ్లారు. అయితే సదరు గుత్తేదారు 31.68 లెస్ తో టెండర్ వేసి 28 లక్షలతో సదరు పని పూర్తి చేసేందుకు అగ్రిమెంట్ చేసుకోగా కేవలం అతి తక్కువ కాలంలోనే పనులు పూర్తి చేయడం ఇంజనీరింగ్ అధికారుల చిత్తశుద్ధికి కాంట్రాక్టర్ నైపుణ్యానికి అద్దం పడుతుంది. ఒక చిన్న ఆలోచన, జిల్లా కలెక్టర్, అధికారుల సహకారంతో తాత్కాలిక పనులు కాస్త శాశ్వత పనులుగా మారిపోయాయి. దీంతో గ్రామస్తులు సీతక్కకు పాలాభిషేకం చేసి తన కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్నో సవాళ్లు అయినా అధిగమిస్తాం

మేడారం జాతరలో పనులు పూర్తి చేయాలంటే ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, సమ్మక్క సారలమ్మ తల్లుల దయతో అన్ని సవాలను అధిగమించి నాణ్యతతో కూడిన పనులను చేసేందుకే తాము కత నిశ్చయంతో ఉన్నామని, మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిల పూర్తి సహకారంతో మేడారం జాతర పనులు పూర్తిగా వేగవంతంగా నాణ్యతతో జరుగుతున్నాయని పిఆర్ ఈఈ అజయ్ కుమార్ తెలిపారు.



'జాతర పనులు' పరిశీలన

- మండల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి

నవతెలంగాణ-చిట్యాల

మండల లోని వెంచరామి (పురెడు గుట్ట) ప్రాంతంలో ఈనెల 21 నుండి 24 వరకు జరిగే సమ్మక్క సారలమ్మ జాతర వద్ద కల్పించాల్సిన సౌకర్యాలకు సంబందించిన పనులను గురువారం మండల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి పరిశీలించారు. విద్యుత్తు, మంచినీటి సౌకర్యం, శానిటేషన్ పార్కింగ్ తదితర పనులను పరిశీలించి త్వరగా పనులు పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. ఆమె వెంట వెంచరామి సర్పంచ్ కచు మల్లేష్,మండల పరిషత్ అభివద్ధి అధికారి రామయ్య, రామకృష్ణ, పంచాయత్ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ తిరుపతి పంచాయతీ కార్యదర్శి ఎలియాస్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు జూకల్ విద్యార్థులు

నవతెలంగాణ-చిట్యాల

భూపాలపల్లి జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో జూకల్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 8వ తరగతికి చెందిన నూనేటి ఐశ్వర్య 9వ తరగతి కి చెందిన గడల రాకేష్ లు ఈనెల 3,4 తేదీల్లో మెదక్ జిల్లా తూప్రాన్‌లో జరుగు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనడం జరుగు తుంది. విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంతో గ్రామ సర్పంచ్ పుట్టా పకమహేందర్ ఎస్ఎంసి చైర్మన్ గుండెకారి రమేష్, స్థానిక ఎంపీటీసీ, జంబుల తిరుపతి, ఉప సర్పంచ్ చాడ ఆనంద్ రెడ్డి, ఉపాధ్యాయులు రాధికా రాణి, మమత, ఉమాదేవి, రంజిత్ కుమార్,స్వరూప,రూప శ్రీ, ఎండీ రఫీ, మాధవి, యోగేంద్రా చారి, సాంబ రాజు, తదితరులు అభినందించారు.

మాదకద్రవ్యాలకు బానిస కావొద్దు : సీఐ

నవతెలంగాణ-చిట్యాల



మాదక ద్రవ్యాలకు యువత బానిస కావద్దని చిట్యాల సిఐ వేణు చందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదక ద్రవ్యాల పై యువతకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ పాల్గొని మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు యువత జీవితాలను చిత్తు చేస్తున్నాయని, ఈ జాడ్యం.. వివిధ ప్రైవేట్ కాలేజ్, పాఠశాలలు, స్కూళ్లకు సైతం పాకడం ఆందోళన కలిగిస్తుందన్నారు. చాపకింద నీరులా వ్యాపిస్తున్న డ్రగ్స్ తో యువత భవిష్యత్తు అంధకారం అవుతోందని అన్నారు. డ్రగ్స్ కోసం నేరాలు చేసేందుకు కూడా బాధితులు వెనకాడరని, స్నేహితులు, బాంధవ్యాలను మరిచి ఒంటరిగా కుంగిపోయి ఆత్మహత్యలకు కూడా దారితీయోవచ్చని తెలిపారు, మాదకద్రవ్యాలను నివారణకు ప్రతి కాలేజీలో ఒక కమిటీ ఏర్పాటు చేశామని మాదకద్రవ్యాల సమాచారం ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ రమేష్, కానిస్టేబుల్స్ సిద్ధార్థ, లాల్ సింగ్, లింగన్న, బాలకృష్ణ పాల్గొన్నారు.



రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

మండలకేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద చిట్యాల సీఐ వేణుచందర్, ఎస్సై మాధవ్ గౌడ్, పోలీసు సిబ్బందితో కలిసి డ్రైవర్‌లకు, వాహనదారులకు, ప్రజలకు గురువారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రత నిబం ధనలను తప్పక పాటించాలన్నారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,కార్లు, ట్యాక్సీ డ్రైవర్ లు సీటు బెల్టు ధరించాల న్నారు. పరిమితికి మించి ఎక్కువ మందిని ఎక్కించరాదని,ట్రిబుల్ రైడింగ్ చేయరాదని, తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు నడుపుటకు అనుమ తించరాదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్ ఫోన్ మాట్లా డుతూ వాహనాలు నడవడం, అతిగివేగంగా నడపడం, బండిని ఓవర్ టెక్ చేయడం లాంటి సమయంలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయని తెలిపారు. రోడ్డు భద్రత మనందరి బాధ్యతని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. అనంతరం బండి నంబర్ ప్లేట్, రిజిస్ట్రేషన్ కాగితాలు లేని వాహనాలను గుర్తించి సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, డ్రైవర్ లు, ప్రజలు పాల్గొన్నారు.

మహా జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఐటీడీఏ పిఓ అంకిత్

- హెల్త్ క్యాంపు, జంపన్న వాగు పరిసరాలను పరిశీలన

నవతెలంగాణ -తాడ్వాయి





మేడారం మహా జాతరకు ముమ్మరంగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. అందులో భాగంగా ఏర్పాట్లను గురువారం ఏటూర్ నాగారం ఐటీడీఏ పీవో అంకిత్ పరిశీలించారు. టెలి కాన్ఫరెన్స్ లో సంబధిత సెక్టార్ విభాగాల అధికారులు తెలిపిన ప్రకారం మెడికల్, మత్స్యశాఖ, తో పాటు వివిధ జాతర ఏర్పాట్లను పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. మేడారం ఆర్టీసీ బస్సు స్టాప్‌లో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ క్రాంతి కుమార్ కు ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు వున్నాయి అని అధికారులను అడిగి తెలుసుకు న్నారు. ఎలాంటి ఇబ్బందులు వున్న తనకు తెలియ చేయాలని, అధికారులు అంకిత భావంతో పని చేసి, జాతరలో ప్రజలు ఎలాంటి అసౌకర్యం లేకుండ ప్రజల మన్ననలను పొందే విధంగా విధులు నిర్వ హించాలన్నారు. జంపన్న వాగు సందర్శకులకు మద్యం సేవించి వాగులోకి దిగకూడదన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామనే ఏర్పాటు చేసిన బ్యానర్లను పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తు న్న పోస్టర్లను మెడికల్ క్యాంప్‌లను పరిశీలించారు. మేడారం మహా జాతరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకల సౌకర్యాలు కల్పించనున్నట్లు పీఓ తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి వనదేవతలను దర్శిం చుకుని ఎవరి ఇళ్లకు వారు వెళ్లే విధంగా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఏపీవో వసంతరావు, ఎస్ఓ రాజుకుమార్ తదితరులు ఉన్నారు.

మేడారంలో కొనసాగుతున్న ఉచిత వైద్య సేవలు

జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య

నవతెలంగాణ- తాడ్వాయి



జాతరలో విధులు నిర్వహిస్తున్న సిఆర్పిఎఫ్ పోలీస్ జవాన్ కు గాయం కాగా డాక్టర్ రంజిత్ వైద్య సేవలు అందించారు.

మేడారంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి పిలుపుమేరకు గత నెల జనవరి 14 నుండి ముందస్తుగానే జాతర ఉచిత వైద్య సేవలు నిర్వహి స్తున్నట్లు, సందర్శకులు సద్వినియోగం చేసుకో వాలని జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య తెలి పారు. గురువారం మేడారంలోని కళ్యాణ మండ పంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని, జంపన్న వాగు వద్ద నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను సందర్శించి పరిశీలించారు. ఆయన దగ్గర ఉండి రోగులను పరీక్షించి ఉచిత మందులు పంపిణీ చేశారు. అనంతరం కళ్యాణమండ పంలో మరమ్మతులు జరుగుతున్న దష్వా మేస్త్రీలకు సరైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి అప్పయ్య మాట్లాడుతూ మేడారం మహా జాతరకు ముందస్తుగానే సుమారు 20 రోజుల నుండే వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్యపరంగా మహా జాతరలో సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాతరకు వచ్చు సందర్శకులు, స్థానికులు, విధులు నిర్వహిస్తున్న వివిధ శాఖల అధికారులు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ క్రాంతి కుమార్, హెల్త్ సూపర్వైజర్ ఖలీల్, హెల్త్ అసిస్టెంట్‌లు చేల తిరుపతయ్య, అనిల్, డ్యూటీ డాక్టర్‌లు రంజిత్, వేణు, మల్లికార్జున్, శ్రీలత, ఫార్మసిస్ట్ కిరణ్, ఏఎన్ఎం లు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.



చిందు కుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా శంకర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

చిందు కుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా గడ్డం శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన 75వ సంఘం ఆవిర్భావ వేడుకలను గత రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఉపాధ్యక్షులుగా గడ్డం రమేష్,కార్యదర్శిగా గడ్డం రాజేందర్,సహాయ కార్యదర్శిగా గడ్డం గణేష్,కోశాధికారిగా గడ్డం రమేష్, గౌరవ అధ్యక్షులు గా రమేష్ చంద్ర, గడ్డం గడ్డం చిరంజీవి,గడ్డం తిరుపతి,గడ్డం వెంకటేశ్వర్లు, గడ్డం మొగిలి కుల పెద్ద మనుషులుగాగడ్డం వెంకటాద్రి గడ్డం సింహాద్రి, చింతలచెర్ల ఆనందం కార్యవర్గ సభ్యులుగా గడ్డం నాగరాజు,గడ్డం సమ్మయ్య గడ్డం లింగయ్య, శివ ప్రసాద్, కౌసల్య పద్మక్క, తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు గడ్డం శంకర్ మాట్లాడుతూ... గత 75 సంవత్సరాలుగా చిందుకుల సంఘం ఎన్నో కార్యక్రమాలు చేస్తూ సమా జ పరిస్థితులకు అనుకూలంగా కులాన్ని ముందుకు తీసుకుపోవడం జరిగిం దన్నారు. నిత్యం ప్రజా సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తూ సేవ చేస్తున్న ప్పటికీ తమ జీవితాలు దుర్భరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ప్రభుత్వాలు మారిన మా తలరాతలు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందుండి పోరాటం చేశామని గుర్తు చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి తమకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

సదరం క్యాంపులు సద్వినియం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

సదరన్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో ఈనెల 5, 6 తేదీలలో సదరన్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సదరం సర్టిఫికెట్ రెన్యువల్ దరఖాస్తులు మరియు కొత్తగా దరఖాస్తు చేసుకొనే వారు మీసేవ కార్యాలయములో రేపటి నుండి దరఖాస్తు చేసుకొనవలెనని. అట్టి మీ సేవ దరఖాస్తును మాత్రమే సదరం క్యాంపునకు అర్హత కలిగిన వాటిగా గుర్తించి సంబందిత డాక్టర్ పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. ఈ నెల 5,6 తేదీలలో శారీరక, చెవిటి, మూగ, కంటి చూపు, మానసిక బాధితులకు క్యాంపులు నిర్వహిస్తారని అన్నారు.



గోదావరి ఇసుకలో టేకు కలప స్వాధీనం

నవతెలంగాణ-వెంకటాపురం

ఎదిర ఇసుక ర్యాంప్ సమీపంలో గోదావరి నదిలో అక్రమంగా టేకు కలపను నిల్వవుంచారనే సమాచారం మేరకు అటవీశాఖ అధికారి అద్వర్యం లో సిబ్బంది బుధవారం రాత్రి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఇసుకలో అక్రమంగా నిల్వ చేసిన 13 టేకు దిమ్మలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ సుమారు రూ.లక్ష అరవై వేల వరకు ఉంటుందని అటవీశాఖ అధికారులు అంచనా వేశారు.ఈ ప్రాంతం నుంచి కొందరు పారిపోయారు. ఆ ప్రాంతంలో 2 ద్విచక్రవాహ నాలను స్వాధీనం చేసుకొని విచారణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు పోలీసుల అండ...

నవతెలంగాణ-వెంకటాపురం

రైతుల కు సాగునీరు లేక తమ చేతికి వచ్చిన పంట లు ఎండిపోతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల కు తమ వంతు సాయం చేసేందుకు పోలీసులు నడుం బిగించారు.పాలెం ప్రాజెక్టు ప్రధాన కాలువకు సిఐ బండారి కుమార్ గురువారం దగ్గరుండి పాలెం ప్రాజెక్టు కాలువకు పూడిక తీయించారు. దాంతో బర్లగూడెం రైతులు హర్షం వ్యక్తం చేశారు. పాలెం ప్రాజెక్ట్ ప్రధాన కాలువ అధ్వాన్నంగా తయారై తమ పొలాల కు సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయి ఏరిగేషన్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు.దాంతో విసుగు చెందిన బర్లగూడెం పం చాయితీ రైతులు గత గురువారం భద్రాచలం-వాజేడు ప్రధాన రహదారిపై రైతులు ఆందోళన చేపట్టారు.దాంతో పోలీసులు రైతులకు కాలువల పూ డికతీత పనులు చేపడుతామని హామీ ఇచ్చారు.దాంతో రైతులు ఆందోళన విరమించారు. హామీ మేరకు సిఐ బండారి కుమార్ జేసీబీ యంత్రం తో ఒంటిమామి వద్ద కాలువలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు.రైతులకు సాగునీరు అందించేందుకు కృషి చేసిన పోలీసులకు రైతులు ధన్యవాదాలు తెలిపారు.





మేడారం సందర్శకులకు శుభవార్త

- ఏటూరునాగారం అభయారణ్యం అటవీశాఖ రుసుం నుంచి మినహాయింపు : మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ -తాడ్వాయి

త్వరలో జరగనున్న మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరలో సందర్శ కులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా జాతర ముగిసే వరకు అక్కడ అటవీశాఖ వసూలు చేస్తున్న పర్యావరణ రుసుమును నిలిపివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటిం చింది. అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ సూచన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం తక్షణం అమల్లోకి వస్తుందని మంత్రి తెలిపారు. ఫిబ్రవరి 2 నుంచి 29 దాకా పర్యావరణ రుసుము (ఎన్విరాన్ మెంట్ ఇంపాక్ట్ ఫీజు) వసూలు నిలిపివేస్తున్నట్లు అటవీ శాఖ తెలిపింది. చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో జాతరకు వచ్చే వాహనాలు, రద్దీ నియంత్రణ కూడా కొంత మేరకు సులువు అయ్యే అవకాశం ఉంది. ఇందుకోసం ములుగు జిల్లా అటవీ అధికారి తక్షణ చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో తెలిపారు. ఏటూరునాగారం అభ యారణ్యం పరిధిలో పస్రా, తాడ్వాయి, ఏటూరు నాగారంల నుంచి వచ్చే వాహ నాల నుంచి నామమాత్రపు పర్యావరణ రుసుము ఇప్పటిదాకా అటవీ శాఖ వ సూలు చేస్తోంది. ఇలా వచ్చే ఆదాయంలో అటవీ ప్రాంతాల రక్షణకు, ప్లాస్టిక్ ను తొలగించేందుకు, వన్యప్రాణుల రక్షణకు అటవీ శాఖ వినియోగిస్తోంది. అయితే వివిధ వర్గాల నుంచి విజ్ఞప్తి మేరకు జాతర ముగిసే దాకా ఈ ఫీజు వసూలు నిలిపివేస్తున్నారు. అటవీ ప్రాంతాన్ని వీలైనంత పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని అటవీశాఖ కోరింది.



మేడారం గిరిజన అభ్యుదయ సంఘానికి ఐడెంటి కార్డులు(పాస్‌లు) పంపిణీ

నవతెలంగాణ- తాడ్వాయి

మేడారం గిరిజన అభ్యుదయ సంఘానికి గురువారం పస్రా సిఐ శంకర్, స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డిలు, జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు ఐడెంటి కార్డులు(పాసులు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడారం మహా జాతర విజయవంతానికి యువత పాత్ర ఎంతో కీలకమని అన్నారు. చిలకలగుట్ట నుంచి సమ్మక్కను తీసుకువచ్చేటప్పుడు కన్నెపల్లి నుండి సార్లమ్మను తీసుకువచ్చేటప్పుడు, కొండాయి నుండి పూనుగొండ్ల నుంచి గోవిందరాజు, పగిడిద్దరాజు లు గద్దెల పైకి తీసుకువచ్చేటప్పుడు యువత పాత్ర కీలకమైందని అన్నారు. యూత్ నాయకులు విధులు నిర్వహించేటప్పుడు ఎలాం టి ట్రాఫిక్ సమస్య ఎదురు కాకుండా ఐడెంటి కార్డులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఆదివాసీ యువత పాసులను సద్వినియోగం చేసుకొని జాతర విజయవంతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడారం గిరిజన అభ్యుదయ సంఘం అధ్యక్షులు సిద్దబోయిన బోజా రావు, యూత్ సభ్యులు గడిగా అనిల్, సిద్దబోయిన రాణా రమేష్, కొక్కెర పూర్ణచందర్, సమ్మారావ్, ఆలం శంకర్ తదితర 170మంది ఆదివాసి యూత్ నాయకులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటు పై అవగాహన సదస్సు

నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్సీ ఓటుపై పట్టభద్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జ్వాలా ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి తహశీల్దార్ బైరి వీరస్వామి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పట్ట భద్రులకు ఓటు ప్రాధాన్యాన్ని తెలియజేసి చైతన్యం కలి గించారు. ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలి ఓట్ వేయడానికి ఎటు వంటి పత్రాలు జతపర్చాలి అనే విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కమలాపురం జడ్పి పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాస్ , జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ పుల్లంశెట్టి అజయ్,ప్రధానకార్యదర్శి మునిగాల రాకేష్,కార్యదర్శి ఆత్మకూరి సతీశ్,కోశాధికారి కొండపర్తి నగేష్, ట్రస్ట్ కార్యవర్గ సభ్యులు రోహిత్,ఇంత్యాజ్, రాజు పాల్గొన్నారు.



కోట గుళ్ళలో భూపాలపల్లి సిఐ దంపతుల పూజలు



నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో గురువారం భూపాలపల్లి సిఐగా నూతనంగా నియమితులైన దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్, లక్ష్మీ దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నరేష్ వారిని సాదరంగా ఆహ్వానించి అర్చన అభిషేకం నిర్వహించారు. అనంతరం సీఐ దంపతులను ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

మతుని కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ -మహాముత్తారం

మహా ముత్తారం మండలం బోర్ల గూడెం గ్రామనికి చెందిన జంగిడి సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుగుణాకర్ రావు పరామర్శించారు.గురువారం ఐటి పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సుధటి సుగుణాకర్ రావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి 25కేజీల బియ్యం బస్తా, ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వారుధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోబిసి సెల్ మండల అధ్యక్షుడు రంగు రవీందర్, చకినాల రవి, జాగరి రాజబాబు, అర్జాలు, సడవలి,యూత్ కాంగ్రెస్ నాయకులు, అంతటి సంపత్, గుండాల మహేందర్, భీముని అశోక్, బోర్ల గూడెం గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

ఓటు నమోదు చేసుకోవాలి : తహసీల్దార్ సునీత



నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

01-01-2020 వరకు డిగ్రీ పూర్తి చేసిన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలని తహశీల్దార్ సునీత అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామాల బీఎల్ఓలకు ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియ వేగవంతంపై అవగా హన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఎమ్మె ల్సీ ఓటు నమోదు చేసుకునే వారు ఈ నెల 6 వరకు చివరి గడువు ఉందని గడువులోగా ప్రతి పట్టభద్రుడు ఓటు నమోదు చేసుకునేలా బి ఎల్ ఓ లు కృషి చేయాలన్నారు. పట్టభద్రులు చివరి గడువు వరకు వేచి చూడకుండా ముందస్తుగా నమోదు చేసుకోని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీటి వేణుగోపాల్, ఆర్ఐ సురేందర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ రమేష్, ఏఎస్ఓ శిరీష, వివిధ గ్రామాల బీఎల్ఓలు పాల్గొన్నారు.

'గ్రామానికి సేవ చేయడం అదృష్టం'



నవతెలంగాణ-గణపురం

పుట్టిన ఊరికి సర్పంచిగా సేవ చేయడం అదృష్టమని సర్పంచ్ లు గండ్ర ఆగంరావు, నడిపెల్లి మధుసూదన్ రావు పొట్ల నగేష్ ఐలోని శశిరేఖ రామచంద్రారెడ్డి, మాదం మమత సుధాకర్, ఆలూరి కుమారస్వామి అన్నారు. గురువారం గ్రామపంచాయతీల లో ఏర్పాటు చేసిన వేడుకల సమావేశలో వారు మాట్లాడారు. ఐదు సంవత్సరాలు సర్పంచిగా తన పాలన కొనసాగడానికి సహకరించిన వార్డు సభ్యులకి, ప్రజలకి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో గ్రామం అభివృద్ధిలో దూసుకుపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విడి దినేని అశోక్ ఉప సర్పంచ్ రవీందర్, పంచాయతీ కార్యదర్శులు హరిచంద్ర రెడ్డి ముక్కెర హేమంత్, శ్రీకాంత్ రాకేష్ నాగమణి నవీన్ షఫీ వార్డు సభ్యులు సుజాత సురేష్, కిరణ్ ,మాలభద్రయ్య, కొవ్వూరి భద్రయ్య, తుర్రి చంద్రమ్మ, బొచ్చు స్వప్న ,శంకర్, విజయ కొండల్, కొంతం రామా గణపతి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పర్యావరణ హిత మేడారంపై కార్యక్రమం



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలికల)లో పర్యావరణ హిత మేడారం జాతర అనే అంశంపై విద్యార్థులతో కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్మన్‌గా కలెక్టర్‌గా, జిల్లా విద్యాధికారిగా, జెడ్పిటిసి ఎంపీపీగాలుగా అధికారులు గా....విద్యార్థులు పాల్గొని మేడారం జాతరను పర్యావరణ హిత జాతరగా నిర్వహించడానికి ఏర్పాట్లు ఎలా చేశారు అని అడిగిన ప్రశ్నలకు అధికారులు, నాయకులు సమాధానాలు ఇచ్చారు. కాటారం డీఎస్పి రామ్మోహన్ రెడ్డి, సైన్స్ ఆఫీసర్ దేవ నాయక్, ఎంఈఓ, సర్పంచ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం ఇవ్వాలని ఎంఈఓకు వినతి



నవతెలంగాణ-మహదేవపూర్

మధ్యాహ్నభోజన కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని గురువారం ఎంఈఓ దేవా నాయక్ కు భోజన కార్మికుల సంఘం మండల అధ్యక్షురాలు కే శారద ఆధ్వర్యంలోవినతి పత్రం ఇచ్చారు. ఈనెల ఒకటి నుండి 3వరకు డీఓ ఎంఈఓ హెచ్ఎం లకు సమ్మెనోటీసులు ఇవ్వాలని రాష్ట్ర కమిటీ ఆదేశించిందన్నారు. పాత బకాయలు, సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సిర్ర మల్లక్క, మల్ల ములతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లకు వారంతరపు సమీక్ష



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ రాణి భాయ్ అధ్యక్షతన ఫీల్డ్ అసిస్టెంట్లు,గ్రామ కార్యదర్శులకు వారంతర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి పని తీరుపై ఉపాధి హామీ కార్యక్రమంలో ప్రతి గ్రామపంచాయతీ ఎక్కువ కూలీలు వచ్చేటట్టు చూడాలని అన్నారు. వారి వేతనాలు సక్రమంగా పడేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రనాథ్, ఉపాధి హామీ ఎపిఓ రమేష్, గ్రామ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.



బుర్ర గురు స్వామికి మహర్షి వాల్మీకి జాతీయ అవార్డు

నవతెలంగాణ -కోల్ బెల్ట్

హైదరాబాద్ నాచారంలోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకష్ణ చేతుల మీదుగా మహర్షి వాల్మీకి జాతీయ అవార్డు ఎంపిక పత్రాన్ని బుర్ర రామస్వామి గురువారం అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతి లోని గండమనేని శివయ్య మెమోరియల్ ట్రస్ట్ భవన్ లో 17 రాష్ట్రాల నుంచి 500 మంది ప్రతినిధులు కార్యక్రమం లో పాల్గొనగా జయశంకర్ భూపాల పల్లి జిల్లా కేంద్రానికి చెందిన బుర్ర రామస్వామి 1980 నుండి ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటూ, అయ్యప్ప స్వామి మాల 44 సార్లు వేసుకొని గురుస్వామిగా కొనసాగుతున్నారు. ఇప్పటి వరకు 4,000 ల మంది అయ్యప్ప స్వామి భక్తులకు మాల ధారణ చేసి, 3000 ల మందికి ఇరుముడి కట్టి, శబరిమల యాత్ర తీసుకెళ్ళి గురుస్వామి గా 1500 ల పడిపూజలు చేయటం జరిగింది. జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి గుడి నిర్మాణంలో ముందుండి సలహాలు, సూచనలు ఇస్తూ అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులుగా సేవలందించారు. ఈ అవార్డుకు ఎంపిక చేయడం పట్ల బుర్ర రామస్వామి హర్షం వ్యక్తం చేశారు. తన బాధ్యత మరింత పెరిగిందని తెలిపారు. ఇందుకు కృషి చేసిన బహుజన సాహిత్య అకాడమీ జిల్లా అధ్యక్షులు తాటికంటే ఐలన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర సెలెక్ట్ కమిటీ మెంబర్ వంగ కుమారస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎం గౌతమ్, ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల విజయ్ కుమార్, గుండేటి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్ అసోసియేషన్‌లో ముసలం !

- **ఆందోళన చెందుతున్న రైస్ మిల్ సభ్యులు**

నవతెలంగాణ-గణపురం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రైస్ మిల్ అసోసియేషన్లో గత కొంతకాలంగా ముసలం ఏర్పడింది. జిల్లా ఏర్పడిన తర్వాత భూపాలపల్లి, ములుగు జిల్లాల పరిధిలోని ఉమ్మడి రైస్ మిల్లర్లు అసోసియేషన్ ఏర్పాటు చేసుకున్నారు. అనంతరం 5 ఏండ్ల క్రితం తిరిగి జయశంకర్ జిల్లా పరిధిలోని రైస్ మిల్లర్ కొత్తగా అసోసియేషన్ ఏర్పాటు చేసుకున్నారు. ఈ క్రమంలో గత ఐదు సంవత్సరాలుగా నూతన అసోసియేషన్ కొనసాగుతున్నప్పటికీ, అందులో కొంత ముసలము ఏర్పడగా, గత ఏడాది అసోసియేషన్లో కొంతమందికి పదవులను నుండి తొలగించారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ లో పలుకుబడి ఉన్నోళ్లదే ఉన్నోళ్లకే సివిల్ సప్లై అధికారికి వత్తాసు పలుకుతూ ధాన్యం కేటాయింపులు తదితర వంటివి చేస్తున్నారు. అంతేకాక సంబంధిత సివిల్ సప్లై అధికారి రైస్ మిల్లర్ అసోసియేషన్ నేతల మధ్యలో వానకాలం, యాసంగి పంటల ధాన్యం అలాట్మెంట్, బియ్యం రికవరీ వంటివి చేపడుతున్నారు.అలాగే వారికి నచ్చని వారికి ధాన్యం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయడం, కొంత మంది మిల్లర్లు బియ్యం బకాయి లేనప్పటికీ కూడా వారికి ధాన్యం ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అదేవిధంగా జిల్లాలో సివిల్ సప్లై అధికారి అన్ని తానై కొంతమంది అసోసియేషన్ నాయకులను గుప్పిట్లో పెట్టుకుని జిల్లాను శాసించడం వంటివి జరుగుతున్నాయి. జయశంకర్ భూపాల పల్లి జిల్లా ఏర్పడిన నాటి నుండి ఆ అధికారి అందులో అన్ని మెలకువలు నేర్చుకొని ఉన్నత అధికారులకు తాను చెప్పిందే విధంగా వ్యవహరిస్తున్నారు.



దీంతో జిల్లాలోని కొంతమంది రైస్ మిల్లర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాక ఎవరికి చెప్పిన లాభం లేకుండా పోవడంతో కొంతమంది మిల్లులను మూసి వేసుకుంటున్నారు. అదేవిధంగా ఆ అధికారి తనతో పెట్టుకుంటే మీకు మీ మిల్లుకు చాలా నష్టాలు ఉంటాయండి కన్నెర చేయడం వంటివి జరుగుతున్నాయి. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ఇలాంటి కష్టాలు వచ్చిన అసోసియేషన్ ముందుకు వచ్చి పరిష్కరించాల్సి ఉంటుంది. గత కొంతకాలంగా అసోసియేషన్ సభ్యులకు చిన్న చిన్న సమస్యలు వచ్చిన ఎవరు పట్టించుకోకపోవడంతో సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ధాన్యం కేటాయింపులు, బియ్యం రికవరీ విషయాల్లో ఓ రైస్ మిల్లర్ నేత కనుసన్నల్లోనే జరుగుతున్నట్లు సమాచారం.

ఆ అధికారికి నచ్చితేనే బియ్యం పాసింగ్...

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పనిచేస్తున్న సివిల్ సప్లై అధికారి నచ్చితేనే రైస్ మిల్లర్లు బియ్యం పాసింజర్ చేస్తాడు. ఆ రైస్ మిల్లర్ నచ్చుకుంటే అతడి బియ్యంను గోదాం వద్దనే నిలుపుదల చేసి రెండునెలపాటు గోదాములే నిల్వ ఉంచి, ఆ తర్వాత అధికారికి మచ్చిక చేసుకున్నాక అదే బియ్యాన్ని మళ్లీ తిరిగి పాసింగ్ చేయించడం వంటివి తతంగం జరుగుతుంది. జిల్లాలో సివిల్ సప్లై శాఖలో ఇంత జరుగుతున్న జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ లు చూసీచూసినట్లు వ్యవహరించడం ఎందుకని పలువురు చర్చించుకుంటున్నారు.

జిల్లాలో 51 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం అలాట్మెంట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వానకాలం పంటలు 51 వేల దాన్యమును సివిల్ సప్లై శాఖ ద్వారా కొనుగోలు చేశారు. జిల్లాలో ఏడాది ధాన్యం తక్కువగా దిగుబడి కావడంతో సదరు రైస్ మిల్ అసోసియేషన్ యూనియన్ ఒక్కో మిల్లుకు 400 మీటర్లను తీసుకుంటా తీసుకుందామని యూనియన్ పరంగా చర్చించుకున్నట్లు సమాచారం. యునియన్ పరంగా పరంగా ఒక్కో మిల్లుకు 400 మెట్రిక్ టన్నులకు గాను, సివిల్ సప్లై అధికారి అసోసియేషన్ నాయకుల నచిన వారికి 700 మెట్రిక్ టన్నుల వరకు దాన్యమును కేటాయించినట్లు తెలిసింది. అంతేకాక జిల్లాలోని కొన్ని రైస్ మిల్లులకు ధాన్యం పూర్తిగా ఇవ్వలేదు.

జయ శంకర్ జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ లో ముసలం ఏర్పడింది. జిల్లా అసోసియేషన్ లో 30 ఇబ్బంది పైగా సభ్యులు ఉన్నారు. గత రెండు మూడు సంవత్సరాలుగా అసోసియేషన్‌లో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని మన స్పర్ధలు ఏర్పడ్డాయి. దీంతో రైస్ మిల్ సంబంధించిన ఎలాంటి సమస్యలు వచ్చినా సరి అయిన పరిష్కారాలను రాక సభ్యులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. పేరుకే జిల్లా అసోసియేషన్ ఉన్నప్పటికీ తమ గోడును ఎందుకు పట్టించుకోవడం లేదని కష్టాలు వచ్చిన రైస్ మిల్లర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

లొంగిపోయిన నక్సలైట్లకు అండగా ఉంటాం : ఎస్పీ శబరిష్



నవతెలంగాణ - ములుగు

మావోయిస్టు పార్టీలో పనిచేస్తూ సెక్షన్ కమాండర్‌గా ఎదిగిన బీమా అలియా సంజు, ముచ్చకి దుల్గో అలియాస్ సోనీ అనే ఇద్దరు మావోయిస్టులు గురువారం జిల్లా ఎస్పీ శబరిష్ ముందు లొంగిపోయారు. ప్రభుత్వం కల్పించిన సరెండర్ కం రిహాబిలిటేషన్ పాలసీలో భాగంగా మావోయిస్టు పార్టీ ఏ సెక్షన్ కమాండర్ పోలీస్ ఎదుట అతని భార్యతో సహా లొంగిపోయారు. భద్రాద్రి కొత్తగూడెం చెర్ల మండలం బూరుగుపాడుకు చెందిన నుబీమా దళ సభ్యుడి నుండి అంచలంచలుగా అసిస్టెంట్ కమాండర్‌గా ఎదిగాడు. ఈ క్రమంలో అతను భార్య కూడా దలంలోకి చేరి అంచలంచెలుగా ఎదిగింది. అయితే మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలు నచ్చక, అక్కడి వివక్షతను తట్టుకోలేక లొంగిపోయినట్టు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లొంగుబాటు నక్సల్స్ విలేకరులకు వివరించారు. మావోయిస్టులు సిద్ధాంతాలకు వ్యతిరేకంగా మావోయిస్టులో వివక్ష జరుగుతుందని ఆహారం నుండి అన్ని విషయాల్లో అగ్ర నేతలు వివక్షత చూపుతున్నారని అన్నారు. దీంతో జనజీవ స్రవంతిలోకి చేరామని వివరించారు. లొంగిపోయిన మావోయిస్టులపై ఇప్పటికే పలు కేసులు నమోదయి ఉన్నాయి కాగా మావోయిస్టు లొంగుబాటును ఉద్దేశించి జిల్లా ఎస్పీ శబరిష్ విలేకరితో మాట్లాడారు. తమ సమస్యలను పరిష్కరించే సాకుతో నక్సల్స్ అమాయక ప్రజలను ప్రభావితం చేస్తూ సమాజాన్ని దోపిడీ చేస్తున్నారని అన్నారు. ఇకనైనా మావోయిస్టులు ప్రభుత్వం కల్పిస్తున్న సరెండర్ కం రిహాబిలిటేషన్ విధానాన్ని సద్వినియోగం చేసుకొని ప్రశాంత జీవనం కలపాలని గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు ఓఎస్డి అశోక్ కుమార్, డిఎస్పి రవీందర్ పాల్గొన్నారు.



కాటాపూర్ సర్పంచ్‌కు సన్మానం

నవతెలంగాణ- తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కాటాపూర్ సర్పంచ్ పుల్లూరి గౌరమ్మ తో పాటు ఉపసర్పంచ్ మేడిశెట్టి పుష్ప లకు గురువారం ఘనంగా సన్మానించారు. గ్రామపంచాయతీ పాలకవర్గం పదవి కాలం ముగింపు సందర్భంగా అంగన్వాడీ మహిళలు సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ పుష్పలకు పూలమాలలతో, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ కాలంలో చేసిన సేవలను కొనియాడారు. కాటాపూర్ గ్రామానికి ప్రత్యేకత తీసుకొచ్చారని సర్పంచ్ గౌరమ్మను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కురేందుల సమ్మక్క, సరిత, సుజాత, నిర్మల, శ్రీకళ, వెంకటలక్ష్మి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



సర్పంచ్‌లకు ఆత్మీయ వీడ్కోలు

నవతెలంగాణ-వాజేడు

సర్పంచ్‌ల పదవి కాలం ముగియడంతో వాజేడు మండలం లో పంచాయతీ అధికారులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద పదవి కాలం ముగిసిన సర్పంచ్ లకు శాలువాలు కప్పి మెమంటోలు అందజేసిన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తల్లడి పుష్పలత, ఎంపీపీ శ్యామల శారద, ఎంపీడీఓ విజయ తహసీల్దార్ శ్రీనివాస రావు, ఎంపీవో శ్రీకాంత్ నాయుడు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నేటి నుంచే 'ప్రత్యేక'పాలన ?

- **మండలంలో స్పెషల్ అధికారులు వీరే ?**

నవతెలంగాణ-మల్హర్‌రావు

స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.ప్రస్తుత సర్పంచ్ ల పదవీకాలం ఫిబ్రవరి1తో ముగియనుంది.నేడు శుక్రవారం ప్రత్యేక పాలన ప్రారంభం కానుంది. ఇప్పటి రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఆమోదం తెలుపలేదు.దీంతో ఎన్నికలు నిర్దేశిత గడువులోపు జరగవని,ప్రత్యేక అధికారుల పాలన తప్పనిసరిని ఉన్నతాధికారులు స్పష్టం చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక అధికారుల నియామకానికి సంబంధించిన కసరత్తు పూర్తి చేసేందుకు అవసరమైన ఏర్పాట్లలో అధికారులు నిమజ్జమైయ్యారు. ఇందులో భాగంగా మండల స్తాయి అధికారులను సేకరించినట్లు సమాచారం.

మండలంలోని 15 గ్రామపంచాయతీల్లో ప్రత్యేక అధికారులను ఉన్నతాధికారులు ఇప్పటికే నియమించినట్లుగా విశ్వసీయ సమాచారం. తాడిచెర్ల గ్రామానికి బి.విక్రమ్ కుమార్ (మండల పరిషత్ ఎంపిఓ), మల్లారం గ్రామానికి జి. నరసింహమూర్తి (మండల ఎంపిడిఓ పరిషత్ అధికారి), పెద్దతూండ్ల గ్రామానికి కె.దుర్గాప్రసాద్ (ఏఈఓ అగ్రికల్చర్), చిన్నతూండ్ల గ్రామానికి సరితా (రెవెన్యూ ఇన్స్పెక్టర్), వళ్లెంకుంట గ్రామానికి ఎస్ అనూష (ఏఈఓ అగ్రికల్చర్), కొండంపేట గ్రామానికి ఎస్.శ్రీనివాస్ (రెవెన్యూ డిప్యూటీ తహశీల్దార్), ఇప్పులపల్లి గ్రామానికి ఆర్.కమల (ఐకెపి ఎపిఎం), కొయ్యూర్ గ్రామానికి ఏ.సుధాకర్ (మండల వ్యవసాయ అధికారి), ఎడ్లపల్లి గ్రామానికి బి.అశోక్ కుమార్ (పంచాయతీ ఏఈ), నాచారం గ్రామానికి కె.మనీషా (ఏఈఓ అగ్రికల్చర్), మల్లంపల్లి గ్రామానికి ఎస్.శిరీషా (ఏఈఓ అగ్రికల్చర్), ఆన్ సాన్ పల్లి గ్రామానికి ఎం.హరిత (ఏఈ), రుద్రారం గ్రామానికి పి.శ్రీనివాస్ (మండల తహశీల్దార్), అడ్వాలపల్లి గ్రామానికి వి.సరస్వతి (అంగన్ వాడి సూపర్ వైజర్), దుబ్బపేట గ్రామానికి జి. శ్రీరామమూర్తి (మండల పరిషత్ సూపర్ డెంట్) తదితరులను గ్రామాలకు స్పెషల్ అధికారులుగా నియమించినట్లుగా తెలుస్తోంది.

వెంకటాపురం : నిన్నటి తో గ్రామ పంచాయితీ సర్పంచ్ ల పదవీ కాలం ముగిసింది. దాంతో మండలంలోని 18 పంచాయితీ లకు ప్రత్యేక అధికారులను గురువారం ప్రకటించారు. ఎదిర, సురవీడు పంచాయితీల కు నీటిపారుదలశాఖ ఏ ఈ శ్రీనివాసరావు, బోధపురం, తిప్పాపురం, మిషన్ భగీరథ ఏ ఈ చంద్రశేఖర్, అలుబాక, మొర్రువాణి గూడెం తహసీల్దార్ సర్వర్ పాషా, రచపల్లి, వి. ఆర్, కె.పురం, వ్యవసాయ శాఖ అధికారి నరసింహా రావు, వెంకటాపురం, మరిగూడెం ఎంపీఓ హనుమంతరావు, పాత్రపురం,వీరాపురం , డిప్యూటీ తహసీల్దార్ మహేందర్,మరికాల, బెస్తగూడెం మండల పరిషత్ అధికారి బాబు,బర్లగూడెం, నుగూరు సీడీపీ ఓ ముత్తమ్మను పంచాయతీ ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు ఉత్తర్వులు జారీ చేశారు.

సర్పంచులకు సన్మానం

సర్పంచ్ ల పదవీకాలం ముగియడంతో గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సన్మానించారు. జడ్పీటీసీ పాయం రమణ, ఎంపీపీ చెరుకూరి సతీష్, వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్ అధికారులు పాల్గొన్నారు.

స్పెషల్ ఆఫీసర్ల నియామకం

గణపురం : గణపురం మండలంలోని 17 గ్రామపంచాయతీలలో నేటి నుండి స్పెషల్ ఆఫీసర్ల నియామకం చేసినట్లు ఎంపీడీవో అరుంధతి తెలిపారు. బసవరాజు పల్లి కి రంజిత్ ఏ ఈ బుద్ధారం అప్పయ్య పల్లికి నరేష్ పి ఆర్ ఏ చేల్పూర్ కు పశు వైద్యాధికారి పవన్ కుమార్, గొల్లపల్లికి మహేందర్ కు ప్రశాంత్, గణపురానికి పురుషోత్తం డి ఆర్ డి ఓ పి డి, లక్ష్మారెడ్డిపల్లి కర్కపల్లికి వినయ్ కుమార్ డిటి, బుర్రకాయల గూడెం ఐలయ్య ఏవో, మైలారం పశు వైద్య అధికారి శ్రీకాంత్ రెడ్డి, నగరంపల్లి ధర్మరావుపేట ఎంపీడీవో అరుంధతి, పరశురాం పల్లి వెంకటేశ్వర్లపల్లి ఐబి ఏఈ సమ్మయ్య, సీతారాంపూర్ కొండాపూర్‌కు మురళీధర్ రావు తహసిల్దార్‌ను నియమించినట్లు ఆమె తెలిపారు నేటి నుండి స్పెషల్ ఆఫీసర్లుగా వీళ్ళు ఉంటారన్నారు.

ప్రత్యేక అధికారుల నియామకం

ఏటూరునాగారం ఐటిడిఏ : మండలంలోని గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 1వ తేదీ నుంచి ప్రత్యేక అధికారుల పాలన షురూ అయ్యింది. అల్లంవారిఘణపురం పంచాయతీకి బండారి అశోక్(ఏఈఈ విద్యుత్ శాఖ), చెల్పాకకు మచ్చ రామ్‌చరణ్ ఏఈ, చిన్నబోయినపల్లికి తహశీల్దార్ ఖాజామొహినొద్దీన్, ఏటూరునాగారం ఐటీడీఏ ఏఓ దామోదరస్వామి, కొండాయికి వేణుగోపాల్ అగ్రికల్చర్ అధికారి, కోయగూడ ఎల్లాపురం వాసం సాంబశివరావు హెచ్ఎం, ముళ్ళకట్టకు అనిల్ ఐటీడీఏ డీటీ, రామన్నగూడెం రాజమౌళి ఇరిగేషన్ ఏఈ, రొయ్యూర్ పత్రి మోహన్ ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్, శంకరాజుపల్లి కి బూస కుమార్, ఎంపీడీఓ, షాపెల్లికి భిక్షపతి ఏఈ పీఆర్, శివాపురం గ్రామానికి ప్రత్యేక అధికారిగా నాయబ్ తహశీల్దార్ రాపెల్లి రాజేశ్వర్‌రావులను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. నేడు వారు గ్రామ పంచాయతీల వారీగా బాధ్యతలను స్వీకరించనున్నారు.

ప్రైవేట్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

- **ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజ్‌కుమార్**

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



నిబంధనలు పాటించని ప్రైవేట్ కళాశాల యాజమాన్యంపై చట్టపర మైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు కుమార్ డిమాండ్ చేశారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు కాలేజ్ కళాశాల యజమాన్యం ధనార్జనే ధ్యేయంగా నడుపుతున్నారని ఆరోపించారు. ప్రైవేటు కళాశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ కనీస నిబంధనలు పాటించకుండా విద్యార్థులకు అరకొరా సౌకర్యాలతో కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆరోపించారు. త్రాగునీరు, తరగతి గదులు, టాయిలెట్స్ క్రీడా మైదానం ఇతర వసతులు లేకుండా కొనసాగుతున్నాయని ఆరోపించారు. అధిక ఫీజుల వల్ల రాబోయే రోజుల్లో ఇది అధిక సంఖ్యలో పేరుకుపోయి విద్యార్థులను విద్యకు దూరమయ్యే విధంగా చేస్తోందని వివరించారు. ఇప్పటికైనా జిల్లా విద్యాధికారి తో పాటు జిల్లా కలెక్టర్ ప్రైవేటు కళాశాల యాజమాన్యంపై చట్టపర్యమైన చర్యలు తీసుకోవాలని లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని బంగ్లాపల్లి పాఠశాలలోని విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన కీర్తిశేషులు గంగాదరి వీక్షిత జ్ఞాపకార్థ ఆమె తల్లిదండ్రులు లావణ్య రాజు గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కష్టారెడ్డి ఆధ్వర్యంలో పలకలు, పెన్నులు తదితర విద్యాసామాగ్రి పంపిణీ చేసి భోజన వసతి కల్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు వీక్షిత జ్ఞాపకార్థం విద్యాసామాగ్రితో పాటు పాఠశాలలోని విద్యార్థులందరికీ భోజన వసతి కల్పించడం హర్షించదగ్గ విషయమన్నారు.ప్రతి విద్యార్థి కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు వీక్షిత తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓరుగంటి రవీందర్, శిరీష,



శాంత,మాజీ సర్పంచ్ లు రజిత యువరాజ్, స్వరూప పర్వతాలు,గ్రామస్తులు పాల్గొన్నారు.



పాలకవర్గంకు వీడ్కోలు సన్మానం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం అన్నారం గ్రామంలో గురువారం గ్రామ పంచాయతీ సర్పంచ్ వేమునూరు రమాదేవి చంద్రశేఖర్, ఉప సర్పంచ్ దూల సమ్మయ్య, పాలకవర్గం సభ్యులకు వీడ్కోలు సన్మాన సభ కార్యక్రమం జరిగింది. ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా గ్రామపంచాయతీకి అనేకఅభివద్ధి కార్యక్రమం చేశారనిని అన్నారు. నూతన గ్రామ పంచాయతీ బిల్డింగ్ కూడా అందరి సహకారంతో ప్రారంభించడం జరిగిందని అన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ.. తమ పదవి కాలంలో ప్రతి ఒక్కరు సహకరించారని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మంజూరు, కారోబార్ రవీందర్ రెడ్డి గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యూత్ నాయకులు గ్రామ ప్రజలకు ఉద్యోగుల సమక్షంలో సన్మానించారు.

ఓటు నమోదు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు భాస్కర్

నవతెలంగాణ-పాలకుర్తి

రాబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులందరూ ఓటు హక్కు కలిగి ఉండాలని బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు పడమటింటి భాస్కర్ సూచించారు. గురువారం పాలకుర్తిలో గల రాజీవ్ చౌరస్తాలో బిఎస్పి ఆధ్వర్యంలో పట్టబద్రుల ఓటర్ల ఉచిత నమోదు కేంద్రాన్ని బి.ఎస్.పి జిల్లా ఉపాధ్యక్షులు రాపాక శ్రీశైలం తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గ కేంద్రంలో పట్టభద్రులకు ఓటు హక్కు కల్పించే విధంగా ఉచిత ఓటు హక్కు నమోదు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జీ చిలుముల కష్ణ, స్టేషన్ ఘన్పూర్ నియోజవర్గ అధ్యక్షులు జలగం ప్రవీణ్, నియోజవర్గ ఉపాధ్యక్షులు కోతి సుధాకర్ చేరిపెల్లి కుమార్, వెల్పుగొండ కుమార స్వామి ,చీలుముల బాబు, సురేష్ లు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు విరాళం అందించిన కోడూరి శివకుమార్

నవతెలంగాణ-బచ్చన్నపేట



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని ,కొన్నే గ్రామానికి చెందిన సామాజిక సేవాకర్త, కోడూరి శివకుమార్ మరోసారి సామాజికవేత్తగా మరో ముందడుగు వేస్తూ ప్రభుత్వ పాఠశాలకు నూతన బెంచ్ల కోసం పదివేల116 రూపాయలు విరాళం అందజేశారు. జనగామ జిల్లా నర్మెట మండలం రాల్లభాయ్ తండా బొమ్మ పూర్ విలేజ్ ఎంపీపీ ఎస్ పాఠశాలకు పదివేల 116 రూపాయలు విరాళంగా కోడూరు శివకుమార్ గౌడ్ అందజేశారు. డీఈవో అభినందించి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జవ్వాజి సత్యనారాయణ సార్ మరియు ఎంపీపీ జడ్పిటిసి సర్పంచ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయండి

నవతెలంగాణ -మహాముత్తారం

కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఇంటింటికి వెళ్లి లక్షలాది కుటుంబాల శ్రామికుల్లో ప్రచారం చేయాలని, 2024 ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బందు నిర్వహించాలనన పిలుపు మేరకు రాష్ట్రంలో జరిగే కార్మికుల సమ్మె గ్రామీణ బంధును జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విజయవంతం చేయాలని ప్రజాసంఘాలు సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ జిఎంపిఎస్ పిలుపులో భాగంగా గురువారం మహా



ముత్తారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ మాట్లాడారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి విస్మరించిందన్నారు. స్విస్ బ్యాంకు నుండి నల్లధనాన్ని వెనక్కి తెచ్చి పేదవారి బ్యాంకు ఖాతాలో వేస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగం గరిష్ట స్థాయికి చేరిందని, ధరలు కనివిని ఎరగని రీతిలో పెరిగాయని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులు కార్పొరేట్ల పరం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలను రద్దుచేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందని మండిపడ్డారు. ఉపాధి హామీని నీరుగాస్తుందని అన్నారు, ఉపాధి హామీలో 200 రోజుల పని కల్పించి రోజు కూలీ 600 రూపాయల ఇవ్వాలని అన్నారు. ఇలా అనేక సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయడం కోసం మహా ముత్తారం మండల కేంద్రంలో జరగబోయే ర్యాలీ ప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం చిన్న రాజేందర్, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాధారపు మల్లయ్య, గడ్డం రాజయ్య ముక్కెర చంద్రయ్య, వేముల రఘు బైరవేణి లక్ష్మయ్య, గందే లక్ష్మయ్య, దూలం చంద్రయ్య, వేములవాడ సత్యం, గడ్డం వెంకట్రాజము ముక్కెర లచ్చయ్య, బుర్ర రవి పాల్గొన్నారు.



11న రమాబాయి అంబేద్కర్ జయంతి

కాళేశ్వరం జోనల్ అధ్యక్షుడు కుమార్ యాదవ్

నవతెలంగాణ-పలిమెల

అంబేద్కర్ సతీమణి మాత రమాబాయి అంబేద్కర్ 126వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆల్ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ 542 (ఏఈడబ్ల్యుఎస్) జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి, రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 11న ఆదివారం మల్హర్ మండలంలోని కొయ్యూర్ కమ్యూనిటీ హాల్లో రమాబాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆల్ ఎంప్లాయిస్ సొసైటీ కాళేశ్వరం జోనల్ యూత్ అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ తెలిపారు. గురువారం పలిమేల మండల కేంద్రంలో జయంతి ఉత్సవాల ఆహ్వాన కరపత్రాలను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. ఈ ఉత్సవాలకు హాజరైన ప్రతి ఒక్కరికి సొసైటీలో ఉన్న వనరుల మేరకు మాత రమాబాయి జీవిత చరిత్ర గ్రంధాలను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బండి సుధాకర్,ఆర్ఎంపీ,పిఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు దొడ్ల అశోక్,మహాముత్తారం అధ్యక్షుడు కాసర్ల రాజ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-మహాదేవపూర్

రాష్టం లోని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం నాడు మండలం లోని అంబట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణా పిఆర్టియు గోడ పత్రికను జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ అధ్వర్యంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు వసంత చేతుల మీదుగా ఆవిష్కరిచారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ఈ రాబోయే వేసవి కాలం సెలవులకు ముందుగానే ఆగిపోయిన బదిలీలు,ప్రమోషన్లల సమస్యను తీర్చాలని కోరారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి ప్రతి పాఠశాల లో తరగతి ఒక్కరు చొప్పున ఉపాధ్యాయ నియమాకం జరగాలని కోరారు. జీఓ 317 ద్వారా స్వంత జిల్లాలను వదులుకోవాల్సి వచ్చిన ప్రతి ఉద్యోగ, ఉపాధ్యాయులకు సరైన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్ టి యు తెలంగాణ జిల్లా సహాధ్యక్షులు బి కుమార స్వామి, జిల్లా కార్యదర్శి కె అశోక్ కుమార్. జిల్లా బాధ్యులు ఈ శరత్. రాంబాబు , మొండయ్య, బజన్ లాల్ ,పాషా, రాంనర్సయ్య,సాయి, రాములు,మేనక, తదితరులు పాల్గొన్నారు.

సమావేశాన్ని జయప్రదం చేయండి

బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంపా

నవతెలంగాణ-వెంకటాపురం



భద్రాచలం లో ఈ నెల 3 న జరుగు బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు గంపా రాంబాబు గురువారం కార్యకర్తల కు పిలుపునిచ్చారు. భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావ్ అధ్యక్షత న జరిగే ఈ సమావేశానికి మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు. పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధుసూదన్ కొత్తగూడెం జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు హాజరుకానునట్లు తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నాయకత్వం కార్యకర్తలు ఏ విధంగా ముందుకు వెళ్లాలో రాష్ట్ర స్థాయి నాయకులు కార్యకర్తలకు వివరిస్తారని అన్నారు. ప్పటికే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై .వాటి అమలుపై ప్రజల విశ్వాసం కోల్పోయిందని కేంద్రంలో కాంగ్రెస్ వస్తే ఆరు గ్యారెంటీలు అమలు అవుతాయని స్వాక్షాత్తు ముఖ్యమంత్రి చెప్పటం విడ్డూరంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం లేని లోటు ప్రజలకు అప్పుడే అర్థమవుతుందని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోవడం ఖాయమని అన్నారు.

విద్యా సంవత్సరం ముగుస్తున్నా చర్యలేవీ ?

డీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి లింగారెడ్డి

నవతెలంగాణ-జనగామ



విద్యా సంవత్సరం పూర్తికావస్తున్నా జనగామ జిల్లాలో విద్యార్థులకు ఇంకా ఉచిత దుస్తులు అందించని విద్యాధికారులపై చర్యలు తీసుకోవాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. లింగారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన డిటిఎఫ్ జనగామ జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఏ ఒక్క మాడల్ స్కూల్ పిల్లలకు ఉచిత దుస్తులు అందలేదన్నారు. దుస్తులు కుట్టించడంలో జరిగిన అవినీతి పై డిటిఎఫ్ ఫిర్యాదు చేయగా విచారణ జరిపించి, అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవడంలో అలసత్వం వహించడం సరికాదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఇఆర్టిలో నిబంధనలకు విరుద్ధంగా డిప్యుటేషన్లో కొనసాగుతున్న ఉపాధ్యాయులను ప్రభుత్వం పాఠశాలలకు పంపించడం హర్షనీయమని అన్నారు. వివిధ జిల్లాల్లో కొంత మంది ఉపాధ్యాయులు అధికారిక, అనధికారిక డిప్యుటేషన్లలో కొనసాగుతున్నారని, వారిని కూడ పాఠశాలలకు పంపించి బోధనాభ్యసన కార్యక్రమాలలో పాల్గొనేలా చూడాలని కోరారు. సరైన ఫలితాలను ఇవ్వకపోవడమే కాకుండ ఉపాధ్యాయులను తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురిచేస్తున్న ఎఫ్ఎల్ఎన్, ఉన్నతి కార్యక్రమాలను విరమించుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఇప్ప. రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి వి. దివాకర్ రెడ్డి, అధ్యాపక జ్వాల సంపాదకవర్గ సభ్యురాలు జి.కళావతి, జిల్లా కమిటీ సభ్యులు చొక్కయ్య, శ్రీనివాసాచారి, షరీఫ్, యాదయ్య, దూడయ్య తదితరులు పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కషి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..... జిల్లాలో ఆపరేషన్ స్మైల్ -10 కార్యక్రమం జనవరి 1 నుండి 31 వరకు నిర్వహించడం జరిగిందని, నెల రోజులలో 41 మంది బాల కార్మికులను విముక్తి కల్పించడం జరిగిందని తెలిపారు. ఇందులో 38 మంది బాలురు, ముగ్గురు బాలికలు ఉన్నారని, భూపాలపల్లి సబ్ డివిజన్ పరిధిలో 28 మంది, కాటారం సబ్ డివిజన్ పరిధిలో 13 మొత్తం 41 మంది ఉన్నారని, బాల కార్మికుల యజమానులకు, బాల కార్మికుల తల్లిదండ్రులను పిలిపించి వారికి కౌన్సిలింగ్



నిర్వహించడం జరిగిందని ఎస్పి వెల్లడించారు. జిల్లాలో ఎక్కడయినా బాలకార్మికులుగా పనిచేస్తున్న పిల్లలు ఉన్నట్లయితే అలాంటి వారి ఆచూకీ తెలపాలని, తల్లిదండ్రులు తమ తాత్కాలిక ప్రయోజనాలను దష్టిలో ఉంచుకొని పిల్లల భవిష్యత్తును నాశనం చేయరాదని సూచించారు. జిల్లాలో బాలకార్మికులు లేకుండా ప్రజలందరూ సహకారం అందించాలని కోరారు. చిన్నపిల్లలు వెట్టిచాకిరికి గురికాకుండా వారి మొహంలో చిరునవ్వులు చిందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, జిల్లాలో ఎవరైనా బాలకార్మికులను పనిలో పెట్టుకున్న , శారీరకంగా, మానసికంగా మరియు లైంగిక ఇబ్బందులు ఎదుర్కొంటే స్థానిక పోలీసు అధికారులకు గానీ, 1098 లేదా డయల్- 100 ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఎస్పి కిరణ్ ఖరే పేర్కొన్నారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్-10 బందంలో పని చేసిన పోలీసు అధికారులు సిబ్బందిని, వివిధ డిపార్ట్మెంట్ అధికారులకు ఎస్పీ అభినందనలు తెలిపారు.

అర్హులైన గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

అర్హులైన గ్రాడ్యుయేట్స్ అందరూ ఓటర్ నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా తెలిపారు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉపఎన్నికలలో ఓటరుగా నమోదుకోసం ఫారం 18 లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదుకు క్వాలిఫయింగ్ తేదీ: 01.11.2023. అనగా ఈ క్వాలిఫైయింగ్ తేదీకి మూడు సంవత్సరాల ముందు 01.11.2020 నాటికి డిగ్రీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తర్ణులై ఉండాలన్నారు. జనరల్ ఓటు హక్కు ఉన్న (సాధారణ ఎన్నికల్లో ఓటరుగా నమోదైన) మండలంలో మాత్రమే దరఖాస్తు చేసు



కోవాలన్నారు. గతంలో గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓటరుగా నమోదై ఓటుహక్కు వినియోగించుకున్నప్పటికీ ఇప్పుడు ఆ ఓటరు జాబితా చెల్లదని తెలిపారు. అర్హత కలిగిన (గ్రాడ్యుయేషన్ కలిగి ఉండి నియోజకవర్గంలో సాధారణ నివాసియైన) ప్రతి ఒక్కరు తాజాగా ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సిందేనని సూచించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా దరఖాస్తుకు ఫిబ్రవరి 6 వ తేదీ వరకు ఉందన్నారు. ఫారం-18 ను గడువు తేదీలోగా సంబంధిత ధవీకరణ పత్రాలతో సహా మీ ఓటుహక్కు ఉన్న మండల తహశీల్దారు కు సమర్పించాలన్నారు. CEO Telangana website.onlineలో కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. గ్రాడ్యుయేట్ నియోజకవర్గంలో సాధారణ నివాసియై ఉండాలని, ఫారం-18లో ఓటరు ఇపిక్, ఆధార్ వివరాలు నింపవలసి ఉంటుందన్నారు. 01.11.2020 నాటికి ఏదైనా డిగ్రీ(గ్రాడ్యుయేషన్) లేదా డిగ్రీకి సమానమైన డిప్లొమా లేదా ఏదేని తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలన్నారు. సర్టిఫికెట్ ను గెజిటెడ్ అధికారిచే ధ్రువీకరించి జతపరచాలన్నారు.

పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్ల నియామకం!

నవతెలంగాణ-పాలకుర్తి

సర్పంచుల పదవీకాలం ముగియడంతో పాలకుర్తి మండలానికి 13 మంది ప్రత్యేక అధికారులను నియమిస్తూ గురువారం జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలో 36 గ్రామపంచాయతీలకు గాను పాలన సౌలభ్యం కోసం 13 క్లస్టర్లుగా గుర్తించి 13 మంది ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని 36 గ్రామాలకు ప్రత్యేక అధికారులు వీరే అయ్యంగారిపల్లి, పాలకుర్తి లకు జిల్లా మహిళా శిశు, సంక్షేమ అధికారి జయంతి, బిక్యా నాయక్ పెద్ద తండా, మల్లంపల్లి,హటియ తండాలకు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగుల ప్రశాంతి, బొమ్మెర, రాఘవపురం, కష్టాపురం తండాలకు ఆర్ అండ్ బి డిఈ జీవన్ కుమార్, చీమల బావి తండా విసునూరు మైలారం గ్రామాలకు ఐసిడిఎస్ ఏఈ శశిధర్, చెన్నూరు, మంచుప్పుల, గుడికుంట తండాలకు ఐ సి డి ఎస్ డిఈ జి గోపాల్, దర్దేపల్లి, టీఎస్ కే తండా, పెద్ద తండాకెకు తహసిల్దార్ తీరందాస్ వెంకటేశం, దుబ్బ తండా ఎస్పీ, తొర్రూరు, శాతాపురం గ్రామాలకు ఆర్డబ్ల్యూఎస్ డీఈ సంధ్య, ఈరవెన్ను, కోతుల బాద్, నర్సింగాపురం తండాలకు వ్యవసాయ శాఖ ఏడి అజ్మీర పరశురాం నాయక్, గూడూరు, గోపాలపురం, తిరుమలగిరి గ్రామాలకు ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, హరిజన కాలనీ, లక్ష్మీనారాయణపురం, తీగారం గ్రామాలకు పంచాయతీరాజ్ శాఖ ఏఈ శ్రీనివాసులు, పెద్ద తండా బి, కొండాపురం గ్రామాలకు నీటిపారుదల శాఖ ఏఈ సమంత్, సిరిసన్న గూడెం, వల్మిడి, ముత్తారం గ్రామాలకు ఎంపీఓ రవికుమార్, బావిలాల నారబోయిన గూడెం గ్రామాలకు పంచాయతీరాజ్ శాఖ డీఈపి రామలింగ చారి లను నియమిస్తూ కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య ఉత్తర్వులు జారీ చేశారు.

బచ్చన్నపేట : మండలంలోని గ్రామపంచాయతీలకు పదిమంది స్పెషల్ ఆఫీసర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆలింపూర్, గంగాపూర్, నాగిరెడ్డిపల్లి గ్రామాలకు అగ్రికల్చర్ ఆఫీసర్ సిహెచ్ విద్యాకర్ రెడ్డి, బచ్చన్నపేటకు బి వినోద్ కుమార్ జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్, తమ్మడపల్లి ,నక్కవానిగూడెం గ్రామాలకు రఘురామకష్ణ ఎంపీఓ (ఎంపీడీవో ఎఫ్ఏసి), రామచంద్ర గూడెం, ఇటుకలపల్లి గోపాల్ నగర్ జి రాజు ఏఈఈ ఇరిగేషన్, చిన్న రాంచర్ల , పోచన్నపేట, నారాయణపురం సిహెచ్ విశాలాక్షి తాసిల్దార్, కట్కూర్, వీఎస్ఆర్నగర్, బసనాగారం జి శ్రీనివాసరావు ఏఈ పిఆర్, కేసిరెడ్డిపల్లి, బోనకొలూరు వేణుగోపాల్ ఏఈఈ ఎంబి గ్రిడ్, మన్సాన్పల్లి,సాల్వాపూర్, పడమటి కేశవాపూర్ డాక్టర్ రామారావు విఎఎస్, కొన్నే లో దబకుండా పెళ్లి, లింగంపల్లి జై హనుమంతు ఏయి ఇరిగేషన్, బస్సు రెడ్డి పల్లి, లక్ష్మాపూర్, కొడవటూర్ కె కాసిం నాయబ్ తాసిల్దార్ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయని ఎంపీడీవో రఘు రామకృష్ణ తెలిపారు.

లింగాల గణపురం : మండలంలోని నెల్లుట్ల గ్రామానికి అర్టికల్చర్ అధికారి కె.ఆర్ లత, పటేల్ గూడెం, నవాబుపేట గ్రామాలకు తాసిల్దార్ వినయ లత, కుందారం, కిష్టగూడెం, చిటూరు గ్రామాలకు మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, వడిచర్ల ,నేల పోగుల ,వనపర్తి గ్రామాలకు పిఆర్ ఏ ఈ శ్రీనివాస్, లింగాల గణపురం, బండ్ల గూడెం, కొత్తపల్లి గ్రామాలకు ఎంపిఓ మల్లికార్జున్, జీడికల్ ,రామచంద్ర గూడెం, గుమ్మడవెల్లి గ్రామాలకు పశు వైద్యాధికారిని డాక్టర్ అనిత, సిరిపురం, కళ్లెం, నాగారం గ్రామాలకు డాక్టర్ భగవాన్ రెడ్డి , మాణిక్యపురం, మంథోని గూడెం, ఏనా బావి గ్రామాలకు ఎంపీడీవో సురేందర్ నాయక్ లను ప్రత్యేక అధికారులుగా నియమితులయ్యారు

కొడకండ్ల : హత్య తండా కొడకండ్ల గుమ్ముల బండ తండా స్పెషల్ ఆఫీసర్ గా బి రవీందర్ మొండ్రాయి గిర్ని తండా చెరువు ముంద స్పెషల్ ఆఫీసర్గా సి అంజయ్య నర్సింగాపురం రంగాపురం ఏడు నూతల గ్రామ స్పెషల్ ఆఫీసర్ గా నాగశేషాద్రి రామవరం రామేశ్వరం పాకాల గ్రామ స్పెషల్ ఆఫీసర్ గా వి ఇందిరా నిలిబండ తండా చెరువు ముంద బోడోనికుంట తండా స్పెషల్ ఆఫీసర్గా కే చంద్రమోహన్ రేగుల తండా కడగుట్ట తండా రేగుల తండా స్పెషల్ ఆఫీసర్ గా ఈ హరి కృష్ణ లక్ష్మక్క పెళ్లి పెదబాయి తండా రామన్నగూడెం స్పెషల్ ఆఫీసర్ గా కే భవాని నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు..

మహాదేవపూర్ : మండలంలోని 18 గ్రామ పంచాయతీ లకుప్రత్యేక స్పెషల్ అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జరిచేశారు. 18గ్రామ పంచాయతీ లల్లో రెండు జీపీలకు ఒక్క స్పెషల్ అధికారి నియమించారు. మహాదేవపూర్ గ్రామ పంచాయతీ స్పెషల్ అధికారిగా ఎం సుదీర్ కుమార్ డిఎల్పిఓ, అంబట్ పల్లి, పెద్దంపేట జి పికె సమ్మయ్య, అన్నారం, చంద్రుపల్లి గ్రామ పంచాయతీలకు వినయ్, బేగుళూర్, సూరారం జీపీలకు ఏ ప్రసాద్, బొమ్మాపూర్. బ్రాహ్మణపల్లికి కే కృష్ణ, ఎలికేశ్వరం రవీంద్రనాథ్, కాళేశ్వరం మెట్టుపల్లి గ్రామ పంచాయతీకి తహసీల్దార్ లక్ష్మి రాజయ్య, కుదురుపల్లి ఎడపల్లికి రవీందర్, పలుగుల మద్దులపల్లి కి మల్లేష్, రాపెల్లి కోట ఎన్కపల్లి జీపీకి శిరీష లను నియమించారు.

ప్రభుత్వ విద్యా రంగాన్ని పరిరక్షించాలి : టీపీటీఎఫ్

నవతెలంగాణ-లింగాలఘనపురం

రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్యరంగాలను పరిరక్షించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు యెనగందుల వజ్రయ్య, జిల్లా కార్యదర్శి ఉప్పల శ్రీ హరి కోరారు.గురువారం మండల కేంద్రంలో రాష్ట్ర ద్వితీయ మహాసభల గోడ పత్రిక, మండల నోడల్ అధికారి విష్ణుమూర్తి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్, మండల బాధ్యుల ఆద్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులన్నింటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 317 బాధిత ఉపాధ్యాయులకు సత్వర న్యాయం చేయాలని కోరారు. ఈ నెల 11,12 తేదీలలో ఖమ్మంలో జరిగే రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు గణేష్ కార్యదర్శి శివకుమార్, పర్షరాములు, ప్రవీణ్ కుమార్, రాములు, సత్యనారాయణ, నర్సింహారావు,నరేందర్ యాదవ్,శ్రీ నివాస్, సంపతయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట ఇన్చార్జి డీపీవో బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-బచ్చన్నపేట



ప్రభుత్వం పంచాయతీ స్పెషల్ ఆఫీసర్లుగా నియమించిన క్రమంలో బచ్చన్నపేట ఇన్చార్జిగా డీపీవో వినోద్ కుమార్ పదవి బాధ్యతలు గురువారం స్వీకరించారు. గ్రామంలో ఇబ్బందులు రాకుండా చూసు కుంటానని తెలిపారు. విధుల్లో కూడా ఎటువంటి పనులు ఉన్న తనకు స్వయంగా తెలపాలని కోరారు.



వీఆర్ఏల ఆధ్వర్యంలో తాసిల్దార్కు వినతి

నవతెలంగాణ-కొడకండ్ల

61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల వారసులకు చదువును బట్టి నియామకు పత్రాలు ఇవ్వాలని గురువారం వీఆర్ఏల ఆధ్వర్యంలో తాసిల్దార్ అంజయ్యకు వినతిపత్రం అందజేశారు. వీఆర్ఏల సంఘం నాయకులు ఉపేందర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల వారసులకు 81 85 98 ప్రకారం ఏడో నెలలో 24 వ తారీకు 2023లో జీవో విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఆరు నెలలు దాటిన నేటికీ వీఆర్ఏల వారసులకు నియామక పత్రాలు ఇవ్వలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చదువును బట్టి జూనియర్ అసిస్టెంట్లు రికార్డు అసిస్టెంట్లు అటెండర్లుగా నియమిస్తూ ప్రభుత్వం వీఆర్ఏల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏల వారసుల పరిష్కారం కోసం ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లాలని తాసిల్దార్ ను కోరడం జరిగింది. వివిధ గ్రామాలకు చెందిన వీఆర్ఏలు పాల్గొన్నారు.

వల్మిడి ఆలయ ఆదాయం రూ.77 వేలు

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం రూ.77 వేలు వచ్చిందని ఆలయ ఈవో లక్ష్మి ప్రసన్న తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ 2023-2024 సంవత్సరం కొబ్బరి ముక్కలు పోగు చేసుకునే హక్కు, కాంటీన్ నడుపుకొను హక్కు బహిరంగ వేలం పాట ద్వారా ఆలయానికి ఆదాయం వచ్చిందని తెలిపారు. రూ 25,000 కాంటీన్ నడుపుకొను హక్కు బహిరంగ వేలం పాట ద్వారా రూ.52,000 హెచ్చు పాట పాడి వల్మిడి గ్రామానికి చెందిన తాళ్ల నవీన్ హక్కు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో కొడవటూరు దేవాలయ ఈవో వంశీ, అర్చకు లు, పాటదారులు, ఆలయ, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళ భవనాన్ని ప్రారంభించిన చిట్ల

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని నెల్లుట్ల గ్రామంలో మహిళ మండలి భవనాన్ని మాజీ సర్పంచ్ చిట్ల స్వరూపరాణి గురువారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన గ్రాడ్యుయేట్స్ ఓటరుగా నమోదు చేసుకోవాలి

భూపాలపల్లి తహసిల్దార్ శ్రీనివాస్

నవతెలంగాణ-భూపాలపల్లి



భూపాలపల్లి మండలంలో అర్హులైన గ్రాడ్యుయేట్స్ అందరూ ఓటర్ నమోదు చేసుకోవాలని భూపాలపల్లి తహసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల(గ్రాడ్యుయేట్స్) నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉపఎన్నికలలో ఓటరుగా నమోదుకోసం ఫారం 18 లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. గ్రాడ్యు యేట్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదుకు 01.11.2023 క్వాలిఫైయింగ్ తేదీకి మూడు సంవత్సరాల ముందు 01.11.2020 నాటికి డిగ్రీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తర్ణులై ఉండాలన్నారు. జనరల్ ఓటు హక్కు ఉన్న (సాధారణ ఎన్నికల్లో ఓటరుగా నమోదైన) మండలంలో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. గతంలో గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓటరుగా నమోదై ఓటుహక్కు వినియోగించుకున్నప్పటికీ ఇప్పుడు ఆ ఓటరు జాబితా చెల్లదని తెలిపారు. అర్హత కలిగిన (గ్రాడ్యుయేషన్ కలిగి ఉండి నియోజకవర్గంలో సాధారణ నివాసియైన) ప్రతి ఒక్కరు తాజాగా ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సిందేనని సూచించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా దరఖాస్తుకు ఫిబ్రవరి 6 వ తేదీ వరకు ఉందన్నారు. ?ఫారం-18 ను గడువు తేదీలోగా సంబంధిత ధృవీకరణ పత్రాలతో సహా మీ ఓటుహక్కు ఉన్న మండల తహశీల్దారు కు సమర్పించాలన్నారు. CEO Telangana website.onlineలో కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
శుక్రవారం | ఫిబ్రవరి 02, 2024 | www.navatelangana.com

ఆదర్శ గ్రామ సర్పంచ్ మల్లారెడ్డికి సన్మానం



నవతెలంగాణ-గీసుగొండ

మండలములోని జాతీయ ఆదర్శ గంగదేవిపల్లి గ్రామ సర్పంచ్ గోనె మల్లారెడ్డిని, గ్రామ పంచయతీ పాలకవర్గ సభ్యులను గ్రామస్తులు గురువారం గ్రామ పంచాయితీ అవరణ లో ఘనంగా సన్మానించారు. గ్రామాన్ని పలు విధాలుగా అభివృద్ధి పరుస్తూ,జిల్లా లో ఎక్కడ లేని విధంగా రూపు హర్వేస్టింగ్ సిస్టం ఏర్పాట్లు చేసి మరోమారు జాతీయ స్థాయి లో స్వచ్ భారత్ కన్సల్టెంట్ చే మన్ననలను పొందటం అభినందనీయం అని గ్రామస్తులు కొనియాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లారెడ్డి మాట్లాడుతూ పదవుల తో సంబంధం లేకుండా గ్రామ అభివృద్ధి కి తోడ్పడుతా అని అన్నారు. దాతల సహకారంతో రూ.20లక్షల నిధులతో బస్టాండు, గ్రామ ముఖ ద్వారం నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఐదు సంవత్సరాల పదవీ కాలంలో గ్రామస్తులు అందించిన సహకారం మరువలేనిది అన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ గాధం శ్రీలత పంచాయతీ కార్యదర్శి తపస్విని, హెచ్ఎం రజాక్, వార్డు సభ్యులు గోనె కుమారస్వామి కన్నె కొమరమ్మ కుమారస్వామి మామిండ్ల లింగమూర్తి కోఆప్షన్ నెంబర్లు గోనె శ్రీదేవి, గ్రామస్తులు మంద రాజు, మల్లారెడ్డి, కష్ణా, తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్లయినా కదలని మండల అధికారులు



నవతెలంగాణ-పర్వతగిరి

గత కొన్నేళ్లుగా కుర్చీకి అంటుకుని మండలంలో అంటిపెట్టుకుని ఉంటున్న అధికారులకు స్థానచలనం లేదా ? అని ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి వల్లందాసు కుమార్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల ఉన్నతాధికారులను బదిలీ చేపట్టి నూతన పాలన విధానములో మార్పులు చేర్పులు చెప్పడం కోసం జిల్లాస్థాయి ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం పట్ల రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ హర్షం వ్యక్తం చేస్తుందన్నారు.పర్వతగిరి మండల స్థాయి కొంతమంది అధికారులు పదవి బాధ్యతలు చేపట్టిన ఐదు సంవత్సరాల పూర్తి కావస్తున్నప్పటికీ కొంతమంది మండల స్థాయి అధికారులు తిష్ట వేసి ప్రజాభివృద్ధి పనుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఇష్టానుసారముగా పనిచేస్తున్న అధికారులను సంబంధిత జిల్లా అధికారులు వెంటనే గుర్తించి తక్షణమే బదిలీ చేసి బదిలీ చేసిన స్థానంలో మండలానికి కొత్త అధికారులను నియమించాలని ఆర్ ఎస్ పి జిల్లా కార్యదర్శి వల్లందాసు కుమార్ కోరారు.మండల కేంద్రం లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ

కొంతమంది అధికారులు బీఆర్ఎస్ నాయకుల కనుసైగలలో జరిగిన అభివృద్ధి పనులలో నాణ్యత మైన పనులు చేయించవలసిన అధికారులు నాణ్యత లేకుండా నాసిరకం పనులు చేయించి పనులు పూర్తిగా చేయకుండానే పూర్తిస్థాయిలో పనులు చేసినట్లు రికార్డులు సష్టించి బిల్లులు డ్రా చేయడం జరిగిందన్నారు.అసెంబ్లీ ఎన్నికల ముందు సోషల్ ఆడిట్ కు సహకరించకుండా నిర్లక్ష్యం చేయడంతో విధి లేని పరిస్థితుల్లో సోషల్ ఆడిట్ అధికారులు నామమాత్రంగా సోషల్ ఆడిట్ చేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు.ఇట్టి విషయంపై వరంగల్ జిల్లా కలెక్టర్ వర్ధన్నపేట శాసనసభ్యులు జోక్యం చేసుకొని పర్వతగిరి మండలంలోని అన్ని గ్రామాలలో గత ప్రభుత్వం హయాములో జరిగిన అభివృద్ధి పనులపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు కట్ట వీరభద్రయ్య,నాయకులు దుబ్బర సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని కొమ్మాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మరికాల లింగారెడ్డి తల్లి కోమురమ్మ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందింది ఆ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్జిల్లా నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా రూ.5 వేల ఆర్థిక సా యం అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులతో అల్లం మర్రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని అదే విధంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్, సాయిలి ప్రభాకర్, రుద్రప్రసాద్, మాదాసి రాంబాబు, స్వామి, ఈర్ల ప్రవీణ్, మరుకాల మోహన్ రెడ్డి, కడారి రాజు,బట్టమాకల రాజయ్య సాయిలి నరేందర్, సాయిలి మధు, మేరబోయిన అశోక్,జక్కుల రాజు,జె రవి తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండలంలోని లింగగిరి గ్రామానికి చెందిన కఋకుల వేణు ఇటీవల ఆకస్మికంగా గుండె నొప్పితో మృతిచెందగా బాధిత కుటుంబానికి గురువారం రూ.1.77 లక్షలను అందించారు. మండల కేంద్రంలోని సిద్దార్థ గురుకుల విద్యాలయంలో బస్సు డ్రైవర్ గా పని చేస్తున్న వేణు కుటుంబానికి ఆర్థికంగా సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి రూ. 60 వేలు, ఉపాధ్యాయులు, డ్రైవర్స్ కలిసి రూ. 60 వేలు, నెక్కొండ మండలం నాగారం చెందిన గ్రామస్తులు రూ. 57 వేలు అందించారు. ఈ కుటుంబానికి అందులో రూపాయలు 1,50,000 లను ఫిక్స్ డిపాజిట్ గా పత్రాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అండెం కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, డ్రైవర్స్ యూనియన్మండల అధ్యక్షుడు పాశం మల్లికార్జున్, లక్క రాజు, బాదావత్ రమేష్ ,రాఘవులు ,టేకుల స్వామి ప్రశాంత్ , సునీల్ ముప్పిడి స్వామి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా రవీందర్ రెడ్డి



నవతెలంగాణ-రాయపర్తి

కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షుడిగా ఈదులకంటి రవీం దర్ రెడ్డిని ఎన్నుకున్నట్లు పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన రవీందర్రెడ్డి మాట్లాడుతూ తమపై నమ్మకంతో కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కషి చేస్తా అన్నారు. కాంగ్రెస్ పార్టీ కన్న తల్లి వంటిదని బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తుందని అలాంటి పార్టీకి మండల బాధ్యుడిగా నిలిచే అవకాశం కల్పించిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు పనిచేస్తానని తెలియజేశారు.

మండలానికి ప్రత్యేక అధికారులు వీరే

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లో ప్రత్యేక అధికారుల జాబితాను ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్ విడుదల చేశారు. అన్నారం షరీఫ్, గోపనపల్లి, కొంకపాకకు డిఈ రాజు,పెద్ద తండా, దూపతండా, బూరుగుమళ్ళ గ్రామాలకు ఎంపిఓ పాక శ్రీనివాస్, ముంజాల కుంట, మల్యా తండా ఏ ఈ రత్నశేఖర్,చింత నెక్కొండ,భట్టు తండా లకు తహసీల్దార్ టి వెంకటస్వామి, చౌట పల్లి,హట్యాతండా లకు అసిస్టెంట్ రిజిస్ట్రార్ భీరు నాయక్,దౌలత్ నగర్, ఇస్లావత్ తండాలకు పిఆర్ఏ ఈ కవిత, ఏనుగల్,గుగు లోతు తండా, తూర్పు తండా లకు వ్యవసాయ అధికారి టి.ప్రశాంత్ కుమార్, జమాల్పురం, సోమారం, గోరుగుట్ట తండాలకు పశువైద్య అధికారి జి.రాజేష్,జల్లెడ,రావూరు,మోత్యా తండా లకు గ్రిడ్ ఏ ఈ సాయిరామ్, మాల్యా తండా,మూడెత్తుల తండా,శ్రీ నగర్ ప్రశాంత్ ఏ ఈ, పర్వతగిరి, ఏబీతండా, సికె తండాలకు ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్, రోళ్ళ కల్, వడ్లకొండ, నారాయణపురం గ్రామాలకు డిప్యూటీ తహసీల్దార్ హారతిలను నియమించారు. నేటి నుండి వీరి అధికారాలు అమలులోకి రానున్న ట్లు ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్ తెలిపారు.

ఇంటింటికి ఆరు గ్యారెంటీలు అందేలా చూడాలి



నవతెలంగాణ-రాయపర్తి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఆరు గ్యారెంటీ పథకాలను ఇంటింటికి చేరే విధంగా కార్యకర్తలు కషి చేయాలని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న రోజుల్లో చేయనున్న అభివృద్ధి పనుల గురించి కార్యకర్తలకు దిశానిర్దేశం చూపారు. నాయకులు, కార్యకర్తల సంపూర్ణ మద్దతుతో పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఎల్లవేళలా కాపాడుకుంటా అని హామీ ఇచ్చారు. రాయపర్తి మండలంలో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మండలాన్ని అభివృద్ధి పదంలో నడిపించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. పాలకుర్తి నియోజకవర్గం సైతం మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా అన్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడకుండా ఆరు గ్యారెంటీలను ప్రజల వద్దకు చేర్చే బాధ్యత కార్యకర్తలపై ఉంది అన్నారు. నిరుద్యోగాన్ని తరిమికొట్టడమే ప్రధాన లక్ష్యంగా, తమ సొంత నిధులతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, యువతీ యువకులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఎల్లవేళలా కార్యకర్తలకు అండగా నిలవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు హమ్య నాయక్, నాయకులు మాచర్ల ప్రభాకర్, కష్ణమాచార్యులు, కష్ణ రెడ్డి, ముద్రబోయిన వెంకన్న, రత్నాకర్ రెడ్డి, వెంకన్న, నీలయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ మహిళ ప్రధాన కార్యదర్శి గా కళావతి

నవతెలంగాణ-గార్ల

కాంగ్రెస్ జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి గా మండలంలోని పోచారం గ్రామానికి చెందిన చౌటపు కళావతి ని నియమించి నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు జిల్లా కేంద్రం అ పార్టీ జిల్లా అధ్యక్షుడు భరత్ చంద్రారెడ్డి,మహిళ సంఘం జిల్లా అధ్యక్షురాలు నూనావత్ రాధాల చేతుల మీదుగా నియామక పత్రాని అందించారు. తనపై నమ్మకంతో జిల్లా కార్యదర్శి గా నియమించిన అధిష్టానం కు, కోరం కనకయ్య కు,పార్టీ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు లకు కతజ్ఞతలు తెలిపారు.

ఫార్మర్ ప్రొడ్యూసర్ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-బయ్యారం

కేంద్ర ప్రభుత్వం ద్వారా స్థాపించబడిన ఫార్మర్ ప్రొడ్యూసర్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి సొసైటీ డైరెక్టర్ సోలం శ్రీలత అన్నారు. గురువారం ఆమె రైతులతో మాట్లాడుతూ..కొత్త సొసైటీ మండల వ్యాప్తంగా రైతు దగ్గర నుండి సభ్యత్వం రుసుము సేకరించడం జరుగుతుంది కావున రైతులందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ ఆదర్శ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశం పొందుటానికి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రణయ్కుమార్ తెలియజేశారు.పాఠశాలలో ఆరో తరగతితోపాటు మిగిలిన తరగతులకు దరఖాస్తుల ప్రక్రియ మొదలైందని ఈనెల 22వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. 6వ తరగతిలో 100 సీట్లకు, 7 నుంచి 10వ తరగతి వరకు ఖాళీలను అనుసరించి ప్రవేశం ఉంటుందన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు గమనించాలని కోరారు. 6వ తరగతిలో ప్రవేశాలకు ఏప్రిల్ 7న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7 నుంచి 10వ తరగతి వరకు దరఖాస్తు చేసుకున్న వారికి ఏప్రిల్ 7న మధ్యాహ్నం 2.00 గంటల నుండి 4.00 గంటల వరకు పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు వెబ్సైటులో చూడాలని ప్రిన్సిపాల్ ఒక ప్రకటన లో తెలిపారు.

కార్యాచరణ ప్రణాళికతోనే ఉత్తమ ఫలితాలు



నవతెలంగాణ-పర్వతగిరి

కార్యాచరణ ప్రణాళిక తోనే విద్యార్థులు ఉ త్తమ ఫలితాలు సాధించ వచ్చని మండల నోడల్ అధికారి జి.లింగారెడ్డి,మండల విద్యాశాఖ అధికారి సిహెచ్.సత్యనారాయణ రావులు అన్నారు. మండలం లోని కొంకపాక ఉన్నత పాఠశాలలో గురువారం 10వ తరగతి విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.ఈ కార్యక్రమం లో భాగంగా పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై, పరీక్షలలో మంచి గ్రేడ్ సాధించడానికై మరియు నిర్భయంగా పరీక్షలు వ్రాయడం ఎలా అనే మొదలగు అంశాలపై కాంప్లెక్స్ స్థాయిలో మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిక్ష పతి, రిసోర్స్ పర్సన్ లు భాస్కర్, కష్ణమూర్తి, శాంతికిరణ్, ఆనంద్ మోహన్, మజర్, రమేష్, మహేశ్వర్ తదితరులు విద్యార్థులకు అవగాహన కల్పించారు.

జీపి పాలక మండలికి ఉపాధ్యాయుల కృతజ్ఞతలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని గోపనపల్లి గ్రామ ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలల కార్యక్రమాలలో సర్పంచ్ పంజా మహేష్ ఎంపిటిసి సూర రమేష్,ఉప సర్పంచ్ సూర అశోక్, వార్డు సభ్యులు నిరంతరం పాలు పంచుకుంటూ, ఉపాధ్యాయులకు సహకరిస్తూ, సమస్యల పరిష్కారంలో తమ వంతు పాత్ర పోషిస్తూ, పాఠశాల అభివృద్ధికి పాటుపడిన నేపథ్యం లో గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె. లింగమూర్తి మరియు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..